Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com





తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 Vol.No : 01 | సంచిక : 256 Issue No : 256 | శుక్రవారం Friday | జూన్ 5, 2026 5 JUNE 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా

## నేడు సైకిల్‌పై ప్రయాణించనున్న సీఎం చంద్రబాబు

- పర్యావరణ పరిరక్షణలో భాగంగా సైకిల్‌పై వెళ్లనున్న ముఖ్యమంత్రి
- విశాఖ పర్యటనలో పాల్గొనే కార్యక్రమానికి సైకిల్‌పై సీఎం
- ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నేతలు, ఉద్యోగులు సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం తీసుకోవాలన్న సీఎం
- పచ్చదనం పెంచేలా ప్రతీ ఒక్కరూ రేపు ఒక మొక్క నాటాలని కోరిన సీఎం చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : "ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అందరం కలిసి ఒక సంకల్పం చేద్దాం. భూమి మన ఇల్లు... ప్రకృతి మన జీవనాధారం. పర్యావరణాన్ని రక్షించుకోవడం మన బాధ్యత. సహజ వనరులను కాపాడుకుంటూ, గాలి, నీరు, నేలను కలుషితం కాకుండా అందరూ కృషి చేద్దాం. పచ్చదనం పెంపు, ఇంధన వనరులు పొదుపుగా వినియోగించడం అవసరం.

వివరాలు 2లో..



## విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిన ప్రధాని మోడీ

- లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ : ప్రధాని మోడీపై లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గురువారం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గత 12 ఏళ్లుగా ప్రధాని మోడీ విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేశారని, దీంతో ఒక తరం యువత మొత్తం భారీ స్థాయిలో మూల్యం చెల్లించాల్సి వస్తోందని మండిపడ్డారు.

2 పేజీలో..



## మమతా బెనర్జీపై మరో కేసు నమోదు

సిలిగురి : పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీపై మరో కేసు నమోదైంది. గురువారం న్యాయవాది రింకీ ఛటర్జీ సింగ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆమెపై సిలిగురి పోలీస్ స్టేషన్‌లో పోలీసులు కేసు చేశారు. రాజ్యాంగ సంస్థలు, భద్రతా ఏజెన్సీల పరువు తీసేవిధంగా మమతా బెనర్జీ బహిరంగ ప్రకటనలు చేశారని ఆరోపిస్తూ రింకీ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

2 పేజీలో..

# పర్యాటకులకు శుభవార్త

- బీచ్ లలో బీచ్ షాక్స్ఏర్పాటు
- పైలట్ ప్రాజెక్టుకింద విశాఖ, చీరాలలో
- క్వాంటం భూములకు రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయింపు
- పలు పరిశ్రమలకు భూకేటాయింపులు
- విద్య వైద్యంకు ప్రాధాన్యత
- అవయవ అక్రమ రవాణాకు చెక్
- మంత్రి మండలి ఆమోదం

అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు కోసం APCRDA కేటాయించిన 49.66 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్‌కు స్టాంప్ డ్యూటీ మరియు ఇతర ఫీజుల మినహాయింపు ఇవ్వడం వల్ల ప్రభుత్వానికి ఆర్థిక, పరిపాలన మరియు ప్రజా ప్రయోజన పరంగా గణనీయమైన లాభాలు కలుగుతాయి.

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన 1387 వ (50వ) క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతి క్వాంటమ్ వ్యాలీ కోసం ITE&C శాఖకు APCRDA కేటాయించిన 49.66 ఎకరాల భూమి రిజిస్ట్రేషన్‌పై స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు, యూజర్ చార్జీలు మరియు ఇతర వర్తించే చార్జీల నుండి మినహాయింపు ఇవ్వడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.



2 పేజీలో..



## బీరూట్‌పై దాడి చేస్తే భీకర యుద్ధమే

ఇజ్రాయిల్‌కు ఇరాన్ హెచ్చరిక


టెహ్రాన్: లెబనాన్ రాజధాని బీరూట్‌పై ఇజ్రాయిల్ మరోసారి దాడి చేస్తే అది భీకర యుద్ధానికి దారి తీస్తుందని ఇరాన్ హెచ్చరించింది. ఈ విషయంలో తాము మౌనంగా ఉండబోమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరఘ్చి స్పష్టం చేశారు. ఇజ్రాయిల్ నుంచి వచ్చే ఏ చర్యకైనా ప్రతిస్పందించేందుకు తమ సాయుధ దళాలు పూర్తిగా సిద్ధంగా ఉన్నాయని ఇరాన్ తెలిపింది. మరోవైపు, ఇరాన్ - అమెరికాల మధ్య దౌత్య చర్చలు కొనసాగుతున్నాయి. తుది ఒప్పందం కుదిరితే దానిని నాలుగు దశల్లో అమలు చేయనున్నారు.అయితే లెబనాన్ భద్రతను పక్కనబెట్టి ఎలాంటి ఒప్పందానికీ తాము అంగీకరించబోమని ఇరాన్ స్పష్టం చేసింది.

- మిగతా 2లో..

## విశాఖకు సీఎం చంద్రబాబు పర్యటన

సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ ఎగుమతులపై సదస్సుకు హాజరు

- విశాఖ ఎకనమిక్ రీజియన్‌పై అధికారులతో సమీక్ష
- ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖలో సైకిల్ పై ప్రయాణించనున్న సీఎం



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులపై విశాఖలో నిర్వహించే జాతీయ సదస్సుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ మేరకు సీఎం విశాఖ నగరంలో శుక్రవారం పర్యటించనున్నారు.

- మిగతా 2లో..



బీమా కృష్ణా నదులపై నిర్మించనున్న ప్రాజెక్టు పనుల పురోగతిపై గురువారం ముఖ్యమంత్రి బెంగుళూరు నుంచి నేరుగా మక్తల్ చేరుకోగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరిలకు జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇరిగేషన్ ప్రాజెక్టులపై


2 లో

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు

- ప్రాజెక్టు పనుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ పరిశీలన
- త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం

నారాయణపేట : మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష ఎకరాలకు సాగునీరు అందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు.

## నీటి కుంటలో నలుగురు చిన్నారులు గల్లంతు



ప్రజాభూమి ప్రతినిధి, ఒంగోలు : ఒంగోలులో నీటి కుంటలో నలుగురు చిన్నారులు గల్లంతయ్యారు. నగర పరిధిలోని చెరువుకొమ్ముపాలెంలో నీటికుంట సమీపంలో ఆడుకుంటున్న నలుగురు చిన్నారులు గల్లంతైనట్లు పోలీసులు గురువారం తెలిపారు. నీటి కుంట ఒడ్డున వారి దుస్తులు, చెప్పులు లభ్యమయ్యాయని అన్నారు. చిన్నారులు కరేటి అభిరామ్ (14), కరేటి సుశాంత్ (12), పాదిలి చిన్ను (11), ఇల్లా దినేష్ (10)లు గల్లంతైనట్లు పేర్కొన్నారు. చిన్నారుల కోసం గాలిస్తున్నామని అన్నారు.

## దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి

- పేర్ని నాని సవాల్

- బియ్యం దొంగతనం చేశానని తనపై ఆరోపణలు చేస్తున్నారన్న పేర్ని నాని
- దమ్ముంటే విచారణ జరిపి జైల్లో పెట్టాలని సవాల్
- డీఎస్సీలో చేసిన పాపాలు చంద్రబాబును, మంత్రులను వదిలిపెట్టవని వ్యాఖ్య

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో డీఎస్సీ, స్పోర్ట్స్ కోటా ఉద్యోగాల భర్తీ వ్యవహారం ఇప్పుడు తీవ్ర దుమారం రేపుతోంది. ఈ అంశంపై వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నాని కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. సీఎం చంద్రబాబు, మంత్రులు అనిత, కొల్లు రవీంద్రలను టార్గెట్ చేస్తూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మచిలీపట్నం అసెంబ్లీ నియోజకవర్గ ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సులో మాట్లాడిన ఆయన.. ప్రభుత్వానికి ఒక సవాల్ విసిరారు."నేను బియ్యం దొంగతనం చేశానని నాపై ఆరోపణలు చేస్తున్నారు.

2 లో..





## దేశానికి యువతే ప్రాణం

- యువతను తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటా
- ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ వెల్లడి

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : తన రాజకీయ ప్రయాణంలో యువత పాత్రను ప్రత్యేకంగా స్మరించుకుంటూ జనసేన అధినేత పవన్ కల్యాణ్.. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు.

2 పేజీలో..

జలరవాణా మార్గాల్లో ఎలక్ట్రిక్ రివర్ మెట్రో పైలట్

## ప్రాజెక్టులను ప్రారంభించండి

- క్వాంటమ్ వ్యాలీ ఫ్రేమ్ వర్క్ లో భాగస్వామ్యం వహించండి
- సిస్టమా ప్రెసిడెంట్ తాగిర్ సిట్
- దేకోవ్ భేటీలో మంత్రి నారా లోకేష్



రష్యా: రష్యాకు చెందిన ప్రముఖ బహుళజాతి పెట్టుబడి సంస్థ సిస్టమా ప్రెసిడెంట్ తాగిర్ సిట్‌దేకోవ్తో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సెయింట్ పీటర్స్ బర్గ్ లో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... భారత్ లో అంతర్గత జలరవాణా, స్మార్ట్ ఫ్లీట్ నిర్వహణ కోసం జాతీయ జలరవాణా మార్గాల్లో ఒక ఎలక్ట్రిక్ రివర్ మెట్రో పైలట్ ప్రాజెక్టును ప్రారంభించండి. ప్రధాన ఓడరేవుల్లో ఒకచోట అసెంబ్లింగ్ సదుపాయాలను ఏర్పాటుచేసే అవకాశాలను పరిశీలించండి. భారత్ లో పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు అనుగుణంగా భారీపరిశ్రమల అవసరాల కోసం గ్రీన్ హైడ్రోజన్, అమ్మోనియా పైలట్ ప్రాజెక్టును అభివృద్ధి చేయండి. భారత్ లోని ఇస్రో మౌలిక సదుపాయాల సమీపంలో రాబోయే హైటెక్ క్లస్టర్లలో ఒక జాయింట్ స్మాల్ శాటిలైట్, గ్రౌండ్ స్టేషన్ సదుపాయాన్ని నిర్మించండి. అటానమస్ సీ షిప్ యార్డు, తీరప్రాంత పర్యవేక్షణ కోసం ఏఐ విశ్లేషణలకు సహకారం అందించండి. భారతదేశం అంతటా స్మార్ట్ ఈవి చార్జింగ్ నెట్ వర్క్ లు, డేటా ప్లాట్ ఫారమ్ లను ఏర్పాటుచేయండి. దక్షిణ భారతదేశంలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నిర్మాణరంగ మార్కెట్ లో సేవలు, ఆంధ్రప్రదేశ్ పోర్టుల ద్వారా వచ్చే ముడిసరుకు దిగుమతులను ఉపయోగించి సిమెంట్, వ్యవసాయ రంగాల కోసం కాగితపు ప్యాకేజింగ్ ఉత్పత్తుల తయారీ, లోకలైజేషన్ కు సహకరించండి. క్వాంటమ్ వ్యాలీ ఫ్రేమ్ వర్క్ కింద అనుసంధానమైన అధునాతన సైబర్ సెక్యూరిటీ, బయోమెట్రిక్ వ్యవస్థలు, ఏఐ ఆధారిత పట్టణ

2 లో

## సంపాదకీయం

# తెలంగాణలో సెంటిమెంట్ రాజకీయం !

తెలంగాణను ముంచిన వారంతా ఇప్పుడు వీరతాళ్లు వేసుకుని..నా తెలంగాణ అంటూ ఊరేగుతున్నారు. విగ్రహాల పేరుతో కొందరు నిగ్రహం కోల్పోయి మాట్లాడుతున్నారు. తెలంగాణ అస్తిత్వం ప్రమాదంలో పడ్డదని వాపోతున్నారు. ఇప్పుడు తెలంగాణ సెంటిమెంట్ కోసం మళ్లీ రాజకీయ రగడ మొదలయ్యింది. ఎవరికి వారు తామే తెలంగాణ భావి విధాతలమని మాట్లాడుతున్నారు. పవన్ కళ్యాణ్‌ను బూచిగా చూపి ఎవరికి తోచినట్లు వారు మాట్లాడుతున్నారు. నిజానికి తెలంగాణ ఏర్పడ్డ తరవాత జరిగిన ద్రోహం, అంతకుముందు ఎప్పుడూ జరగలేదు. ఉమ్మడి ఎపిలో జరగనంత దోపిడీ గత 12 ఏళ్లుగా సాగుతోంది. ఎక్కడిక్కడ భూములు దోచుకున్నారు. అప్పుల చేసి దోచుకున్నారు. తెలంగాణను అప్పుసుల కుప్పచేసి అనుభవిస్తున్నారు. ఎవరికి వారు తామే తెలంగాణను ఉద్ధరించామని చెప్పకుంటున్నారు. నిరుద్యోగ సమస్య తీరలేదు. నీటి సమస్యలు తీరలేదు. నిధులు పారించలేదు. అంతెందుకు రైతులు పండించిన ధాన్యం మద్దతు ధరలకు కొని సేకరణ సక్రమంగా చేయడంలో కూడా విఫలం అయ్యారు. మక్క, జొన్న, మిర్చి, పత్తి రైతులు ఏటా పడుతున్న కష్టాలను పట్టించుకోని అసమర్థులుగా మిగిలి పోయారు. ఇకపోతే తెలంగాణలో కొత్తగా ఆస్తులు సృష్టించలేదు. అయినా పాలకులుగా పనిచేసిన వారు తామే తెలంగాణను ఉద్ధరించామని ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూనే ఉన్నారు. ప్రజలకు పెన్షన్లు, ఇళ్లు, ఆరోగ్యశ్రీలు ఎరగా వేసి దర్జాగా దోచేస్తున్నారు. నిజానికి ఉమ్మడి ఎపి నుంచి తెలంగాణ విడివడ్డాక తెలంగాణ అభివృద్ధి చెందిందా..లేక అప్పల పాలయ్యిందా అంటే..అప్పల పాలయ్యిందని లెక్కలు చెబుతున్నాయి. సమయానికి జీతాలు ఇవ్వలేని వారు పాలకులు అయ్యారు. హైదరాబాద్ మీ అయ్య జాగీరా అని జనసేనాని పవన్ కళ్యాణ్ అనగానే కొందరు ఒంటి కాలిపై లేచి..అవును మా అయ్య జాగీరే అంటున్నారు. ఎందుకంటే మూడో వ్యక్తి వస్తే..దోచుకోవడానికి అవకాశం ఉండదు కనుక...ఎగిరెగిరి పడుతున్నారు. తెలంగాణ సమాజాన్ని బెదిరిస్తున్నావంటూ పవన్‌ను చీల్చి చెండాడేంత పని చేశారు. పవన్ మిడియా సమావేశంలో మాట్లాడిన మాటలు నిజంగానే తెలంగాణలోని కొందరికి బాధ కలిగించాయి. అందులో అనుమానం లేదు. రాజకీయంగా తెలంగాణలో ఉన్న కొందరు జనసేనలోనూ ఉన్నారు. వారికి పదవులు రావాలంటే జనసేన పక్షాన పోటీ చేయాల్సిందే. రాజకీయ పార్టీ అన్న తరవాత పోటీకి సై అంటుంది. జనసేన కూడా అదే చేసింది. అయితే మిగతా ప్రాంతాలకు, తెలంగాణకు ఓ రేఖ అడ్డంగా ఉంది. అదే సెంటిమెంట్. తెలంగాణ ప్రజలను ముంచిందే సెంటిమెంట్. ఆ సెంటిమెంట్‌తోనే ప్రత్యేక తెలంగాణ ఏర్పడ్డది. అది అడ్డం పెట్టుకునే కెసిఆర్ కుటుంబం పదేళ్లు దర్జాగా తెలంగాణలో పాగా వేసి, ఇష్టారాజ్యంగా దోచుకున్నది. పదవులు, డబ్బులు, భూములు దోచేసారు. లక్షల కోట్లు తెలంగాణ నెత్తిన అప్పులు పెట్టారు. తరవాత గత రెండేళ్లుగా కాంగ్రెస్ కూడా అదే దారిలో నడుస్తోంది. అభివృద్ధి పేరిట ఊదరగొట్టిన కాంగ్రెస్ నేతలు పప్పు బెల్లాల్లా తెలంగాణను పంచుకుంటున్నారు. భూములు యధేచ్ఛగా అమ్మేస్తున్నారు. ఈ క్రమంలో పవన్ రాకతో మరోమారు సెటిమెంట్ రగిల్చి బాగుపడాలన్న ధోరణిలో పొన్నం ప్రభాకర్, కెటిఆర్, కవితలు తామే అసలుసిసలు తెలంగాణ వారుసులమని చెప్పకునే ప్రయత్నంలో పడ్డారు. తెలంగాణ సమాజం అస్తిత్వ సంక్షోభంల పడుతున్నదనీ గొంతు చించుకుంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి ఆంధ్రా ఆధిపత్యం కిందకు వెళుతోందని ప్రకటించుకున్నారు. పవన్ కళ్యాణ్ ఎంట్రీ వెనక బిజెపి, మోడీ ఉన్నారని ఆరోపిస్తున్నారు. తెలంగాణ కూడా భారతదేశంలోనే ఉందని, అందుకు బిజెపి ఎక్కడైనా పావులు కదుపుతుందని తెలుసుకోవాలి. బిజెపికి తెలంగాణ కూడా ఒక రాష్ట్రమని తెలుసు. ఇక్కడ పాగా వేయాలని ఎప్పటనుంచో కలలు కంటోంది. కనుక దాని ప్రయత్నాల్లో అది ఉంది. ఇది రాజకీయం. కెసిఆర్ కూడా భారత రాష్ట్ర సమితి అంటూ దేశాన్ని ఏలుతానని అన్ని రాష్ట్రాలు తిరిగారు. దానిని ఎవరైనా తప్పపట్టారా అన్నది కెటిఆర్ చెప్పాలి. రాజకీయ పార్టీ పెట్టి ఇక్కడ వైఎస్ షర్మిల కూడా పాదయాత్ర చేశారు. తాను తెలంగాణ బిడ్డనని ప్రకటించుకున్నారు. అప్పడు లేని రోషం ఇప్పడే ఎందుకు వచ్చిందన్నది ప్రశ్న. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం స్వరాష్ట్రంలో ఆంధ్రా వలసవాదం పెరిగింది. దానికి కెసిఆర్ ఆద్యులు. ఆయనే మాకు ఆంధ్రాతో పేచీ లేదంటూ..జగన్‌ను పిలిచి భోజనం పెట్టి అలయ్ భలయ్ చేసుకున్నారు. కృష్ణా నీటిని ఎపికి దోచి పెట్టారని వస్తున్న ఆరోపణలకు కెసిఆర్ బృందం నుంచి సమాధానం లేదు. తెలంగాణలో అధికారాన్ని చేజిక్కించుకుని, హైదరాబాద్ సంపదను కొల్లగొట్టడానికి వస్తున్నారని జనసేనాని పవన్ కళ్యాణ్‌ను విమర్శించే ముందు..ఇక్కడ ఎంత కొల్లగొట్టారో చెప్పాలి. ధరణి పేరుతో మోసాలు. కాళేశ్వరం పేరుతో దగా. టెలిఫోన్ ట్యాపింగ్. అస్మదీయులకు రాజ్యసభ పదవులు.. ఇలా చెప్పకుంటూ పోతే కథలు కోకొల్లలు. ఇప్పుడు రెండేళ్ల పాలనలో మంత్రులందరిపైనా అవినీతి గుప్పు మంటోంది. అయినా ఎవ్వరు కూడా మాట్లాడడం లేదు. తెలంగాణ మేధావులు నోరు మెదపడం లేదు. కాంగ్రెస్ వచ్చాకనే స్వేచ్ఛ వచ్చిందని కోదండరామ్ సార్ అంటున్నారు. అంటే కెసిఆర్ ఉన్నంతకాలం నిరంకుశ పాలనలో మగ్గామనే అర్థం కదా. తెలంగాణ అస్తిత్వం మీద దాడిలో, మోదీ, చంద్రబాబుల ఉమ్మడి ప్రణాళిక దాగి ఉందని ఘోషిస్తున్న వారు, ఏ రకమైన దాడి జరిగిందో చెప్పాలి. ఈ గడ్డపై నివసిస్తూ ఇక్కడే మమేకమైన వారంతా తెలంగాణ బిడ్డలే. వాళ్ల పిల్లల భవిష్యత్తు, వారి ఉద్యోగాలు, వ్యాపారాలు అన్నీ ఈ తెలంగాణ రాష్ట్రంతోనే ముడిపడి ఉన్నాయి. రాజకీయ పార్టీలు అన్ని చోట్లా తమ అస్తిత్వం కోసం ప్రయత్నం చేస్తుంటాయి. కెసిఆర్ కుటుంబానికి చెందిన పార్టీలే తెలంగాణకు ప్రతినిధులు కాదు. తెలంగాణ కోసం కష్టపడే వారు ఎవరైనా రాజకీయలు చేసుకునే హక్కు ఉంటుంది. రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో, ఆ తర్వాత జరిగే సాధారణ ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి పోటీ చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీనిని తప్పపట్టడానికి లేదు. ఉమ్మడి రాష్ట్రంలో అధికారం చలాయించిన సమైక్య పాలకులు, తెలంగాణ ఏర్పాటుతో అధికారం చేపట్టిన వారు కూడా తెలంగాణను నిలువునా దోచుకున్నారు. కాబట్టి ఎవ్వరు కూడా తెలంగాణ అస్తిత్వం కోసం పోరాడలేదు. తమ స్వార్థ రాజకీయం కోసమే పోరాడారు. ఇంకా పోరాడుతున్నారు. ఇప్పుడు రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కూడా ఇదే సెంటిమెంటుతో తమ ఉనికి కోసం కొందరు ఇప్పుడు నానా యాగీ చేస్తున్నారని గుర్తిస్తే మంచిది.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నేడు సైకిల్‌పై ప్రయాణించనున్న

# సీఎం చంద్రబాబు

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జూన్ 5న సైకిళ్లు, ఈ –సైకిళ్లపై ప్రయాణిద్దాం. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటుదాం. రేపటి నా విశాఖ పర్యటనలో నేను సైకిల్‌పై ప్రయాణించి పర్యావరణ పరిరక్షణ సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తాను. అంతా సహకరించాలని, మంచి కార్యక్రమానికి కలిసి రావాలని కోరుతున్నా"ని ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు.

## మమతా బెనర్జీపై మరో కేసు నమోదు



ఈ ఫిర్యాదుల ప్రకారం దీదీపై కేసు నమోదైంది. కాగా, ఇటీవల కాలంలో బహిరంగ సభల్లో కానీ, రాజకీయ వేదికలపైన గానీ, మీడియా ముందుగానీ అసెంబ్లీ ఎన్నికలపైనే మాట్లాడుతున్నారు. ముఖ్యంగా ఎన్నికల సంఘం, ఎన్నికల సమయంలో శాంతి భద్రతలను కాపాడటానికి మోహరించిన కేంద్ర సాయుధ దళాలతో సహా భారత రాజ్యాంగ వ్యవస్థలకు వ్యతిరేకంగా మమతాబెనర్జీ అనేక రెచ్చగొట్టే, ఉద్రేకపూరిత ప్రకటనలు చేశారు అని రింకీ ఘటర్జీ ఆరోపించారు. జూన్ 2వ తేదీన రాజీ రష్యోని స్తూరనే రోడ్డు వద్ద జరిగిన నిరసన సందర్భంగా మమతా హోంమంత్రిత్వశాఖను ఆరోపించారు. బంగ్లాదేశ్ జాతీయుడు ఉస్మాన్ హాదీ హత్యకు సంబంధించి కేంద్ర హోం శాఖ ప్రమేయం ఉందని ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. అంతర్జాతీయ సమాజం ముందు కేంద్ర ప్రభుత్వ గౌరవాన్ని, విశ్వసనీయను తగ్గించడం, భారత్– బంగ్లా ఇరు దేశాల సార్వభౌమ దేశాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టేలా దీదీ వ్యాఖ్యానించారని రింకీ ఘటర్జీ సింగ్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

గత సంవత్సరం ఈద్ వేడుకలో సనాతన ధర్మంపై మమతా అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. ఈ న్యాయవాదే రింకీ ఘటర్జీ సింగ్‌నే సిలిగురి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. గత వారమే మమతాపై కేసు నమోదైంది. తాజాగా మరోసారి రింకీనే మమతా వ్యాఖ్యలపై ఫిర్యాదు చేయడం గమనార్హం.

## పర్యాటకులకు

# శుభవార్త

APCRDA మరియు ITE&C శాఖలు రెండూ ప్రభుత్వ సంస్థలే కావడంతో, సుమారు ?5.53 కోట్ల ఫీజుల చెల్లింపు అనేది ప్రభుత్వంలో అంతర్గత లావాదేవీగానే మిగిలిపోతుంది. మినహాయింపు ద్వారా ఈ అదనపు ఆర్థిక భారం తప్పి, ఆదా అయిన నిధులను నేరుగా క్వాంటం వ్యాలీ నిర్మాణం, పరిశోధన మరియు ఆవిష్కరణల అభివృద్ధికి వినియోగించే అవకాశం లభిస్తుంది. అలాగే, పరిపాలనాపరమైన ఆలస్యాలు తగ్గి, ప్రాజెక్టు వేగవంతంగా అమలుకు దోహదపడుతుంది. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, వాణిజ్య లక్ష్యాలకు కాకుండా పరిశోధన, సాంకేతికత మరియు పరిశ్రమల పురోగతికి ఈ భూమిని వినియోగించబడుతున్న నేపథ్యంలో, ఈ మినహాయింపు పరిపాలనా పరంగా సముచితమైనదిగా, గత ప్రభుత్వ విధానాలకు అనుగుణమైనదిగా భావించవచ్చు.

వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ప్రతిపాదన మేరకు, రాష్ట్రంలో అవయవ దానం మరియు మార్పిడి కార్యకలాపాలను పకడ్బందీగా నియంత్రించడానికి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'ద ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ అండ్ టిష్యూస్ యాక్ట్, 2011 (THOTA 2011 - Act No.16 of 2011)'ను ఆంధ్రప్రదేశ్‌లో అమలు చేయడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అసెంబ్లీ సమావేశాలు 12.03.2026 నుండి వాయిదా పడిన కారణంగా, దీనిని 'ద ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆఫ్ హ్యూమన్ ఆర్గాన్స్ (అమెండ్‌మెంట్) ఆర్డినెన్స్, 2026' పేరుతో ఒక ఆర్డినెన్స్ రూపంలో జారీ చేయనున్నారు.

ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి అవయవ దానం ఆయుష్షును పెంచి ఎంతో మేలు చేస్తున్నప్పటికీ, మరోవైపు బలహీన వర్గాలను ప్రలోభపెట్టి, మోసగించి అవయవాలను అక్రమంగా విక్రయిస్తున్న బ్లాక్ మార్కెట్ పట్ల ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఈ కఠిన చట్టం అమలు అత్యవసరంగా మారింది. వాస్తవానికి 1994లో తెచ్చిన చట్టానికి 2011లో కేంద్రం సవరణలు చేసి అవయవాలతో పాటు కణజాలాలను కూడా దీని పరిధిలోకి చేర్చగా, దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు ఇప్పటికే ఈ చట్టాన్ని ఆమోదించాయి. అయితే ఆంధ్రప్రదేశ్ సహా మరో నాలుగు రాష్ట్రాలు (కర్ణాటక, మేఘాలయ, తెలంగాణ, ఉత్తరాఖండ్) దీనిని ఇంకా అమలు చేయకపోవడంతో, 'ఇండియన్ సొసైటీ ఆఫ్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా' (WP Civil No. 39 of 2025) కేసులో సుప్రీంకోర్టు 2025 నవంబర్ 19న ఇచ్చిన తీర్పులో భాగంగా ఆంధ్రప్రదేశ్ తక్షణమే ఎలాగా 2011ని ఆమోదించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సర్వోన్నత న్యాయస్థానం ఆదేశాలకు అనుగుణంగా మరియు రాష్ట్రంలో అవయవాల అక్రమ వ్యాపారాన్ని అరికట్టి, వైద్యపరమైన మార్పిడి విధానాల్లో పారదర్శకతను తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్ జారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఆంధ్రప్రదేశ్‌లో బీచ్ షాక్స్ కోసం ముసాయిదా ఎక్సైజ్ పాలసీ మార్గదర్శకాలకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. మొదటి దశలో బీరాల మరియు విశాఖపట్నంలో ఒక్కొక్క చోట రెండేసి షాక్స్ పైలట్ ప్రాతిపదికన ప్రారంభించి, పైలట్ ఫలితాల ఆధారంగా గుర్తించిన ఇతర తీర ప్రాంతాలకు విస్తరించడం జరుగుతుంది. పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ లెఫ్ట్ మెయిన్ కెనాల్ ప్యాకేజ్ నం.5 ఎ రీచ్‌కు సవరించిన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ రూ.796.66 కోట్లకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ఇవి ఖీ 93.700 నుండి ఖీ 111.000 వరకు మెయిన్ కెనాల్ తవ్వకం, గట్ల నిర్మాణం, కెనాల్ లైనింగ్ మరియు జిఓ ఒ జజ పనులు. ఇంతకు ముందు మంజూరైన టెక్నికల్ శాంక్షన్ రూ.352.60 కోట్లకు బదులుగా ఈ నూతన అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఆమోదించడం జరిగింది.

"అమరావతి ఐ" అనేది ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నిర్మించబోతున్న ఒక **Giant Observation Wheel** వంటి ప్రాజెక్టు. లండన్‌లోని ప్రసిద్ధ 'లండన్ ఐ' తరహాలో దీనిని కృష్ణా నది తీరాన నిర్మించడానికి సీఆర్‌డీఏ ప్రతిపాదించింది. ఈ భారీ చక్రం పైకి వెళ్లినప్పుడు పర్యాటకులు అందులో కూర్చుని అమరావతి నగరాన్ని, నది అందాలను చుట్టూ ఉన్న పరిసరాలను చాలా ఎత్తు నుండి స్పష్టంగా చూడవచ్చు. ఇది మన రాజధానిలో పర్యాటకాన్ని పెంచడానికి మరియు పర్యాటకులను ఆకర్షించడానికి ఒక ప్రత్యేకమైన ల్యాండ్‌మార్క్ గానిలవడానికి మంత్రి మండలి ఆమోద ముద్ర వేసింది. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ సంచాలకులు కె.ఎస్.విశ్వనాథన్ పాల్గొన్నారు.

# విశాఖకు సీఎం చంద్రబాబు పర్యటన

అమరావతిలోని క్యాంపు కార్యాలయం నుంచి ఉదయం 8.30 గంటలకు ముఖ్యమంత్రి విశాఖకు బయల్దేరనున్నారు. 10.00 గంటలకు విశాఖలోని ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ కు చేరుకుని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నెట్ జీరో కార్యక్రమంలో భాగంగా ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణం వద్ద మొక్కను నాటుతారు. అనంతరం సైకిల్ పై ప్రయాణించి బీచ్ రోడ్ లోని నోవోటెల్ హోటల్ లో జరుగనున్న నేషనల్ సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ వర్క్ షాప్ కు సీఎం హాజరవుతారు. ఈ సదస్సుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయల్, చిరాగ్ పాశ్వాన్, రాజీవ్ రంజన్ సింగ్, జార్జ్ కురియన్, ఎస్పీ సింగ్ భఘేల్ తదితరులు హాజరు కానున్నారు. ఆక్వా కల్చర్, మత్స్య రంగంలో స్టార్టప్ లు , సీఫుడ్ ఎక్స్ పోర్ట్స్ అసోసియేషన్లు, మెరైన్ ఆక్వా కల్చర్, ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు సంబంధించిన వివిధ భాగస్వాములు ఈ వర్క్ షాప్ కు హాజరు కానున్నారు. సమావేశంలో సముద్ర ఆహార ఎగుమతుల ప్రస్తుత పరిస్థితులు, వివిధ ప్రత్యామ్నాయ మార్కెట్లు, మెరైన్ ఫిషరీస్ లో అవకాశాలు, మత్స్యరంగ అభివృద్ధి తదితర అంశాలతో పాటు యూరోపియన్ యూనియన్ సహా ఇతర అంతర్జాతీయ మార్కెట్లకు ఆక్వా ఉత్పత్తులను ఎగుమతి చేసే అంశాలపై చర్చించనున్నారు. అలాగే ట్రేసబిలిటీ వ్యవస్థలను బలోపేతం చేయడం, ఆక్వా కల్చర్ లో సర్టిఫికేషన్ లాంటి స్థిరమైన విధానాలకు ప్రోత్సాహం కల్పించటం లాంటి అంశాలపై చర్చ జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రాజెక్టు లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ద్వారా విలువ జోడించిన ఉత్పత్తులు, ఎంఎస్ఎంఈలకు మద్దతు కల్పించే అంశాన్ని కూడా ఈ వర్క్ షాప్ ద్వారా వివరించే అవకాశం ఉంది. డీప్ సీ సహా అండమాన్ నికోబార్, లక్ష ద్వీప్ లాంటి ప్రాంతాల్లో అధిక విలువ కలిగిన ఫిషరీస్ ఉత్పత్తుల వినియోగం, సీవీడ్, ఆర్నమెంటల్ ఫిష్, ముత్యాల పెంపకం లాంటి రంగాల అభివృద్ధి తదితర అంశాలపై ఈ వర్క్ షాప్ లో విస్తృతంగా చర్చించనున్నారు. పీఎంకేఎస్ఎస్‌వై (ఫవికాష్), కిసాన్ క్రెడిట్ కార్డ్ (ఖజజ) పథకాల లబ్దిదారులకు ప్రోత్సాహకాలను అందించనున్నారు. అనంతరం విశాఖ ఎకనామిక్ రీజియన్ పై ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నారు. సమీక్ష అనంతరం సాయంత్రం అమరావతికి తిరిగి ప్రయాణం అవుతారు.

## కొడంగల్ ఎత్తిపోతల ద్వారా

# లక్ష ఎకరాలకు సాగునీరు

ఫోటో గ్యాలరీని ముఖ్యమంత్రి వీక్షించారు. మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం భీమా కృష్ణా నదులపై ప్రతిపాద బ్యారేజీ పనులు పురోగతికి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ ప్లాన్ మ్యాప్స్ ద్వారా ముఖ్యమంత్రికి వివరించిన ఇరిగేషన్ అధికారులు.

ఉప ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మక్తల్ మండలం కాట్రేవ పల్లి గ్రామ సమీపంలో కొనసాగుతున్న మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్ట్ –1 పనులను గురువారం పరిశీలించారు. ప్యాకేజ్ –1 లో భాగంగా జరుగుతున్న పంప్ హౌస్ పనులు ఎంత శాతం పూర్తయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాంక్రీటు



పనులను ప్రారంభించి వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కర్ణాటక రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి బోసు రాజు, జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు, డాక్టర్ వాకిటి శ్రీహరి, కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఇరిగేషన్ కార్యదర్శి శ్రీధర్, చీఫ్ ఇంజనీరు. ఏ సత్య నారాయణ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ హెచ్.టి శ్రీధర్, ఉన్నారు.

## జలరవాణా మార్గాల్లో ఎలక్ట్రిక్ రివర్ మెట్రో పైలట్ ప్రాజెక్టులను ప్రారంభించండి

పరిపాలన సాధనాలను భారతదేశం అంతటా అమలు చేయడంలో భాగస్వామ్యం వహించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తిచేశారు.

**సిస్టమా ప్రెసిడెంట్ తాగిర్ సిట్ :** దేశోవ్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ లోని పట్టణ ప్రాంతాల్లో డిజిటల్ ఎకోసిస్టమ్, లెండింగ్ కార్ట్ ఎస్ఎంఇ ఫైనాన్సింగ్, టెక్ ఆధారిత సప్లయ్ చైన్ వంటి పెట్టుబడి మద్దతు సేవలను తాము అందిస్తామన్నారు. భారత్ లోని న్యూ ఢిల్లీ శాఖ ద్వారా సిస్టమా వెంచర్ క్యాపిటల్ విభాగం గ్రోత్ క్యాపిటల్, మార్కెట్ విస్తరణ, నెట్ వర్క్ లను వినియోగించి పెట్టుబడుల కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఫిన్ టెక్, హెల్త్ టెక్, కన్స్యూమర్ ఎఐ రంగాల్లో స్టార్టప్ లకు తమ సంస్థ నిధులు



సమకూరుస్తుంది. గ్రోత్ ఈక్విటీ వ్యూహంలో భాగంగా లిషియస్, రెబల్ ఫుడ్స్, రెండింగ్ కార్ట్ వంటి కొత్తతరం మార్కెట్ లీడింగ్ సంస్థల్లో సంస్థాగత మూలధనాన్ని పెట్టుబడిగా పెడుతున్నాం. భారత్ లోని విభిన్నరంగాల్లో క్రాస్ బోర్డర్ మార్కెట్ ఇంటలిజెన్స్, ఆర్థిక స్థిరత్వంతో కూడిన కార్యకలాపాలకు భారత్ లో మద్దతు ఇస్తున్నాం. ఏపీ మంత్రి లోకేష్ చేసిన ప్రతిపాదనలను పరిశీలిస్తామని సిస్టమా ప్రెసిడెంట్ తాగిర్ సిట్ దేశోవ్ హామీ ఇచ్చారు. **సిస్టమా సంస్థ గురించి:** స్టమా సంస్థ టెలికాం, ఈ-కామర్స్, టింబర్, హెల్త్ కేర్ రంగాల్లో రష్యాలోని అతిపెద్ద ప్రైవేట్ ఉద్యోగ కల్పన సంస్థల్లో ఒకటి. 80 మిలియన్లకు పైగా టెలికాం కస్టమర్లు, లక్షలాది డిజిటల్ వినియోగదారులకు సేవలు అందిస్తోంది.

# దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి: పేర్ని నాని సవాల్

మీకు నిజంగా ధైర్యముంటే, నాపై విచారణ జరిపించి నన్ను జైల్లో పెట్టండి. 2029 నాటికి చంద్రబాబు ప్రభుత్వం కచ్చితంగా పడిపోతుంది. అంతవరకు మీకు చేతనైతే, దమ్ముంటే నన్ను అరెస్ట్ చేయండి" అంటూ పేర్ని నాని సంచలన వ్యాఖ్యలు చేశారు. స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని పేర్ని నాని ఆరోపించారు. ప్రభుత్వం మొదట క్రీడా కోటాను 3 శాతానికి పెంచుతూ జీవో ఇచ్చిందని, ఆ తర్వాత 382 మంది ఎంపికయ్యారని చెప్పిందని.. కానీ ఇటీవలే అటల సంఖ్యను 29 నుంచి ఏకంగా 67 కి పెంచి, అందులో 'బ్రిడ్జ్' (పేకాట) ను కూడా చేర్చారని విమర్శించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను గత 9 నెలలుగా ఎందుకు బహిరంగపరచడం లేదు? ఐఏఎస్ అధికారి సంతకం కూడా



లేకుండా ఆ లిస్ట్‌ను ఎలా విడుదల చేశారు? ఇప్పుడు కార్డు గేమ్స్ (పేకాట) ఆడేవారిని ఎంపిక చేయలేదని ప్రభుత్వం ఎందుకు మాట మారుస్తోంది? అని ప్రశ్నించారు. డీఎస్సీ నియామకాల్లో జరిగిన భారీ అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికే కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టడానికి హోంమంత్రి అనితను ఒక కవచంలా వాడుకుంటోందని పేర్ని నాని మండిపడ్డారు. రాష్ట్రంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అరాచకాలపై నోరు మెదపని ప్రభుత్వం.. ప్రతిపక్షాలు డీఎస్సీ స్కామ్‌ను లేవనెత్తినప్పుడు మాత్రం హైపర్‌యాక్టివ్‌గా మారుతోందని ధ్వజమెత్తారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్‌లో జరిగిన 'పాపాలు' చంద్రబాబును, ఆయన మంత్రులను వదిలిపెట్టవని పేర్ని నాని హెచ్చరించారు.

## విద్యావ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేసిన ప్రధాని మోదీ

**- రాహుల్ గాంధీ**

నీట్–యుజి పరీక్షలో అవకతవకలు జరిగినట్లు వార్తలు రావడంతో మధ్యప్రదేశ్ లోని మోగంజ్ జిల్లాకు చెందిన ఆకాంక్ష చతుర్వేది తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఆకాంక్ష డాక్టర్ కావాలని, దేశానికి, సమాజానికి సేవ చేయాలని కలలు కనింది. ఆమె తండ్రి ఒక రైతు, తన కుమార్తె కలను నెరవేర్చేందుకు ఆయన తన కిసాన్ క్రెడిట్ కార్డ్ పై మూడు లక్షల రూపాయల రుణం తీసుకున్నారు. తన కుమార్తె కోచింగ్ క్లాసులకు వెళ్లేందుకు వీలుగా ఆయన స్వయంగా నాగ్ పూర్ లో వంటవాడిగా కూడా పనిచేశారు. అని రాహుల్ గాంధీ ఎక్స్ లో పేర్కొన్నారు. ఒక తండ్రి తన కుమార్తె కోసం చేయగలిగినదంతా చేశారు. కానీ నీట్ పేపర్ లీక్ కావడంతో పరీక్ష రద్దయింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆకాంక్ష వారిని శాశ్వతంగా విడిచి వెళ్లిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె మరణం ఆత్మహత్య కాదు – – అది ప్రధాని మోదీ హయాంలో కొనసాగుతున్న అవినీతి, విచ్ఛిన్నమైన వ్యవస్థకి చెందిన విషాదకరమైన పర్యవసానం అని రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మీరు ధర్మేంద్ర ప్రధాన్ సంగతేంటి? ఆయన ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతున్నారు. అవే పాత కమిటీలు. అవే పాత బదిలీలు. అవే పాత విచారణలు. సంస్కరణ లేదు, న్యాయం లేదు," అని విమర్శించారు. ప్రధాని మోదీ అధికారంలో శాశ్వతంగా ఉండిపోరు. పదవి పస్తుంది.. పోతుంది. కానీ గత 12 ఏళ్లుగా మీరు విద్యా వ్యవస్థను పూర్తిగా ధ్వంసం చేయడంతో.. ఇప్పుడు యువతలోని ఒక తరం మొత్తం మూల్యం చెల్లించుకుంటోంది," అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్ టి ఎ) మే 3న నిర్వహించిన నీట్ యుజి పరీక్ష ప్రశ్నాపత్రం లీక్ కావడంతో పరీక్షను రద్దు చేసింది. ప్రస్తుతం దీనిపై సిబిఐ దర్యాప్తు చేపడుతోంది. నీట్ యుజి పరీక్షను జూన్ 21న తిరిగి నిర్వహించనున్నట్లు ఎన్ టి ఎ ప్రకటించింది.

## దేశానికి యువతే ప్రాణం

2008లో ప్రజారాజ్యం పార్టీ(పీఆర్‌పీ) యువజన విభాగం 'యువరాజ్యం' కోసం పటిష్టమైన యువజన విభాగం నిర్మించాలని ప్రణాళిక చేశానని తెలిపారు. జనసేన పార్టీని స్థాపించి 12 ఏళ్లలో ఎన్నో కష్టాలు, పోరాటాలను అధిగమించిన తర్వాత.. పార్టీ కార్యకర్తలు ఇప్పుడు అనుభవం, పరిణితితో నిండి, సంస్థాగత బాధ్యతలు చేపట్టడానికి, రాజకీయాలు నిర్వహించడానికి, ప్రజా సమస్యలు పరిష్కరించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ యువరాజ్యం యువజన విభాగానికి పవన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. 2005 నుంచి ఇప్పటి వరకు తనను విశ్వసించి అండగా నిలిచిన యువతకు పవన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిజాయితీ, నిబద్ధత, దేశభక్తి కలిగిన యువతను, చైతన్యవంతమైన నాయకులను తీర్చిదిద్దేందుకు తాను కృషి చేస్తానని పవన్ ప్రతిజ్ఞ చేశారు. నూతన భారత్.. జెన్‌జెడ్ తరం నుంచి అద్భుతమైన నాయకుల ఆవిర్భావానికి సాక్షంగా నిలుస్తుందన్నారు. జెన్‌జెడ్ తరం.. ఋజుగింపు రాజకీయాలు, వంశపారంపర్య రాజకీయాలు, కుల రాజకీయాలు, విభజన రాజకీయాలు, ప్రాంతీయ రాజకీయాలతో విసిగిపోయిందని అభిప్రాయపడ్డారు. ఈ తరం.. జవాబుదారీతనం గల రాజకీయాలను తీసుకురాగల నాయకుల కోసం ఎదురుచూస్తోందని చెప్పారు. అంతేగానీ, ప్రపంచ వేదికలపై భారత్‌ను బలహీనపరిచే నాయకుల కోసం కాదన్నారు. బలమైన, పటిష్టమైన భారత్‌ను నిర్మించగల నాయకుల కోసం జెన్‌జెడ్ యువత ఎదురుచూస్తోందని ఎక్స్ ఖాతాలో పవన్ కల్యాణ్ పోస్ట్ చేశారు.

## బీరూట్‌పై దాడి చేస్తే భీకర యుద్ధమే

ఇరాన్‌తో జరుగుతున్న చర్చలపై తాను ఆశాభావంతో ఉన్నానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఒప్పందంపై సంతకం చేసే దిశగా ముందుకు సాగుతున్నాయని, ఈ వారాంతానికి సానుకూల పరిణామాలు చోటుచేసుకోవచ్చని ఆయన అన్నారు. ఈ ఒప్పందంలో భాగంగా ఇరాన్ తన వద్ద ఉన్న సుసంపన్న యురేనియం నిల్వలను అమెరికాకు బదిలీ చేసే అంశం కీలకంగా మారిందని ట్రంప్ తెలిపారు. ఇదిలా ఉండగా ఇజ్రాయెల్, హిజ్బుల్లాల మధ్య ఘర్షణలను నిలిపివేయడానికి ప్రయత్నాలు కొనసాగుతున్నప్పటికీ, ప్రాంతంలో యుద్ధ భయం ఇంకా పూర్తిగా తొలగిపోలేదు.



ప్రజాభూమి



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధన దిశగా అడుగులు..

**కృష్ణా జిల్లాలో యోగాంధ్ర సంబరాలు**
**- ఈ నెల 7 నుండి 21 వరకు ముమ్మరంగా యోగా కార్యక్రమాలు**
**- జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో పక్కా ప్రణాళిక**
**- గతేడాది లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ సాధించిన స్ఫూర్తితో ఏర్పాట్లు**

ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆరోగ్య ఆంధ్రప్రదేశ్' సాధన దిశగా కృష్ణా జిల్లా సిద్ధమవుతోంది. జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ నేతృత్వంలో ఈ నెల 7వ తేదీ నుండి 21వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా 'యోగాంధ్ర' కార్యక్రమాలను అత్యంత ముమ్మరంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేస్తోంది.రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో, గత ఏడాది సాధించిన అద్భుత విజయాల స్ఫూర్తితో ఈసారి కూడా కార్యక్రమాలను ప్రజా బాహుళ్యంలోకి తీసుకెళ్లనున్నారు.గత ఏడాది కృష్ణా జిల్లా సృష్టించిన రికార్డులు ఇవే:మహా స్పంద న: జిల్లా కలెక్టర్ కృషి, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో గత ఏడాది ఏకంగా 8,20, 496 మంది ప్రజలు యోగాలో పాల్గొ న్నారు. 140 మంది మాస్టర్ ట్రైనర్లు, 5,133 మంది ట్రైనర్లు ఇందులో భాగస్వాములయ్యారు. లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్: కూచిపూడి నృత్య భంగిమలో యోగాంధ్ర కార్యక్రమాన్ని వినూత్నంగా నిర్వహించినందుకు గాను, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ప్రతిష్టాత్మక లండన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డును అందుకున్నారు.జల యోగ - తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్: నాగాయలంకలో నిర్వహించిన 'జల యోగ' ఆసనాలు చారిత్రాత్మక సంఘటనగా నిలిచి 'తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్' లో నమోదయ్యాయి. ఈ ఘనత ప్రధాని నరేంద్ర మోడీ విడుదల చేసిన క్యాలెండర్‌లోనూ చోటు సంపాదించుకుంది.జాతీయ స్థాయిలో గుర్తింపు: విశాఖలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన అధికారిక ఆహ్వాన పత్రికలో కృష్ణా జిల్లా 'మంగినపూడి బీచ్' యోగా చిత్రాలను ప్రముఖంగా ప్రచురించారు.ఈ ఏడాది (జూన్ 7 - 21) ప్రధాన కార్యక్రమాల షెడ్యూల్:జిల్లాలో ఈ నెల 7 నుండి ప్రారంభం కానున్న యోగా సంబరాలలో భాగంగా ప్రత్యేక ఆకర్షణలు ఇవే: తేదీ నిర్వహించే ప్రదేశం / విశేషాలు జూన్ 7 మంగినపూడి బీచ్ లో 500 మందితో భారీ యోగా ప్రదర్శన.జూన్ 10 ఎంపిక చేసిన ప్రదేశంలో ఆటో, లారీ సంఘాల ప్రతినిధులు 500 మందితో 'థీమాటిక్ యోగా'.జూన్ 16 కూచిపూడి సిద్ధేంద్ర కళాక్షేత్రం పర్యాటక ప్రాంతంలో 500 మందితో యోగా.జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం నాడు జిల్లా స్థాయిలో 1000 మందితో ప్రధాన కార్యక్రమం. జిల్లాలోని అన్ని గ్రామాల్లోనూ అదే రోజు యోగా నిర్వహణ.వివిధ స్థాయిలలో యోగా పోటీలు:యువతీ యువకులు, పెద్దల కోసం వయసుల వారీగా యోగా క్విజ్, నినాదాలు (Slogans), వ్యాసరచన పోటీలు నిర్వహించనున్నారు.గ్రామ స్థాయి పోటీలు: జూన్ 7 నుండి 9 వరకుమండల స్థాయి పోటీలు: జూన్ 10 నుండి 13 వరకుజిల్లా స్థాయి పోటీలు: జూన్ 14, 15, 16 తేదీలలోరాష్ట్ర స్థాయి పోటీలు: జూన్ 17 నుండి 20 వరకుఉద్యోగులకు ప్రత్యేక శిక్షణ - కలెక్టరే ఆదర్శం!ఉద్యోగులందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో జిల్లా కలెక్టర్ ప్రత్యేక యోగా శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడమే కాకుండా, తాను స్వయంగా ప్రతిరోజు క్రమం తప్పకుండా యోగాసనాలు వేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.రిజిస్ట్రేషన్లకు ఆహ్వానం:జిల్లాలోని యోగా గురువులు, నిపుణులు, శిక్షణార్థులు, మాస్టర్ ట్రైనర్లు మరియు ఆసక్తి గల వారు ఈ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా యంత్రాంగం కోరింది.పక్కా ఏర్పాట్లు.. శాఖల సమన్వయంజిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పడిన జిల్లా కమిటీతో పాటు అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో తహసిల్దారులు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఆయుష్ వైద్యాధికారులు, విద్యాశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారు. పాఠశాలలు, పార్కులు, స్టేడియాలు, ఆసుపత్రులలో యోగా వేదికలను సిద్ధం చేస్తున్నారు.మంచి నీరు, మరుగుదొడ్లు, పరిశుభ్రత వంటి కనీస వసతుల కల్పనలో పంచాయితీ, మునిసిపల్, పోలీస్, విద్యా, సంక్షేమ, ఆరోగ్య శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ఈ 'యోగాంధ్ర'ను విజయవంతం చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ పిలుపునిచ్చారు.





## నేటి నుండి ఆరు రోజుల పాటు ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

**జిల్లా వ్యాప్తంగా ఏడు కేంద్రాల్లో ప్రారంభం**
**హాజరైన 1,270 మంది ఉపాధ్యాయులు**

మచిలీపట్నం / ప్రజాభూమి ప్రతినిధి



జిల్లా వ్యాప్తంగా ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (FLN) శిక్షణ కార్యక్రమం గురువారం ఘనంగా ప్రారంభమైంది. జూన్ 4 నుండి 9వ తేదీ వరకు ఆరు రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణ కార్యక్రమం వివరాలను జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బారావు వెల్లడించారు. నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఏడు శిక్షణ కేంద్రాలను ఇందుకోసం ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ శిక్షణ తరగతులకు 1, 2 తరగతులు బోధించే ఉపాధ్యాయులు, సింగిల్ టీచర్ పాఠశాలల ఉపా ధ్యాయులు మరియు మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా నియమితులైన ఉపాధ్యాయులు కలిపి మొత్తం 1,270 మంది హాజరవుతున్నారు.శిక్షణ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నంలోని మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ పార్క్ కేంద్రంలో జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి యు.వి. సుబ్బా రావు పాల్గొన్నారు. ఉపాధ్యాయులకు అందుతున్న శిక్షణ తీరును ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి (సౌత్) శ్రీనివాస్, మండల విద్యాశాఖాధికారి-2 గురుప్రసాద్ మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరా దేవి తదితరులు పాల్గొన్నారు.




## కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై జగ్గయ్యపేట నియోజకవర్గ స్థాయిలో భారీ నిరసనలు




**జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు ఆధ్వర్యంలో జగ్గయ్యపేట, వత్సవాయి ,పెనుగంచిప్రోలు మండలాలలో నిరసన ప్రదర్శనలు**

**వత్సవాయి మండలం నిరసనలో పాల్గొన్న ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు**

జగ్గయ్యపేట, ప్రజాభూమి

ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జగ్గయ్యపేట ,వత్సవాయి ,పెనుగంచిప్రోలు మండలాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావుఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమంలో భాగంగా భారీ నిరసనలను చేపట్టారు. వత్సవాయి



మండలంలో జరిగిన నిరసన కార్యక్రమంలో తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.వత్సవాయి గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు సందర్భంగా వత్సవాయి మండల పార్టీ అధ్యక్షుడు గుత్తా శంకర్రావు ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ సెంటర్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు వైఎస్ఆర్ సీపీ నాయ కులతో కలిసి నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను తుంగలో తొక్కి కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని ద్రోహం చేశారని విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిర్లక్ష్యం చేస్తూ, సామాన్య ప్రజల సమస్యలను గాలికొదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం, ప్రస్తుతం వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు.ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం, పెరుగుతున్న ప్రజా సమస్యలను నిరసిస్తూ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి వత్సవాయి తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ప్రభుత్వానికి తమ నిరసనను తెలియజేస్తూ తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి-శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుకోలు నరేష్, జిల్లా కార్యదర్శి ధరావత్ రుప్లానాయక్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కుక్కల శ్రీధర్, నియోజకవర్గ రైతు, ముస్లిం మైనార్టీ, యువజన విభాగాల అధ్యక్షులు షేక్ రన్ హుస్సేన్, కనగాల రమేష్, నరమనేని వెంకటేష్, మండల, గ్రామ స్థాయి నాయకులు తదితరులు పాల్గొ న్నారు.

### జగ్గయ్యపేట మండలంలో

జగ్గయ్యపేట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు బూడిద నరసింహారావు ఆధ్వర్యంలో చిల్లకల్లులో భారీ నిరసన ర్యాలీ నిర్వ హించారు. చిల్లకల్లు ఎస్సీ కాలనీ వైయస్సార్ విగ్రహం నుంచి మం డల పరిషత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేశారు.పెనుగంచిప్రోలు మండలంలో

### పెనుగంచిప్రోలు మండలంలో

పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు ఆధ్వర్యంలో తిరుపతమ్మ దేవస్థానం నుంచి తాసిల్దార్ కార్యాలయం వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు, మహిళలు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సంక్షేమ పాలన అందించిందని ప్రతి వర్గానికి మేలు చేసిందని నేతలు గుర్తు చేశారు.



## జర్నలిస్టుల సేవలు అమూల్యం టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి గురుమూర్తి

**ఆర్కే ప్యారడైజ్‌లో మీడియా మిత్రులతో ఆత్మీయ సమ్మేళనం**
**జర్నలిస్టులను ఘనంగా సత్కరించి, బహుమతులు అందజేసిన నేతలు**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



సమాజ శ్రేయస్సు కోసం, ప్రజల గొంతుకను వినిపించడంలో జర్నలిస్టులు చేస్తున్న సేవలు ఎంతో అమూల్యమైనవని కృష్ణాజిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురు మూర్తి కొనియాడారు.స్థానిక ఆర్కే ప్యారడైజ్ హాల్లో మీడియా మిత్రులతో ఒక ప్రత్యేక ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వీరంకి గురుమూర్తి మాట్లాడుతూ... రాత్రింబగళ్లు శ్రమించి వార్తలను ప్రజలకు చేరవేసే జర్నలిస్టుల పాత్ర సమా జంలో ఎంతో కీలకమైనదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ మీడియా మిత్రులకు అండ గా ఉంటుందని భరోసా ఇచ్చారు.పెన్ పవర్‌కు తిరుగులేదు ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టుల శ్రమను, వారి కలం బలాన్ని ప్రత్యేకంగా అభినందించారు. పెన్ పవర్ మామూలుది కా దు. ఒక జర్నలిస్ట్ కంటిమీద కునుకు లేకుండా సమాజం కోసం కష్టపడతారు.

అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంలో, వ్యవస్థను సరైన దారిలో పెట్టడంలో జర్నలిస్టులు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నారుఅని ఆయన కొనియాడారు. సీనియర్ జర్నలిస్ట్ కృష్ణారావు మాట్లాడుతూ...జర్నలిజంలో విలువలే ముఖ్యం సీనియర్ జర్నలిస్ట్ కృష్ణారావుటేకు వృక్షంలా జర్నలిజం మన్నికగా ఉండాలిజర్నలిస్టులు సమాజంలో విలువలతో కూడిన జర్నలిజం చేసినప్పుడే ఆ రంగానికి, చేసే వృత్తికి నిజమైన పురోగతి, గుర్తింపు లభిస్తా యని సీనియర్ రిపోర్టర్ కృష్ణారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో జర్నలి జంలో నైతిక విలువల ఆవశ్యకతను నొక్కి చెప్పారు.

విలువలే జర్నలిజానికి రక్షణ కృష్ణారావు తెలిపారు ఆయన టేకు కలపను ఉదాహరణగా చూపిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టేకు అనేది ఎంతో మన్నికైన వస్తువు. దానిని ఎండకు ఎండకుండా, వానకు తడవకుండా ఏ విధం గానైతే పాడవకుండా ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటా మో . . . అదేవిధంగా జర్నలిస్టులు కూడా తమ వృత్తిని, జర్నలిజంలోని విలువలను ఎటువంటి పరిస్థితుల్లోనూ దెబ్బతినకుండా, పాడవకుండా కాపాడుకోవాలిఅని పిలుపునిచ్చారు.సమాజ శ్రేయస్సును కాంక్షిస్తూ, నిజాయితీతో కూడిన వార్తలను ప్రజలకు అందించడమే జర్నలిస్టుల ప్రథ మ కర్తవ్యమని, అప్పుడే సమాజంలో జర్నలిజంపై నమ్మకం మరింత బలపడుతుందని కృష్ణారావు పేర్కొన్నారు.

అనంతరం విలేకరులను శాలువాలతో ఘనంగా సత్కరించి, వారికి ప్రత్యేక గిఫ్టు లను అందజేశారు.హాజరైన ముఖ్య నేతలుఈ ఆత్మీయ సమ్మేళనంలో జనసేన పార్టీ ఇన్‌చార్జ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ప్రముఖ నాయకులు కొనకళ్ల జగన్నాథం (బుల్లయ్య) పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో కూటమి ముఖ్య నాయకులు, పత్రికా ప్రతినిధులు పాల్గొన్నారు. పాల్గొన్న వారిలో: గోపు సత్యనారాయణ (ప్రధాన కార్యదర్శి)నాగేంద్ర కుమార్మోటమర్రి బాబా ప్రసాద్ గడ్డం రాజుబత్తిన దాసుకోస్తా మురళీకృష్ణతదితర నాయకులు జర్నలిస్టులను ప్రత్యేకంగా సత్కరించి, వారి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో, మీడియా మిత్రుల సమక్షంలో విజయవంతంగా ముగిసింది.



## మచిలీపట్నంలో 7న మహానగర సంకీర్తన

**రాష్ట్రస్థాయి సాధనా మాసంలో భాగంగా ఏర్పాట్లు సమితి వెల్లడి**




మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర అధ్యక్షులు ఆర్. లక్ష్మణరావు సూచనల మేరకు జూన్ నెలను 'మౌలిక సూత్రాల సాధనా మాసం' (బ్యాక్ టు బేసిక్స్) గా ప్రకటించారు. ఇందులో భాగంగా ఈ నెల 7వ తేదీ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 'మహానగర సంకీర్తన' (గృహనామ సంకీర్తన) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.జిల్లా అధ్యక్షులు కొమరగిరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మచిలీపట్నం సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని మద్దుల వెంకటేశ్వరరావు గుప్తా - గౌరి నివాసంలో ఏర్పాటు చేసినట్లు సమితి కన్వీనర్ పోతుకూచి ఆంజనేయ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమ వివరాలు:ఉదయం 4:56 గంటలకు: జిల్లా అధ్యక్షులచే జ్యోతి ప్రజ్వలన, ఓంకారం, సుప్రభాతం, అనంతరం 'మహానగర సంకీర్తన'.సాయంత్రం 5:30 నుండి 7:15 వరకు: గృహనామ సంకీర్తన.సాయంత్రం 7:15 తర్వాత: రాష్ట్ర సేవాదళ్ సంయుక్త సమన్వయకర్త (విశాఖపట్నం) దుప్పలపూడి రాఘవరావుచే 'సత్యసాయి అవతార వైభవం' పై ఆధ్యాత్మిక ప్రసంగం (సత్సంగం), అనంతరం మహామంగళహారతి.నామ సంకీర్తనతోనే మానసిక ప్రశాంతత"నగర సంకీర్తన, నామ సంకీర్తనల ద్వారా మానవునిలో ఉండే ఈర్ష్య, అసూయ, ద్వేషాలు తొలగిపోయి మానసిక ప్రశాంతత లభిస్తుంది."—అనుమకొండ వెంకటేశ్వరరావు (సమితి సమన్వయకర్త)భక్తులకు పిలుపు:రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ఈ సాధనా కార్యక్రమంలో భక్తులందరూ పాల్గొని సాయి అనుగ్రహం పొందాలని సమితి మహిళా సహ సమన్వయకర్త బొడ్డపాటి శైలజ కోరారు. విద్యా విభాగ సమన్వయకర్త పి. వరప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ ఆధ్యాత్మిక యజ్ఞంలో భాగస్వాములు కావాలన్నారు. ముఖ్యంగా బాలవికాస్ చిన్నారులు, వారి తల్లిదండ్రులు, గురువులు ఈ మహానగర సంకీర్తనకు విచ్చేయాలని పి. కళ్యాణి ప్రత్యేక ఆహ్వానం పలికారు.ఈ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమంలో వై. సాయిబాబు, ఎంబి. రామ్మూర్తి, బి. కాళికాదేవి, ఎస్బీటీ. సుందరి, కొట్టి నాగమణి, మల్లంపల్లి భాగ్యలక్ష్మి తదితర భక్తులు పాల్గొన్నారు.

## మాజీ విద్యాశాఖ మంత్రి దేవినేని వెంకట రమణ 27వ వర్ధంతి ఘన నివాళులు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ విద్యాశాఖ మంత్రి, ప్రజానాయకుడు, దివంగత దేవినేని వెంకట రమణ 27వ వర్ధంతి సందర్భంగా కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. దేవినేని వెంకట రమణ ప్రజల సమస్యల పరిష్కారానికే తన రాజకీయ జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. విద్యా రంగ అభివృద్ధికి, సామాన్య ప్రజల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఆయన ఆదర్శాలు భావితరాలకు మార్గదర్శకంనిరాడంబరత, అంకితభావం నిరాడంబర జీవనం, ప్రజల పట్ల అంకితభావం, పార్టీ పట్ల నిబద్ధతతో దేవినేని వెంకట రమణ ప్రత్యేక గుర్తింపు పొందారు.ప్రజా నాయకుడు ఎల్లప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ, వారి కష్టసుఖాలను పంచుకున్న నాయకుడిగా ఆయన ఎప్పటికీ జన హృదయాలలో గుర్తుం డిపోతారు. నేటి తరం నాయకులు, కార్యకర్తలు ఆయన ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవకు అంకితమవ్వాలి. ఆయన చూపిన మార్గం, విలువలు, సేవా తత్వం భావితరాలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.ఈ సందర్భంగా దేవినేని వెంకట రమణ సేవలను స్మరించుకుంటూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లాకు చెందిన పలువురు ముఖ్య నాయకులు పాల్గొని దేవినేని వెంకట రమణ చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు కొత్తా నాగబాబు (మాజీ కృష్ణా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్)గోపు సత్యనారాయణ (కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి)నిమ్మనపూడి విజయ్ (బీసీ నాయకుడు)మోటమర్రి బాబా ప్రసాద్ (మాజీ మున్సిపల్ చైర్మన్)కోస్తా మురళి (కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి)బత్తిన దాస్ (కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ కార్యదర్శి)బత్తిన హర్ష, రాంబాబు తదితరులు.కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ దేవినేని వెంకట రమణ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయ సాధనకు నిరంతరం కృషి చేస్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ-2026పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం

### ఎస్.ఐ.ఆర్-2026 శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (2026) కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములైన అధికారులకు సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత ముఖ్యమని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. ఏలూరులోని సర్ సి.ఆర్. రెడ్డి కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమంలో ఈఆర్ఓలు ,ఏఈఆర్ఓలు ,బీఎల్ఓలు, సూపర్వైజర్లను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ, ఓటరు జాబితాల స్వచ్ఛత, పారదర్శకత మరియు ఖచ్చితత్వాన్ని నిర్ధారించేందుకు ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కీలకమని తెలిపారు. ఏఈఆర్ఓలు,బిఎల్వోఓ లకు సమగ్రంగా శిక్షణ ఇచ్చి ,క్షేత్ర స్థాయిలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా చూడాలని సూచించారు. ఓటర్ల వివరాల మ్యాపింగ్ ప్రక్రియలో అసాధారణతలు,డూప్లికేషన్లు లేదా ఇతర సాంకేతిక లోపాలు గుర్తిస్తే వెంటనే సరిచేసే చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి దశను జాగ్రత్తగా పరిశీలిస్తూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు అర్హులైన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించడంతో పాటు అనర్హుల పేర్ల తొలగింపు, వివరాల సవరణ వంటి అంశాల్లో అధికారులు నిబంధనలను కచ్చితంగా



పాటించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో బీఎల్ఓలు ఇంటింటి సర్వే నిర్వహించి, ఓటర్ల వివరాలను సమగ్రంగా పరిశీలించాలని, ఓటరు నమోదు, మార్పులు, తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను నిర్దేశిత విధానంలో స్వీకరించి సకాలంలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, ప్రతి అర్హుడిని ఓటరు జాబితాలో చేర్చే దిశగా కృషి చేయాలని ఆమె సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026కు సంబంధించిన మార్గదర్శకాలు, విధివిధానాలు, క్షేత్రస్థాయి అమలు అంశాలపై అధికారులకు వివరంగా అవగాహన కల్పించారు. జిల్లాలో ఎస్ ఈ ఆర్-2026 కార్యక్రమాన్ని నిర్ధేశిత గడువుల్లో పూర్తి చేసి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిఆర్ఓ డిప్యూటీ డిఇఓ దేవకీదేవి,ఆయా నియోజకవర్గ ఈ ఆర్ ఓ లు కె. ప్రసన్న లక్ష్మి, కె.భాస్కర్, ఎంవి.రమణ,జీవి సత్యవేణి,బి. వినూత్న ఎన్నికల విభాగ అధికారులు, ఏఈఆర్ఓలు, బీఎల్ఓలు, సూపర్వైజర్లు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగాలు రైతు సంక్షేమాలు అమలులో మోసం చేసిన ప్రభుత్వం

### వైస్సార్సీపీ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినోత్సవ కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

ఏలూరు జిల్లా జిలుగుమిల్లి మండలంలో వైసీపీ అధినేత వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండల వైస్సార్సీపీ నేతృత్వంలో వెన్నుపోటు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ పార్టీ ఆఫీస్ వద్ద నుంచి ర్యాలీ గా వైస్సార్ విగ్రహం వద్ద కు తరలివెళ్లి నిరసన తెలియచేస్తు వెన్నుపోటు దినోత్సవ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ మాట్లాడుతు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్నప్పటికీ, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఉద్యోగాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, యువత అభివృద్ధి వంటి అనేక అంశాల్లో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన మాటలను నిలబెట్టుకోకుండా హామీలను తుంగలో తొక్కిన కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు వెన్నుపోటు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. "ప్రజలకు ఇచ్చిన హామీలకు తూట్లు పొడిచిన కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన



గుణపాఠం చెబుతారు" అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రెసిడెంట్ చందా ప్రసాద్ , జిల్లా నాయకులు బోధ శ్రీనివాస్ రెడ్డి , స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ సెక్రటరీ బురుగు ప్రేమ్ కుమార్ , మండల నాయకులు మురళి రెడ్డి , స్టేట్ సమాచార హక్కు చట్టం కార్యదర్శి తగరం రాంబాబు , వైస్ ఎంపీపీ సోమగాని శ్రీను, మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు కొప్పుల బాలు , గ్రామ ప్రెసిడెంట్ ఉప్పల రామపండు , వైస్ ప్రెసిడెంట్ దొడ్డకుల జగదీష్, గ్రామ సర్పంచ్ బోడిక బోగేశ్వరావు సోషల్ మీడియా కన్వీనర్ శ్రీపతి సాయి, నియోజకవర్గ పబ్లిసిటీ వింగ్ కుమ్మరి టోని మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోయిదా ఆశ్రమ పాఠశాలను వేలేరుపాడులోనే కొనసాగించాలి

### ఆదివాసీ సంఘాల డిమాండ్!

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

మండలంలోని కోయిదా గ్రామంలో గల ఆశ్రమ పాఠశాలను బుట్టాయిగూడెం మండలం లంకపాకల గ్రామానికి తరలించటం సమంజసం కాదని ఆ పాఠశాలను తిరిగి వేలేరుపాడు మండలంలోని ముంపు లేని గ్రామాల లో పునర్నిర్మించాలని ఆదివాసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ సందర్భంగా గురువారం వేలేరుపాడు మండల కేంద్రంలో ఆదివాసీ సంఘాల రౌండ్ సమావేశం ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ధర్ముల రమేష్ అధ్యక్షతన నిర్వహించాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఎస్పి మండల కార్యదర్శి ఊకె ముత్యాలరావు,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మడివి దుర్గారావు, జి.ఎస్.పి జిల్లా నాయకులు మిరియాల శ్రీను, నాయకులు పొట్ల మోహన్ లు మాట్లాడుతూ, వేలేరుపాడు మండలం కోయిదా లో 1963 సం "నుండి కొనసాగుతూ వచ్చిన హై స్కూల్ ను 2022 సంవత్సరం జులై లో అక్రమంగా తరలించి బుట్టాగూడెం మండలం లంకపకాల గ్రామంలో నిర్వహించడం మండల విద్యార్థుల



కు తీరని ద్రోహం చేసారని ఆవేదన వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన మండలమైన వేలేరుపాడు కి ఆ స్కూలు ద్వారానే ఆదివాసీలకు విద్య అనేది అందుబాటులోకి వచ్చిందని గుర్తు చేశారు. ఇప్పుడిప్పుడే యువత విద్య వైపే అడుగులు వేస్తుంటే,దాని కూడా దూరం చేసి కుట్ర పన్ని ఇక్కడ నుండి తీసుకువెళ్లారని హెద్దెవా చేశారు. ఫలితంగా మండలం లో డ్రాపౌట్స్ (హాజరు శాతం) విపరీతంగా పెరిగాయని గుర్తు చేశారు. ఇప్పటికే ప్రభుత్వం మండలానికి ఒక స్కూల్ ఉండాలని చెప్తుందో దానికి విరుద్ధంగా మండలం లో నడుస్తుంది ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా మా కోయిదా పాఠశాల మా మండలంలో కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.లేకపోతే ఆదివాసీలందరిని ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

## అగ్ని ప్రమాద మృతుల కుటుంబాలకు అండగా ఉంటాం

### జనసేన హామీ

ప్రజా భూమి ప్రతినిధి-వేలేరుపాడు

వేలేరుపాడులో ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో సిగం పోలమ్మ, వగలగాని సావిత్రి దురదృష్టవశాత్తు ప్రాణాలు కోల్పోయిన విషయం తమను కలచివేసిందని, ఇలాంటి దుర్ఘటన దురదృష్టకరమని, మృతుల కుటుంబాలను ప్రభుత్వం తరపున అన్ని విధాల ఆదుకుంటామని జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ అన్నారు. గురువారం పోలవరం నియోజకవర్గ జనసేన శ్రేణులు వేలేరుపాడు వెళ్లి మృతుల కుటుంబాలను ఓదార్చి, ధైర్యం చెప్పాయి. అనంతరం సాయి, రవికుమార్ లు మాట్లాడుతూ, సంఘటన స్థలాన్ని పరిశీలించి



ప్రమాదం జరిగిన తీరును తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదం కొంత అనుమానం స్పదంగా ఉందని, జరిగిన ప్రమాదంపై పోలీస్ శాఖ విచారణ పూర్తిచేయాలని కోరారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం నుండి పరిహారం అందించేలా జిల్లా ఇన్చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్‌కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు నివేదిస్తామని తెలిపారు. జనసేన పార్టీ తరఫున మృతుల కుటుంబాలకు కొంత సాయం అందించామని తెలిపారు. ప్రభుత్వ నుండి పరిహారం వచ్చేంతవరకు తామంతా బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని అన్నారు.వీరితో పాటు వేలేరుపాడు జనసేన పార్టీ మండల అధ్యక్షులు గణేషుల ఆదినారాయణ, జీలుగుమిల్లి మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టి నర్సాపురం అధ్యక్షులు అడపా నాగరాజు, కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి, కుక్కునూర్ మండల ఉపాధ్యక్షులు వెంకన్నబాబు, స్థానిక జనసైనికులు విరివిగా పాల్గొన్నారు.

## మలేరియా వ్యాప్తిని ప్రతి ఒక్కరు అరికట్టాలి - డాక్టర్ సుమ



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవాల సందర్భంగా డాక్టర్ సుమ, షేక్ బేబీ జాన్ ఆధ్వర్యంలో గురువారం ప్రధాన సెంటర్లో మానవహారాన్ని నిర్వహించారు. వైద్యులు సుమ, బిబి జాన్ మాట్లాడుతూ దోమ కాటు వలన మలేరియా వ్యాప్తి చెందుతుందని దోమల నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే నిర్వహించాలన్నారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి ర్యాలీ తో పాటు మానవహారం నిర్వహించారు. పరిసరాలు పరిశుభ్రత గా ఉంచుకోవడం వలన దోమలు వ్యాప్తి చెందవన్నారు. వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

ప్రజాభూమి, ప్రతినిధి-వి.ఆర్.పురం.

మండలంలోని రేఖపల్లి పంచాయతీ గొల్లగూడెం గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మోడెం అప్పన బాబు భార్యకు ఆరోగ్య సమస్యతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, కార్యకర్త మోడెం సునీతకు మనో ధైర్యం చెప్పి ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మీకు



టుంబానికి ఎప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి కొంత ఆర్థిక సాయం చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర నాయకులు మాచర్ల గంగులు, మండల వైస్ ప్రెసిడెంట్ బంధం రాజు, మండల జనరల్ సెక్రెటరీ మోడెం నరేష్, నాయకులు మోడెం రాజేష్, గ్రామ అధ్యక్షులు కట్టి బోయిన వినోద్ కుమార్, కూనవరం మండలం మహిళా అధ్యక్షురాలు కొమ్మని సునీత, కొమ్మని వీర్రాజు, చింతూరు మండలం జడ్పిటిసి చిచ్చడి మురళి, మండల నాయకులు కార్యకర్తలు గొల్లగూడెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాలకొల్లు లో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

గడిచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనం వల్ల పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం పాలకొల్లు నియోజకవర్గం ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు ఆధ్వర్యంలో పాలకొల్లు పట్టణంలో గాంధీ బొమ్మల సెంటర్ నందు వెన్నుపోటుకు రెండేళ్లు "ప్రభుత్వం విడుదల చేసిన మేనిఫెస్టో ప్రతిని హామీల బాండ్ పేపర్లను తగలబెట్టి నినాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ సి సె ల్ కమిషన్ మెంబర్ చెల్లం ఆనంద ప్రకాష్ , మాజీ ఎమ్మెల్సీ మేక శేషుబాబు , పాలకొల్లు పరిశీలకులు పెరిచర్ల నరసింహారాజు, పట్టణ అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, కర్ర జయసరిత , మద్దా చంద్రకళ , బండి రమేష్, జోగాడ ఉమామహేశ్వ రరావు, మోర్తా గిరీష్,, ఉండ్రాజవరపు రవి, జోగి వెంకటేశ్వరరావు, పసుపులేటి రమేష్, కాసా నికేశవరావు, బాకూరి నిరంజన్, లోపింటి చిరంజీవి, నీలంశెట్టి ప్రసాద్, కోట రత్న రాజు ,తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు....

## విద్యార్థుల ప్రతిభకు ఎమ్మెల్యే ముప్పిడి అభినందనలు

ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి

కొవ్వూరులోని గవర్నమెంట్ గర్ల్స్ హాస్టల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ హాస్టళ్లలో చదివి పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కొవ్వూరు నియోజకవర్గ శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అభినందించారు. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గంలో పదో తరగతి పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచిన కొవ్వూరు ఆర్. బేబీ జాహ్నవి, తాళ్లపూడి ఎన్. జీవన్ సంతోష్, అన్నదేవరపేట ఎం. జస్వంత్‌లను ఎమ్మెల్యే ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత



లక్ష్యాలను సాధించాలని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా పట్టుదలతో ముందుకు సాగితే గొప్ప విజయాలు సాధించగలరని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంక్షేమ హాస్టల్ సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ డైరెక్టర్ వేమగిరి వెంకట్రావు, పెనుమాక జయరాజు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీమతి ఎన్. మేరీ మాత, తూర్పుగోదావరి జిల్లా వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం అధ్యక్షులు ముప్పిడి రాజు, శ్రీమతి కె. శ్రీలత, వినోద్, కుమార్, రాజమణి, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## మరమ్మత్తుల నిమిత్తం
## తాత్కాలికంగా రైల్వే లెవెల్ క్రాసింగ్ మూసివేత

ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

ఏలూరు - దెందులూరు రైల్వే స్టేషన్ల మధ్య 497/19-21 కి.మీ యూ.పీ. వద్ద అత్యవసర ట్రాక్ మరమ్మతుల నిమిత్తం 354 నెంబర్ లెవెల్ క్రాసింగ్ ను తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఏలూరు రైల్వే సీనియర్ సెక్షన్ ఇంజనీరు ఎస్. కార్తీక్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దెందులూరు నుండి పంగిడిగూడెం రహదారిని కలిపే ఏలూరు-దెందులూరు స్టేషన్ల మధ్య 497/20-22 కి.మీ.వద్ద ఉన్న లెవెల్ క్రాసింగ్ నెం.354ను, అత్యవసర ట్రాక్ మరమ్మతుల నిమిత్తం ది. 05.06.2026 తేది ఉదయం 07:00 గంటల నుండి 18.06.2026 తేదీన సాయంత్రం 5:00 గంటల వరకు మూసిఉంచడం జరుగుతుందన్నారు. అందువల్ల, పైన పేర్కొన్న విధంగా అన్ని రోడ్డు వాహనాలు, పశువులు మరియు పాదచారులను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించడానికి అవసరమైన ఏర్పాట్లు చేయవలసిందిగా, పనులు సజావుగా నిర్వహించుటకు సహకరించవలసిందిగా ఆయన కోరారు.

## జూన్ 7న జనసేన సమావేశం
## నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలి: రెడ్డి అప్పలనాయుడు

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు



ఈనెల 7వ తేదీ ఆదివారం ఉదయం 10:30 గంటలకు ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశాన్ని విజయవంతం చేయాలని ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు.కేంద్ర ఎన్నికల కమిషన్ చేపట్టనున్న ప్రత్యేక ఓట రు జాబితా పరిశీలన (ఎస్ఐఆర్) కార్యక్రమం నేపథ్యంలో ఓటర్ల జాబితాలో పేర్లు తొలగింపు, కొత్త ఓట్ల నమోదు వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ సమావేశం ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు.టౌన్ కమిటీ సభ్యులు, డివిజన్, క్లస్టర్, బూత్ కమిటీ ఇంచార్జ్‌లు, జనసైనికులు, వీర మహిళలు, క్రియాశీలక సభ్యులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.ఓటు హక్కు పరిరక్షణకు సంబంధించిన కీలక విషయాలపై సమావేశంలో చర్చిస్తామని ఆయన తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి: సీపీఐ



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు

సీపీఐ ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో ఆర్.ఆర్.పేటలోని స్ఫూర్తి భవన్‌లో జరిగిన సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు డేగ ప్రభాకర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి అర్హులైన ఒక్క ఓటరినీ తొలగించకుండా చూడాలని ఎన్నికల అధికారులను కోరారు.జిల్లా సహాయ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు తమ ఓటు నమోదు వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన సహాయాన్ని సీపీఐ అందిస్తుందని తెలిపారు. ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమశంకర్ మాట్లాడుతూ ఓటర్ల జాబితా సవరణలో ఎలాంటి లోపాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సీనియర్ పాత్రికేయుడు బెజవాడ బ్రహ్మయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

## ఏలూరు జానంపేట ఆర్ టి ఓ లైసెన్సులకు వెళ్లిన వారికి తప్పని తిప్పలు.



ప్రజా భూమి ప్రతినిధి-పెదవేగి

జానంపేట ఆర్టీవో లైసెన్స్ కోసం అప్లై చేసినవారికి తిప్పలు తప్పడం లేదు గత రెండు రోజులుగా వెళ్తున్నాం కానీ ఆన్లైన్ సరిగ్గా పనిచేయక పోవడం వల్ల ఇబ్బంది పడుతున్నట్లు వాహనదారులు వాపోతున్నారు.కొత్తగా వచ్చిన ఆన్లైన్ డ్రైవింగ్ టెస్టో సిస్టం సరిగా పనిచేయక పోవడం, ఒక్క రోజులో అవ్వాల్సిన టెస్టులు రెండు రోజులు అవుతున్నాయని చెబుతున్నారు.డ్రైవింగ్ టెస్ట్‌కు వచ్చి డ్రైవ్ చేస్తున్నప్పుడు సిగ్నల్స్ బోర్డ్స్ లేకపోవడం వల్ల కూడా మేము ఎటు వెళ్ళాలో కన్ఫ్యూజ్ అయి ఎక్కువ టైం పడుతుందన్నారు.టెస్ట్ డ్రైవ్‌కి వచ్చిన వారిలో విద్యార్థులు, ఉద్యోగాలు చేసుకొనే వారు కూడా ఉన్నారు.కనుక వారి సమస్యలను అధికారులు సిగ్నల్ బోర్డులను ఏర్పాటు చేస్తే ఎటువైపు వెళ్ళాలో మాకు తెలుస్తుంది, అప్పుడు టైం అనేది మేము సరి గలుగుతామని అధికారులు ఈ సమస్యను గుర్తించి తగిన విధంగా పరిష్కరించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

## డంపింగ్ యార్డ్ ను తలపిస్తున్న ఏలూరు నగరం.



ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

పేరుకే ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్.సౌకర్యాలు మాత్రం పంచాయతీ కన్నా దారుణం. ఏలూరు విజయలక్ష్మీ థియేటర్ నుంచి వెన్నెవల్లివారి పేటకు వెళ్లే దారి మొత్తం దుర్గంధంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.రోడ్డుకు ఇరువైపులా చెత్తా చెదారం, రోడ్డుపై చెత్త వాహనాలు. డంపింగ్ యార్డ్ లా తయారైంది.రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెత్తను, రోడ్డుపై ఉన్న చెత్త వాహనాలు తొలగించాలని స్థానికులు కోరుకుంటున్నారు.ఈ విషయం ఎన్నోసార్లు అధికారులకు తెలియజేసిన మళ్లీ మళ్లీ ఇదే పరిస్థితి. స్థానిక నివాస ప్రాంతాలవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీనిపై చర్య తీసుకొనే అధికారులు, నాయకులు ఏలూరులో ఉన్నారా లేరా అని ప్రజలు భావిస్తున్నారు.

ప్రజాభూమి



# సీఎం రిలీఫ్ ఫండ్‌తో 100 మందికి రూ.55.27 లక్షల ఆర్థిక సాయం

## రావులపాలెంలో చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ఉపశమనం కలిగిస్తోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. గురువారం రావులపాలెంలోని క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే సంకల్పంతో ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధిని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. వైద్య చికిత్సల కోసం భారీ వ్యయాలు భరించలేని కుటుంబాలకు ఈ నిధి ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పారదర్శకంగా సహాయం అందజేస్తున్నామని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో



భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 19 మందికి రూ.7.96 లక్షలు, రావులపాలెం మండలానికి చెందిన 24 మందికి రూ.17.57 లక్షలు, కొత్తపేట మండలానికి చెందిన 25 మందికి రూ.13.48 లక్షలు, ఆలమూరు మండలానికి చెందిన 32 మందికి రూ.16.27 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. మొత్తం నాలుగు మండలాలకు చెందిన 100 మంది లబ్ధిదారులకు రూ.55.27 లక్షల ఆర్థిక సాయాన్ని అందజేశారు. వీరిలో 93 మంది రీయింబర్స్‌మెంట్, 7 మంది ఎల్‌వోసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) లబ్ధిదారులు ఉన్నారు. చెక్కుల పంపిణీ అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, పల్లి భీమరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, కరుటూరి నరసింహారావు, పాలూరి సత్యానందం, చిలువురి సతీష్ రాజు, ఈదాల సత్తిబాబు, కుసంపూడి రామకృష్ణరాజు, గనిశెట్టి వీరేష్, కొప్పిశెట్టి ప్రసాద్ తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేగంగా చింతలూరు నూకాంబిక ఆలయ అభివృద్ధి పనులు

## రూ.30 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కూటమి ప్రభుత్వ హయాంలో చింతలూరు నూకాంబికా అమ్మవారి ఆలయ అభివృద్ధి వేగవంతంగా సాగుతోందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. దేవస్థానం నిధులతో రూ.30 లక్షల వ్యయంతో చేపట్టిన ప్రదక్షిణ మార్గంలో గ్రానైట్ చప్టా నిర్మాణం, క్యూలైన్ మార్గం వద్ద కాంక్రీట్ పనులను గురువారం ఆయన కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే, అనంతరం మాట్లాడారు.



ఆలయానికి వచ్చే భక్తులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం, దేవస్థానం కట్టుబడి ఉన్నాయని తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం, అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. దాతలు ముందుకు వస్తే వారి పేరుతో అన్నదానం నిర్వహిస్తామని, దాతలు లేని రోజుల్లో దేవస్థానం నిధులతోనే అన్నదానం కొనసాగిస్తామని వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇప్పటివరకు 48 చండీ హోమాలు విజయవంతంగా నిర్వహించగా, రాబోయే అమావాస్య రోజున 49వ చండీ హోమం జరగనుందని తెలిపారు. 50వ చండీ హోమాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయి యాగశాల నిర్మాణంపై చర్యలు తీసుకోవాలని దేవస్థానం అధికారులకు సూచించారు. సామూహికంగా లేదా వ్యక్తిగతంగా చండీ హోమాలు నిర్వహించుకునే భక్తులకు అనువుగా యాగశాల నిర్మాణంతో పాటు అవసరమైన వసతులు కల్పించాలని ఆయన అన్నారు. ఈ ప్రతిపాదనపై దేవస్థానం ఈవో, చైర్మన్ సానుకూలంగా స్పందించి యాగశాల ఏర్పాటు చేపడతామని హామీ ఇచ్చారని చెప్పారు. అదేవిధంగా ప్రతి పౌర్ణమి రోజున అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించేందుకు దేవస్థానం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ వీరి అప్పారావు గౌడ్, పాలకమండలి సభ్యులు ఆకుల రామకృష్ణ, పాలూరి సత్యానందం, ఈదాల సత్తిబాబు తదితరులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా రెడ్డి అప్పలనాయుడు ఏలూరు కొత్త బస్టాండ్ తనిఖీ



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు గురువారం ఏలూరు కొత్త బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బస్టాండ్‌లో ఇటీవల నిర్మించిన సీసీ రోడ్లు, మరుగుదొడ్లు, వాటర్ ప్లాంట్, నాన్‌స్టాప్ కౌంటర్, విచారణ కేంద్రం, బీఓటీ ప్రదేశాలను పరిశీలించి ప్రయాణికులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. త్వరలో అందుబాటులోకి రానున్న ఎలక్ట్రిక్ బస్సులకు చార్జింగ్ పాయింట్ల ఏర్పాటుపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. బస్టాండ్‌లో మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన చర్యలపై సూచనలు చేశారు. అనంతరం డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రయాణికుల నుంచి అభిప్రాయాలు స్వీకరించిన ఆయన, ప్రస్తుతం అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి, డిపో మేనేజర్‌తో పాటు ఆర్టీసీ అధికారులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పెద్దమట్టపల్లి టూ నర్సింగపేట రహదారి సమస్యను పరిష్కరించాలి

**ప్రజాభూమి ప్రతినిధి-వి.ఆర్.పురం.**

మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామం నుండి నర్సింగపేట వరకు ఉన్న రహదారి సమస్యను తక్షణమే పరిష్కరించాలని, యుద్ధప్రాతిపదికన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, మండల సి పి ఎం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములకనపల్లి పంచాయతీ ములకనపల్లి గ్రామంలో గురువారం సి పి ఎం ముఖ్య నాయకుల సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా నాయకులు సోయం చినబాబు, మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్ మాట్లాడుతూ రాబోయే నాలుగు రోజులలో ములకనపల్లి, కుందులూరు పంచాయతీల పరిధిలోని గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులతో కలిసి ప్రత్యేక సమా



వేశాన్ని నిర్వహించనున్నామని అన్నారు. ప్రస్తుతం ఈ రహదారి నరకానికి నకలుగా మారిందని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ నిర్వాకం, నిర్లక్ష్యం కారణంగా గడిచిన ఏడేళ్లుగా ఈ ప్రాంత ఆదివాసీలు పడుతున్న నరకయాతన వర్ణనాతీతంగా మారిందనీ, గుంతలమయమైన రోడ్డుపై ప్రయాణించలేక గర్భిణులు, రోగులు, పాఠశాల విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రాకపోకలు సాగిస్తున్నారనీ, ఈ దారుణమైన రోడ్డు పరిస్థితి వల్ల దాదాపు 16 గిరిజన గ్రామాలకు శాపంగా మారిందన్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా పాలకులు పట్టించుకోకపోవడం దారుణమని, గిరిజనుల విముక్తికై పోరాటం? ఈ రోడ్డు కష్టాల నుండి గిరిజన గ్రామాలకు శాశ్వత విముక్తి ప్రసాదించడమే లక్ష్యంగా అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్తు కార్యాచరణను ప్రకటించి, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేలా పెద్ద ఎత్తున ఉద్యమించాలని నిర్ణయించారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పెద్దమట్టపల్లి - నర్సింగపేట రహదారి నిర్మాణాన్ని తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

### వెన్నుపోటు రాజకీయాలకు రెండేళ్లు..

# ఆలమూరులో వైఎస్సార్‌సీపీ నిరసన కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఆలమూరులో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట నియోజకవర్గ పరిశీలకుడు పాటి శివకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు విరుద్ధంగా పాలన సాగుతోందని నాయకులు విమర్శించారు. ప్రజల నమ్మకాన్ని ప్రభుత్వం కోల్పోయిందని పేర్కొన్నారు. ర్యాలీ అనంతరం కూటమి ప్రభుత్వం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టో ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు కాకపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని నాయకులు ఆరోపించారు. ప్రజలను మోసం చేసిన ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని



హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పెరుగుతున్న ధరలు, రైతుల సమస్యలు, నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సంక్షేమ పథకాల అమలులో జరుగుతున్న నిర్లక్ష్యంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని, ప్రజల హక్కుల పరిరక్షణకు పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యుత్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు

## సమస్య పరిష్కరించకపోతే ప్రజలతో కలిసి ఆందోళన: సీపీఎం

**ప్రజా భూమి ప్రతినిధి-కూనవరం**

మండలంలో గత పది రోజులుగా కొనసాగుతున్న విద్యుత్ అంతరాయాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య ఆరోపించారు. చిన్నపాటి గాలి, దుమ్ము వచ్చినా గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండటంతో మండలంలోని గ్రామాల ప్రజలు ఉక్కపోతతో అల్లాడుతున్నారని వారు తెలిపారు. వేసవి తీవ్రత అధికంగా ఉన్న ఈ సమయంలో విద్యుత్ అంతరాయం వల్ల చిన్నారులు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్నవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాత్రి వేళల్లో కూడా తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు నిద్రలేక అవస్థలు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరాలో ఏర్పడుతున్న అంతరాయాలను సకాలంలో గుర్తించి మరమ్మతులు చేపట్టడంలో విద్యుత్ శాఖ అధికారులు విఫలమవుతున్నారని విమర్శించారు. విద్యుత్ అంతరాయం సంభవించినప్పుడు సమస్య పరిష్కారానికి గంటల తరబడి సమయం తీసుకుంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల ప్రజలకు నిరంతరాయంగా విద్యుత్ అందించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని, దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర మౌలిక సదుపాయాలను తక్షణమే బలోపేతం చేయాలని



తెలియజేశారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. లేనిపక్షంలో మండల ప్రజలను సమీకరించి విద్యుత్ శాఖ కార్యాలయం ఎదుట ప్రజ ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు, మడకం నాగమణి, ఎంపీటీసీ అమ్మాజీ, ఆవుల మురళి, తాళ్లూరి శ్రీనివాసరావు, కర్నాటి శ్రీనివాసరావు, తెల్లం తమ్మయ్య పొడియం. రామారావు తదితరులు పాల్గొన్నారు.

# రావులపాలెం అరటి మార్కెట్ యార్డులో సమస్యలపై మార్కెట్ కమిటీ సమీక్ష.



రైతులతో సమావేశమైన చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు.

**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

కొత్తపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో రావులపాలెం అరటి మార్కెట్ యార్డులో నెల కొన్న సమస్యలపై గురువారం సమీక్ష నిర్వహించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు, వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివాసరావు యార్డును సందర్శించి రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా యార్డు పరిసరాల్లో పెద్ద ఎత్తున పేరుకుపోయిన అరటి తొండాలు, అరటి చెత్తను పరిశీలించిన వారు, పారిశుద్ధ్య పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే డ్రైనేజీ వ్యవస్థ, యార్డులో మౌలిక సదుపాయాల కొరత తదితర అంశాలపై రైతులతో చర్చించి సమస్యల వివరాలను సేకరించారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు చైర్మన్, వైస్ చైర్మన్ సూచనలు చేశారు. యార్డులో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇచ్చి, చెత్త తొలగింపు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రైతులకు మెరుగైన వసతులు కల్పించడం మార్కెట్ కమిటీ లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తామని చైర్మన్ పల్లి మంగాదేవి భీమారావు తెలిపారు. రైతుల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని యార్డు అభివృద్ధికి చర్యలు చేపడతామని వైస్ చైర్మన్ కంఠంశెట్టి శ్రీనివా సరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ అధికారులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వంట పాత్రలు, పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

-మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు ప్రత్యేక శిక్షణ.



**ప్రజాభూమి ప్రతినిధి-కొత్తపేట**

ఆత్రేయపురం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలవుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం వంట నిర్వాహకులు వంట పాత్రలు, పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఎం.డి.ఎం అసిస్టెంట్ డైరెక్టర్ సురేష్ సూచించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఉచ్చిలిలో మండల విద్యాశాఖాధికారులు పి.వి. ప్రసాదరావు, ఏ. సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందించడం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల పరిశుభ్రతతో పాటు వంట నిర్వాహకులు వ్యక్తిగత పరిశుభ్రతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో అగ్నిప్రమాదాలు సంభవించిన సందర్భాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యలను అగ్నిమాపక శాఖ సిబ్బంది వివరించారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో ఆహార భద్రత, నాణ్యత ప్రమాణాలపై కూడా అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులు తయారు చేసిన వంటకాలను జిల్లా ఎం.డి.ఎం ఏ.డి. సురేష్ పరిశీలించి రుచి చూశారు. ఆహార నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేస్తూ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వి. ప్రకాష్, ఉపాధ్యాయురాలు పద్మశ్రీ, సి.ఆర్.పి. జాన్‌బాబు, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రక్కిలంకలో 'వన్ మంత్ - వన్ విలేజ్

**ప్రజాభూమి ప్రతినిధి-తాళ్లపూడి**



మండల పరిధిలో ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన్ మంత్ - వన్ విలేజ్ - నాలుగు పర్యటనల కార్యక్రమంలో భాగంగా గురువారం ప్రక్కిలంక గ్రామంలో ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని తహసీల్దార్ లక్ష్మి లావణ్య నిర్వహించారు. గ్రామస్థుల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు ఈ పర్యటనను ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. గురువారం నిర్వహించిన గ్రామ సభలో 4 పిర్యాదులు వచ్చాయి అని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, ప్రక్కిలంక గ్రామానికి చెందిన ప్రజలు తమ గ్రామంలోని రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, వీధి దీపాలు, మరియు ఇతర వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన దరఖాస్తులతో ఈ కార్యక్రమానికి హాజరై, తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సువర్ణ అవకాశాన్ని ప్రక్కిలంక గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరి సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు పేరుతో వైసిపి నిరసన కార్యక్రమం.



**ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**

"వెన్నుపోటుకు రెండు ఏళ్లు" పేరుతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద గురువారం నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ తెల్లం బాలరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తెల్లం రమణ, జడ్పీటీసీ మొడియం రామతులసి, వైస్ ఎంపీపీ గుగ్గులోతు మోహన్ రావు, మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీ, జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ బాజీ, జిల్లా సెక్రటరీ ఆరేటి సత్యనారాయణ, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు తాళ్లూరి ప్రసాద్, బుట్టాయిగూడెం సొసైటీ మాజీ అధ్యక్షులు కలగర నాని, ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలపై తమ అభ్యంతరాలను వెల్లడించారు.

# నిబంధనలు పాటించని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి

## -అధికారులకు విన్నవించిన పిడిఎస్ యూ నాయకులు



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో ప్రభుత్వం నిబంధనలు పాటించకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై సంబంధిత అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం రెవెన్యూ అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లోనే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్, నోటు పుస్తకాలు, ఇతర సామాగ్రి కొనుగోలు చేయాలని నిబంధన పెట్టి అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యను వ్యాపారం చేస్తున్నారని పేర్కొన్నారు. ఫీజులు మాత్రం వసూలు చేస్తూ విద్యార్థులకు కల్పించాల్సిన కనీస సౌకర్యాలు కూడా కల్పించకుండా నిర్లక్ష్యంగా వివరిస్తున్నారన్నారు. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో కనీస ప్రభుత్వ అనుమతులు కూడా లేకుండా హాస్టల్స్ ను నడుపుతూ అధిక ఫీజులు వసూలు వసూలు చేస్తూ కనీసం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని కూడా అందించడం లేదన్నారు. దీంతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులను ఆకర్షించడం కోసం టెక్నో, ఈ టెక్నో, సి ఓ, ఒలంపియాడ్ వంటి పేర్లు పెట్టి గ్రూపుల వారీగా విభజించి అదనంగా ఫీజులు దోచుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల సమావేశాలు నిర్వహించి ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులనే వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున అన్ని విద్యార్థి సంఘాలను కలుపుకొని పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నాగేంద్ర, మహేష్, నాజీర్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి పరిమళం పుస్తకావిష్కరణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని తపన సాహిత్య వేదిక కార్యా లయంలో గురువారం మట్టి పరిమళం పుస్తకాన్ని రాయలసీమ జలసాధన సమితి కన్వీనర్ దశరథరామిరెడ్డి ఆవిష్కరించారు. బెంగుళూరు నుంచి నంద్యాలకు వెళుతూ మార్గమధ్యలో తపన సాహిత్య వేదికను సందర్శించారు. ఈ సందర్భంగా హిందూ పురం ప్రాంతపు నీటి సనస్యలు, వ్యవసాయం చేసే రైతుల ఇబ్బందులు మాట్లాడడమే కాకుండా సదరు సమస్యల నేపథ్యం గా వెలువడిన మట్టిపరిమళం(ఆకుపచ్చని కథలు)పుస్తకాన్ని ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత సడ్లపల్లె చిదంబరరెడ్డి తోపాటు మానవ హక్కుల వేదిక శ్రీనివాసులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్, డాక్టర్ అశ్వత్త నారాయణ, సిద్దగిరి శ్రీనివాస్, యన్. రాజశేఖరరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం -మెనిఫెస్టో ప్రతులు దగ్ధం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



మోసపూరితపు వాగ్దానాలతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త దీపిక వేణురెడ్డి పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు చేపట్టిన 'వెన్నుపోటుకు రెండేళ్ళ'కార్యక్రమాన్ని పట్టణంలోని ధర్మపురంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజా సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం వైకాపా శ్రేణులను ఇబ్బందులకు గురిచేయడమే పరమావధిగా పాలన సాగిస్తోందని ఆరోపించారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని నిర్వీర్యం చేసి పేదలకు వైద్య అందకుండా అడ్డుకున్నారని విమర్శించారు. అక్రమ సంపాదన ధ్యేయంగా కూటమి నేతలు అధికారులను ఇబ్బందులకు గురి చేస్తూ దోచుకోవడం, దాచుకోవడానికి పాల్పడుతున్నారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం కూటమి ప్రభుత్వ మేనిఫెస్టో ప్రజలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల, కన్వీనర్ ,రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల నాయకులు, పంచాయతీ అధ్యక్షులు, వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బసవన్నపల్లిలో విషాదం -శవమై తేలిన అదృశ్యమైన చిన్నారి -కుటుంబ సభ్యుల రోదనలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం మండలంలోని కిరికెర బసవన్నపల్లిలో విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన దుర్గా, చిరంజీవి దంపతుల కుమార్తె శ్రీవల్లి అదృశ్యమైన మరుసటి రోజే చెరువులో మృతదేహంగా కనిపించడంతో గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది. మంగళవారం రాత్రి సుమారు 8 గంటల సమయంలో శ్రీవల్లి ఇంటి సమీపంలో ఆడుకుంటూ ఉండగా కనిపించకుండా పోయింది. చిన్నారి ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు వెంటనే పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు డయల్-100 సిబ్బందితో కలిసి గ్రామ పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు. స్థానికులు కూడా రాత్రంతా చిన్నారి కోసం వెతికినా ఫలితం లేకపోయింది. బుధవారం ఉదయం జిల్లా అదనపు ఎస్పీ మహేష్, సీఐ ఆంజనేయులు, ఇతర పోలీసు అధికారులు, అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాలింపును మరింత ముమ్మరం చేశారు. సమీపంలోని చెరువులు, నీటి గుంటలు, పొదలు, ఖాళీ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. చెరువుల్లో ప్రత్యేక పరికరాలతో గాలింపు నిర్వహించారు. అయితే బుధవారం అర్ధరాత్రి తర్వాత గ్రామ సమీపంలోని చెరువులో నీటిపై తేలియాడుతున్న మృతదేహాన్ని గుర్తించారు. గురువారం ఉదయం విషయం తెలుసుకున్న స్థానికులు పెద్ద సంఖ్యలో చెరువు వద్దకు చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు. అనంతరం శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాలిక మృతి కారణాలపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిపారు. కన్నబిడ్డను కోల్పోయిన దుర్గా, చిరంజీవి దంపతుల రోదనలు గ్రామస్తులను కంటతడి పెట్టించాయి. శ్రీవల్లి మృతితో కిరికెర బసవన్నపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, కుటుంబ సభ్యులను పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానికులు పరామర్శించారు. గ్రామమంతా శోకసంద్రంలో మునిగిపోయింది.

# భాష, గణిత నైపుణ్యాలపై అవగాహన కల్పించాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

అంగన్వాడీలు, బాలవాటికలలో విద్య పూర్తి చేసుకున్న విద్యార్థులు ఒకటవ తరగతికి చేరిన వెంటనే భాష, గణిత నైపుణ్యాలపై అవగాహన కల్పించాలని మండల విద్యాశాఖ అధికారి, కోర్సు డైరెక్టర్ గంగప్ప సూచించారు. మండలంలోని జడ్పీహెచ్ఎస్ బసవన్నపల్లిలో హిందూపురం, లేపాక్షి, చిలమత్తూరు పరిగి,మడకశిర మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఫండమెంటల్ లిటరసీ, న్యూమరసీ పై గురువారం శిక్షణా తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కోర్సు డైరెక్టర్ గంగప్ప మాట్లాడుతూ, అంగన్ వాడి, బాలవాటిక లో విద్య పూర్తి చేసుకుని ఒకటవ తరగతికి వచ్చిన విద్యార్థులకు ఒకటి, రెండు తరగతులలో మూడు నెలల్లో భాష, గణితంపై స్పష్టత, రాయడం, చదవడం, మాట్లాడడం స్పష్టంగా నేర్పించాలని ఎంఈఓ సూచించారు. ఈ శిక్షణ ఈ నెల 9వ తేదీ వరకు జరుగుతుందన్నారు. శిక్షణ పొందిన తర్వాత మూడు నెలలు ప్రతిరోజు నాలుగు గంటలు ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఆటపాటల ద్వారా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 ప్రకాష్, ఏపీఎం మాధవరెడ్డి, హెచ్ఎం రవీంద్ర రెడ్డి, కె.ఆర్.పి. చంద్రమౌళి, డిఆర్పీలు మను, జయకృష్ణ, సుందర్ రాజు, లక్ష్మీపతి, యూనస్, సుబ్రహ్మణ్యం, లక్ష్మీనారాయణ, నరేష్, భాను చందర్, వెంకటేష్ హాజరైనారు.




# ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించాలి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం



డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు, డివిజనల్ అటవీ శాఖాధికారి, సామాజిక వన విభాగం, అనంతపురం ఎం.గురుప్రభాకర్ గురువారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ నివేదికల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నందు సుమారు 30.5 శాతం (48,978.22 ఒబఎఎ) పచ్చదనము విస్తరించి వున్నది. ఇందులో నమోదిత అటవీ విస్తీర్ణం (7.09%). ప్రభుత్వం పచ్చదనాన్ని పెంపొందించాలని, బౌగోళిక విస్తీర్ణంలో షుమారు 50 శాతం పచ్చదనాన్ని 2047వ సంవత్సరముకు సాధించవలెనని సంకల్పించటము జరిగినది. ఇందులో భాగంగా 2030 వ సంవత్సరానికి 37 శాతం పచ్చదనాన్ని సాధించుటకు రూపకల్పన చేయడం జరిగినది. ఇందు అనుసరించి కేంద్ర ప్రభుత్వ నినాదం “అమ్మ పేరు మీద ఒక చెట్టు”తో పచ్చదనాన్ని పెంపోందించాలని నిర్దేశించడము జరిగినది. అనంతపురం జిల్లాలో, ప్రస్తుత ఈ సంవత్సరంలో ఉన్న 9.39 శాతం పచ్చదనాన్ని 2030 నాటికి 7 శాతం అధికం చేయుటకు, రూపకల్పన చేయుట జరిగినది. రాష్ట్ర వ్యాప్తంగా 2.5 కోట్ల విత్తనపు బంతులు తయారు చేసి కొండలు, గుట్టలు, వాగులు, రహదార్ల వెంట ప్రజల భాగస్వామ్యంతో విరివిగా చల్లించవలెనని నిర్దేశాలు వెలువడినవి. విత్తనపు బంతులను డ్రోన్ల సహాయంతో వెదజల్లుటకు ఏర్పాటు చేయబడినది. అనంతపురం జిల్లాలో అటవీ శాఖ ఆధ్వర్యంలో 13 లక్షల విత్తనపు బంతులు, మరియు కోటి మొక్కలు ఈ వర్షా కాలంలో ప్రజలందరూ మమేకమై, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో సాధించవలెనని నిర్ణయించడమైనది. ఇందు సరించి జిల్లా వ్యాప్తంగా 30 లక్షల మొక్కలు పెంచబడి, పంచుటకు సిద్ధంగా వున్నాయి. ఈ వర్షా కాలంలో విత్తన బంతుల తయారీ మరియు విత్తన బంతులను విరివిగా చల్లుటకు, ప్రపంచ పర్యావరణ దినోత్సవము నాడు శ్రీకారం చుట్టడం జరిగినది. జిల్లా వ్యాప్తంగా గార్లదిన్నె, సలకం చెరువు, ఎర్రగుంటపల్లి, అనంతపురంలోని ఎస్కే యూనివర్సిటీ, ఎప్టిసి, తాడిపత్రి, పుట్లూరు, పెద్దవడుగూరు, గుంతకల్, పెన్న అహోబిలం మొదలగు నర్సరీలో టేకు, ఎర్రచందనం, మహాగని, రోజ్ వుడ్, నల్ల మద్ది మరియు పండ్ల జాతి యొక్క లైనటువంటి, చింత, నేరేడు, సితాఫలం, జామ, ఉరి లాంటి మొక్కలను పెంచడం జరిగినది. కావున ఆసక్తిగల ప్రజానీకం జిల్లా అటవీ శాధికారి, అనంతపురం (ఫోన్ నంబర్ : 9440810135)ని సంప్రదించ వలసినదిగా కోరడమైనది.

# 'స్త్రీరక్ష' పోర్టల్ ద్వారా మహిళల భద్రతలో 100% ప్రజల నమ్మకాన్ని సాధించాలి

ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం






స్త్రీరక్ష పోర్టల్ సర్వేలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన టాప్-5 మహిళా పోలీసులను, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించిన జిల్లా ఎస్పీ పి.జగదీష్ స్త్రీ రక్ష పోర్టల్ ద్వారా జిల్లాలో 23 వేల ఇళ్లను సందర్శించిన మహిళలు, చిన్నారుల సాదక బాధకాలపై వివరాలు సేకరణ జిల్లాలో మహిళల భద్రత, రక్షణే ధ్యేయంగా పోలీస్ శాఖ ప్రత్యేకంగా అమలు చేస్తున్న స్త్రీరక్ష పోర్టల్ పనితీరుపై గురువారం స్థానిక జిల్లా పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉన్నతాధికారులు సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ?ఈ సందర్భంగా 'స్త్రీరక్ష' పోర్టల్ పబ్లిక్ ఔట్రీచ్ కార్యక్రమంలో భాగంగా.. జిల్లా వ్యాప్తంగా ఇళ్లకు వెళ్లి మహిళల భద్రత, వారి సమస్యలపై క్షేత్రస్థాయిలో విస్తృతంగా సర్వే నిర్వహించిన పోలీస్ స్టేషన్ల సిబ్బందిని ఎస్పీ నేరుగా సమావేశమయ్యారు. స్త్రీరక్ష పోర్టల్ సర్వేలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, ఎక్కువ మంది మహిళలను రీచ్ అయిన టాప్-5 మహిళా పోలీసులను ఆయా పోలీస్ స్టేషన్ల సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా జిల్లా కేంద్రానికి రప్పించి, వారిని అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడిన ముఖ్యమైన అంశాలు 100% రీచ్ కావడమే లక్ష్యంజిల్లాలోని ప్రతి మహిళకు 'స్త్రీరక్ష' పోర్టల్ గురించి వారి సమస్యలను పోలీసు స్టేషన్లకు వెళ్లకుండా ఎలా పరిష్కరించుకోవచ్చో, తదితర పూర్తి సమాచారం తెలవాలి. ఈ పోర్టల్ ద్వారా ప్రజల్లో, ముఖ్యంగా మహిళల్లో పోలీస్ సేవలపై 100 శాతం సానుకూల దృక్పథం, నమ్మకం పెంపొందేలా అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయాలి. ఇంటింటి సర్వే స్ఫూర్తిదాయకం మహిళా పోలీసులు నేరుగా ఇళ్లకు వెళ్లి, మహిళల భద్రతపై సర్వే నిర్వహించి, వారిలో ధైర్యాన్ని నింపడం అభినందనీయం. టాప్-5 లో నిలిచిన సిబ్బందిని స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలోని మిగతా సిబ్బంది కూడా అదే ఉత్సాహంతో సర్వేను ముందుకు తీసుకెళ్లాలి. త్వరితగతిన స్పందన పోర్టల్ ద్వారా సర్వేలో వచ్చే ఫిర్యాదులు, సమస్యలపై పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలవాలి. తద్వారా సమాజంలో మహిళలకు పోలీస్ శాఖపై మరింత భరోసా పెరుగుతుంది. ఈకార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి అశ్విన్ మణిదీప్ , అదనపు ఎస్పీ ఎస్ మహబూబ్ బాషా, తదితరులు పాల్గొన్నారు

# అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేస్తాం..

## - : జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ 2వ సమావేశంలో 97 అక్రిడిటేషన్ లు మంజూరు

## - : కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, ప్రతినిధి అనంతపురం

జిల్లాలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరుగుతుందని కలెక్టర్ మరియు జిల్లా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ స్పష్టం చేశారు. గురువారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్లో ఐ.అండ్.పీఆర్ (జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ) ఆధ్వర్యంలో జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ 2వ సమావేశాన్ని కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఓ.ఆనంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరించి అర్హత కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మంజూరు చేసిన అక్రిడిటేషన్ కార్డులలో నిబంధనల ప్రకారం ఏవైనా అభ్యంతరాలు ఉంటే సభ్యులు కమిటీ దృష్టికి తీసుకురావడం చేయాలని, దానిపై విచారించి తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ మీటింగ్ కు 5 రోజుల ముందు ప్రిపరేటరీ మీటింగ్ ను సభ్యులతో నిర్వహించాలని ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ, డిఎంఏసి మెంబర్ కన్వీనర్ కు సూచించారు. అక్రిడిటేషన్ కొనసాగాలంటే పేపర్ల రెగ్యులారిటీ ఖచ్చితంగా ఉండాలని, లేకపోతే తొలగించాలని కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో జిల్లాలో రెండవ విడతగా 97 అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగింది. ఇందులోభాగంగా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో ఆలోచించి అర్హత కలిగిన వారికి అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరగా, క్రమం తప్పకుండా పత్రికలు, పీరియాడికల్స్ డిఐపిఆర్ఓ కార్యాలయానికి అందచేయాలని, నిజాయితీగా ఉండే వాళ్లకి, ఎలాంటి తప్పులు చేయని వారికి నిబంధనల ప్రకారం అక్రిడిటేషన్లను మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ మరియు డిఎంఏసి మెంబర్ కన్వీనర్ ఏ.బాలకొండయ్య, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు ఎస్.మహమ్మద్ అయుఫ్, ఏ.షఫీఉల్లా, సి.రవికుమార్, సి.ప్రతాప్, కె.అనిల్ కుమార్ రెడ్డి, కె.మల్లికార్జునరావు, ఎస్ఎండి.రసూల్, ఆర్.రామంజినేయులు, ఆర్వీఎస్.ప్రసాద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, లేబర్ కార్యాలయం ఏసీఎల్ లావణ్య, గృహ నిర్మాణ శాఖ అధికారి, ఏపీఎస్ఆర్టీసీ ఆర్ఎం శ్రీలక్ష్మి, ఐ.అండ్.పీఆర్ ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పిఆర్ఓ వి.సూర్యనారాయణ రెడ్డి, టైపిస్ట్ దామోదర్ రెడ్డి, టెక్నీషియన్ కమల్, తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు పట్టణములోని భారీ చోరీ కేసును ఛేదించిన చిత్తూరు పోలీసులు

## 38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాల స్వాధీనం మరియు ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు

## ముద్దాయిలపై కర్ణాటక రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి ప్రాంతంలో 3 కేసులు కలవు.

ప్రజాభూమి ప్రతినిధి :చిత్తూరు





చిత్తూరు పట్టణంలోని మిట్టూరు ప్రాంతంలో జరిగిన భారీ చోరీ కేసును చిత్తూరు పోలీసులు విజయవంతంగా ఛేదించి ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేశారు. వారి వద్ద నుండి సుమారు రూ.38 లక్షల విలువ గల బంగారు, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. మిట్టూరు ప్రాంతానికి చెందిన ఎన్.పి. గౌతమ్ కిరణ్ కుటుంబ సభ్యులు ఇంట్లో లేని సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలను అపహరించారు. ఈ ఘటనపై చిత్తూరు వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెం.61/2026, ఖ/నావఏ.331(4), 305(ఖ) దీఁ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి, పర్యవేక్షణలో, చిత్తూరు డీఎస్పీ జె. వెంకటనారాయణ ఆధ్వర్యంలో, చిత్తూరు టూ టౌన్ సీఐ డి. నెట్టికంటయ్య ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి సాంకేతిక పద్ధతుల్లో దర్యాప్తు నిర్వహించారు. నేరస్థలంలో లభించిన సాక్ష్యాధారాలు, సాంకేతిక సమాచారం మరియు ఇతర ఆధారాల విశ్లేషణ ద్వారా తమిళనాడు రాష్ట్రానికి చెందిన అంతర్రాష్ట్ర దొంగలైన పెరుమాళ్లు కృష్ణ ఏ పి. కృష్ణ మరియు అతని కుమారుడు కృష్ణ సంతోష్ కుమార్ ఈ చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. దర్యాప్తులో బాగంగా రాబడిన సమాచారం మేరకు 04-06-2026 తేదీన చిత్తూరు పట్టణంలోని కట్టమంచి ప్రాంతంలో స్వామి వివేకానంద విగ్రహం సమీపంలో నిందితులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయడం జరిగింది. విచారణలో నిందితులు నేరాన్ని అంగీకరించగా, వారి వద్ద నుండి సుమారు రూ.28 లక్షల విలువైన 186 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.10 లక్షల విలువైన 3.75 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న మొత్తం విలువ సుమారు రూ.38 లక్షలుగా నిర్ధారించబడింది. దర్యాప్తులో నిందితులు తాళాలు వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని వరుస చోరీలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. వీరిపై కర్ణాటక రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో 17 కేసులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి ప్రాంతంలో 3 కేసులు నమోదై ఉన్నట్లు గుర్తించారు. మొత్తం 20 కేసుల్లో వీరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు.

ప్రజలకు సూచనలు

అధిక మొత్తంలో బంగారు, వెండి ఆభరణాలను ఇంట్లో నిల్వ ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. నివాస గృహాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి.

- అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. ఇంటికి తాళం వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సందర్భంలో సమీప పోలీస్ స్టేషన్కు సమాచారం అందించి ఎల్ఎచ్ఎంఎస్ (లాక్ హౌస్ మానిటరింగ్ సిస్టం ) సేవలను వినియోగించుకోవాలి. అత్యవసర సమాచారం కోసం 112 లేదా చిత్తూరు పోలీసు వాట్సాప్ నంబర్ 9440900005ను సంప్రదించాలి.

అరెస్టు చేయబడిన నిందితుల వివరాలు:

ఏ -1: పెరుమాళ్లు కృష్ణ ఏ పి. కృష్ణ, వయస్సు 54 సంవత్సరాలు, తండ్రి పేరు పెరుమాళ్లు, అరుంధతి గ్రామం, కాట్పాడి పోస్టు, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం.

ఏ -2: కృష్ణ సంతోష్ కుమార్, వయస్సు 26 సంవత్సరాలు, తండ్రి పేరు పి. కృష్ణ, అరుంధతి గ్రామం, కాట్పాడి పోస్టు, వేలూరు జిల్లా, తమిళనాడు రాష్ట్రం. ప్రస్తుతం వీరిద్దరూ తిరుపతి నగరంలోని కొర్లగుంట, కొత్తూరు రోడ్డు ప్రాంతంలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నారు. ఈ కేసును ఛేదించడంలో ప్రతిభ కనబరిచిన చిత్తూరు వన్ టౌన్ ఎస్ఐ కె. శివశంకర్ , ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి, మరియు డీఎస్పీ జె. వెంకటనారాయణ అభినందించి రివార్డులు ప్రకటించారు.

# మిల్లులో దొంగతనం కటకటాల్లోకి నిందితులు

- వ్యక్తిగత అప్పులు తీర్చడానికి దొంగతనానికి పూనుకున్న వైనం
- చివరికి పోలీసుల చేతికి చిక్కి జైలు ఊచలు లెక్క పెడుతున్న వైనం
- ప్రొద్దుటూరు టూటౌన్ పోలీస్ స్టేషన్ సిఐ పి.వంశీనాథ్ ఆధ్వర్యంలో 24 గంటల్లోనే చోరీ కేసు చేదన
- అభినందించిన ప్రొద్దుటూరు ఏఎస్పి యు.విభూ కృష్ణ





ప్రొద్దుటూర్(ప్రజాభూమి):కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో ఉన్న శ్రీనిధి ట్రేడర్స్ మిల్లులో జరిగిన దొంగతనం కేసును ప్రొద్దుటూరు రూరల్ పోలీసులు ఛేదించారు. గోపవరం గ్రామానికి చెందిన వ్యాపారవేత్త జనార్ధన్ మరియు అతని వ్యాపార భాగ్య స్వాములు రైతుల వద్ద నుండి చెనిక్కాయలను కొనుగోలు చేయుటకు సిద్ధం చేసుకున్న 12,30,000 లక్షల నగదును 29.05.2026 వ తేదీన శ్రీనిధి ట్రేడర్స్ మిల్లులోని తమ గదిలో ఉన్న ఇనుప బీరువాలో భద్రపరిచారు.ఈ విషయం తెలిసిన అదే మిల్లులో ఆపరేటర్ గా పనిచేస్తున్న స్వరాజ్య నగర్ కు చెందిన కమ్మిగన కిరణ్ కుమార్ అలియాస్ కిరణ్ తన వ్యక్తిగత అప్పులు తీర్చుకోవాలని ఉద్దేశంతో దొంగతనానికి పథకం రచించాడు. 29/30.05.2026 అర్ధరాత్రి సమయంలో మిల్లులో ప్రవేశించి ముందుగా సీసీ కెమెరా వైరును కత్తిరించి,గది తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించి, ఇనుప బీరువాను సుత్తితో బలవంతంగా తెరిచి నగదు సంచిని అపహరించాడు.ఈ సమయంలో కొండ సుంకేసుల గ్రామానికి చెందిన దేవగుడి ఉత్తయ్య అతనికి సహకరిస్తూ కాపలా కాశాడు.అనంతరం నేరాన్ని గుర్తించకుండా ఉండేందుకు గదిలో,బీరువాలో మరియు నగదు సంచిలో కారంపొడి చల్లినట్టు దర్యాప్తులో తెలియందని పోలీసులు తెలిపారు.నిందితుల నుండి 11,36,160 లక్షల రూపాయల నగదు, ఫిర్యాదిదారుడు కి చెందిన ఆధార్ కార్డు,నేరానికి ఉపయోగించిన ఇనుప సుత్తి, ఆకుపచ్చ రంగు క్లాత్ బ్యాగ్ ను స్వాధీనం చేసుకున్నామని పోలీసు వారు తెలిపారు.ఈ దొంగతనం కేసును అత్యంత త్వరగతిన చేదించి,చోరీ సొత్తును రికవరీ చేసిన ప్రొద్దుటూరు టూటౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని ప్రొద్దుటూరు ఏఎస్పి యు.విభూ కృష్ణ అభినందించారు.

# సూపర్ సిక్స్ హామీలతో రాష్ట్ర ప్రజలను సూపర్ గా మోసం చేసి గద్దెనెక్కిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం

**-డీఎస్సీ కాదు అది దగా డిఎస్సీ -ప్రభుత్వ మేనిఫెస్టోను దగ్ధం చేసిన వైకాపా నాయకులు**

ప్రజాభూమి,పులివెందుల



సూపర్ సిక్స్ హామీలు అంటూ రాష్ట్ర ప్రజలను సూపర్ గా మోసం చేసి రాష్ట్ర ప్రజలను నిట్ట నిలువునా ముంచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని, ఎన్నికలకు ముందు ప్రజలను నమ్మించి అధికారం దక్కించుకున్నాక చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలకు కుచ్చుటోపి పెట్టాడని, డీఎస్సీ కాదు అది దగా డిస్సీ అని, చంద్రబాబు పాలన రెండేళ్లు పూర్తయిందని, చంద్రబాబు ఇచ్చిన హామీలను ఇంతవరకు నెరవేర్చకపోవడం దారుణమని , నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూ స్తున్నారని మున్సిపల్ వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, తొండూరు మండల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మదన్మోహన్ రెడ్డిలు అన్నారు. గురువారం పట్టణంలోని పాత ఎమ్మెల్యే కార్యాలయం సమీపం లో చంద్రబాబు మోసాల మేనిఫెస్టోను వైకాపా నాయకులతో కలిసి గురువారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలో కి వచ్చాక ఇచ్చిన హామీలను తుంగలో తొక్కాడ న్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన పథకాలను ఆయనకొనసాగిస్తున్నారు. కొత్త పథకాలు అమలు చేస్తామని చెప్పి ఇంతవరకు ఒక్కటి కూడా చేయలేదన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాల దాటిన మహిళలందరికీ ఆడబిడ్డ నిధి కింద నెలకు 1500 రూపాయలు అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి రెండేళ్ల అవుతున్న ఒక రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఉద్యోగం వచ్చేంతవరకు ప్రతినెల ఒక్కొక్కరికి నెలకు 3000 రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేస్తామని ఏడాదికి రావే వేల రూపాయలు ఇస్తామని చెప్పి చంద్రబాబు నాయుడు రైతులను నట్టేట ముంచారన్నారు. రాష్ట్రంలో కల్తీ ఎరువులు ముచ్చలవిడిగా అమ్ముతున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నిత్యవసర సరుకులు, పెట్రోల్ డీజిల్ అమాంతంగా పెరిగాయి అన్నారు. ఆరోగ్యశ్రీని అటకెక్కించిన నాయకుడు చంద్రబాబు నాయుడు అన్నారు. 50 సంవత్సరాలకే ఎస్సీ ఎస్టీ బీసీలకు పెన్షన్ ఇస్తానని చెప్పి వారిని కూడా మోసం చేసిన ఘనత చంద్రబా బు నాయుడుది అన్నారు. మోసాల బాబును రాష్ట్ర ప్రజలు గద్దె దించేందుకు ఎదురుచూస్తున్నా రు అన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అని చంద్రబాబు నాయుడు డప్పులు వాయించుకుంటు న్నాడు తప్ప సూపర్ ఫ్లాప్ అయిందని గ్రహించలే కున్నాడన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు మాజీ చైర్మన్లు వరప్రసాద్, చిన్నప్ప, రసూల్, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, చంద్రమౌళి, మాజీ కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి , కొంగన పల్లి విజయ్ కుమార్, వీరారెడ్డి, పద్మనాథరెడ్డి, చెన్నూరు కార్తీక్, రవికుమార్, లక్ష్మీ ప్రసన్న, లక్ష్మీ భార్గవి, శ్రీరాములు, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉర్దూ హైస్కూల్ లో ఘనంగా బడి పండుగ మహోత్సవం

**-ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య**

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని ఇస్లాంపురంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత ఉర్దూ పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బడి పండుగ మహోత్సవా న్ని గురువారంఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మహ్మద్ యూనస్ , ఉపాధ్యాయులు సనావుల్లా లు మాట్లాడుతూ మెరుగైన , నాణ్యమైన విద్య ప్రభుత్వ పాఠశాల లలో లభిస్తున్నాయని , ఉన్నత విద్యావంతులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయు లచే విద్యాబోధన తో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ కల ఐఎఫ్ పి బోర్డు లతో డిజిటల్ విద్యాబోధన చేస్తున్నారని, రుచికరమైన పౌష్టిక ఉచిత మధ్యాహ్న భోజనం తో పాటు ఉచిత పుస్తకాలు, నోట్‌బుక్ లు, బెల్ట్ షూ తదితర వస్తువులు అందిస్తున్నామని, ప్రభుత్వ పాఠశాల లు ప్రగతి మార్గాలని, మన ఊరి బడి మనందరి గౌరవం అని దానిని కాపాడుకునే గురుతర బాధ్యత మనందరి పై ఉందని, ఈ సారి పదవత రగతి ఫలితాలలో 500 పై బడి మార్కులతో ఉత్తమ ఫలితాలను సాధించామని, అటువంటి ఇస్లాంపురం ఉర్దూ ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్పించాలని పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల ప్రగతి సూచించే పాఠశాల ప్రచార కరపత్రాలు, పోస్టర్‌లను ఎస్ఎంసి కమిటీ ఛైర్మన్, ఉపాధ్యాయ బృందం చే ఆవిష్కరించారు. ఇస్లాంపురం గ్రామంలో బడి పండుగ సందర్భంగా ఇంటింటికి ర్యాలీగా పోయి విద్యార్థుల అడ్మిషన్‌లను గ్రామ ప్రజలతో ,తల్లిదండ్రులతో అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలితా, రహమతున్నీసా, సబీహ, అర్షియ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు షాహీన్, యాస్మీన్, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు బాను, లక్ష్మీ , కళ్యాణి, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో షిరిడి సాయిబాబాకి విశేష పూజలు

**ప్రత్యేక అలంకారంలో సాయినాథుడు**

**- ఆలయ అభివృద్ధికి సహకరించండి**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపం లో మొట్టమొదటిగా కొలువైన శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో గురువారం షిరిడి సాయిబాబా ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు మురళి స్వామి ఆధ్వర్యంలో సాయినా ధునికి ఉదయం కాగడ హారతి, పంచామృతాభి షేకం, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి, తదితర పూజా కార్యక్రమాల అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమి చ్చారు . మధ్యాహ్నం 12 గంటలకు మధ్యాహ్నం హారతి సాయంకాలం 6 గంటలకు సంధ్య హారతి రాత్రి 9 గంటలకు శేజ హారతులు స్వామివారికి అర్పించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ప్రతి గురువారం ఆలయంలో భక్తుల సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమాలు విశేషంగా నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి గురువా రం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతోందని తెలియజేశారు.

**ఆలయ అభివృద్ధికి సహకరించండి :** ఆలయ ప్రాంగణంలో ఆలయ అభివృద్ధిలో భాగం గా కళ్యాణ మండపం గదులు వంటి నిర్మాణాలు చేపట్టడం జరుగుతుంది ఎవరైనా దాతలు ముందుకు వచ్చి షిరిడి సాయి బాబా ఆలయ అభి వృద్ధికి సహకరించాలని ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య పిలుపునిచ్చారు. సహాయ సహకారా లు అందించిన దాతల పేర్లు ఆలయంలో శిలా పథకం వేయించి శాశ్వతంగా ఉండే విధంగా చర్యలు చేపడతారని, ప్రతి సంవత్సరం గురు పౌర్ణమి లో దాతలకు విశేష పూజలు నిర్వహించ డం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా మన 'బడి పిలుస్తోంది' రా కార్యక్రమం

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'బడి పిలుస్తోంది' కార్యక్రమం రేణిగుంట మండలంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం ప్రచార రథంతో ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల విశిష్టతను ప్రజలకు వివరించారు. కార్యక్రమం స్ఫూర్తితో పలువురు తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేందుకు ముందుకు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## ఉమ్మడి జిల్లాల, గ్రంథాలయచైర్మన్, రెడ్డి వారి గురవారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.




గురువారం ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు రెడ్డి వారి గురువారెడ్డి జన్మదిన సందర్భంగా రేణిగుంట మండలంలోని అక్షయక్షేత్రం లో మానసిక వికలాంగుల సమక్షంలో గురువరెడ్డిని,



పుష్ప గుత్యాలు అందించి శాలువాతో సత్కరించారు, అనంతరం, తెలుగుదేశం పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొని మానసిక వికలాంగులకు,పండ్లు స్వీట్లు, బిస్కెట్స్ లను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్ఎస్ఎఫ్ మాజీ ఉపాధ్యక్షులు కోదండరామిరెడ్డి పార్టీ నాయకులు పద్మనాభరెడ్డి ,రవి ,సుబ్రహ్మణ్యం రెడ్డి, పట్టాభి రెడ్డి తదితరులు పాల్గొన్నారు, అనంతరంరేణిగుంట పట్టణంలో ,క్లస్టర్ ఇంచార్జ్ డి,పుష్పనాథ్ ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించి గురువారెడ్డికి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు నవాబ్,సాగర్ అంబికా పతి, ఏలుమలై రెడ్డి శీను తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు రెండేళ్ల వెన్నుపోటు పాలనపై వైయస్సార్సీపి నిరసన ధ్వజం

ప్రజాభూమి ప్రతినిధి: కే వి బి పురం



చంద్రబాబు నాయుడు అబద్ధపు హామీలతో గద్దెనెక్కి 2 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు, సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూకతోటి రాజేష్ సూచనలతో, మండల పార్టీ అధ్యక్షులు గవర్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన తెలియజేయడం జరిగింది. గవర్ల కృష్ణయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ హామీలతో ప్రజలను మభ్యపెట్టి, వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చారని, అధికారంలోకి వచ్చిన రోజు నుంచి ఇప్పటివరకు ప్రజలను,పాలనను గాలికి వదిలేసి తాను ఇచ్చినటువంటి హామీలను మరచిపోయి ప్రతిపక్ష పార్టీ నాయకులపైన అక్రమ కేసులు బనాయించడం తప్ప ఈ రెండేళ్లలో ఆయన ప్రజలకు చేసినది ఏమీ లేదని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముని లక్ష్మీ నందకుమార్,జడ్పిటిసి మూర్తి మునెమ్మ,ఉమ్మడి చిత్తూరు జిల్లా క్రియాశీలక కార్యదర్శి లాల్ బాబు యాదవ్, ఉమ్మడి చిత్తూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బొర్రా మాధవి,సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రామ్మోహన్ వర్మ,కె.వి.బి పురం ఎంపిటిసి అయ్యప్ప రెడ్డి,మాజీ సర్పంచ్ గిరిబాబు,మండల బీసీ సెల్ అధ్యక్షులు హరిబాబు,ఎస్సీ సెల్ అధ్యక్షులు అరుణ్, జిల్లా వాలంటీర్ల సంఘం సభ్యులు పర్వతాల బాలసుబ్రమణ్యం, మాజీ జెడ్పిటిసి డేవిడ్, మండల పరిశీలకులు మణి,మాజీ సర్పంచ్ చిరంజీవి మరియు మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అందరూ పాల్గొన్నారు.

## మలేరియా నియంత్రణపై అవగాహన ర్యాలి



ప్రజాభూమి, సిద్ధవటం: మలేరియా వ్యతిరేకత మాసోత్సవాల సందర్భంగా మండలంలోని వంతాటిపల్లి గ్రామంలో గురువారం వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. పి.కొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు దోమల నివారణపై సూచనలు అందించారు. హెల్త్ అసిస్టెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, జూన్ 1 నుంచి 30 వరకు నిర్వహిస్తున్న మలేరియా వ్యతిరేకత మాసోత్సవాల్లో భాగంగా దోమలు కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని, రాత్రివేళల్లో దోమతెరలు వినియోగించాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో 28వ ర్యాంక్ సాధించిన సాకేత్‌కు ఘన సన్మానం



ప్రజాభూమి, సిద్ధవటం: జేఈఈ అడ్వాన్స్‌డ్-- 2026 ఫలితాల్లో ఆల్ ఇండియా 28వ ర్యాంక్ సాధించిన వంతాటిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థి ముక్కర సాకేత్‌ను పలువురు మేధావులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన సభలో రిటైర్డ్ ప్రిన్సిపల్ బండారు రాజగోపాలయ్య మాట్లాడుతూ, దేశ స్థాయిలో ప్రతిభ చాటి సిద్ధవటం మండలానికి సాకేత్ మంచి గుర్తింపు తీసుకొచ్చాడని కొనియాడారు. కరస్పాండెంట్ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ, సాకేత్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో విద్యార్థి కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిద్ధవటం కోటను సందర్శించిన విద్యార్థులు

ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రంలోని చారిత్రాత్మక సిద్ధవటం కోటను కడప నగరానికి చెందిన జెఎస్, ఓఎస్ ఆర్గనైజేషన్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ అకాడమీకి చెందిన 67 మంది విద్యార్థులు గురువారం సందర్శించారు. కోటలోని ప్రధాన ముఖద్వారం, మంటపాలు, పార్కు, దర్గా, రాణి ఘాట్‌తో పాటు పలు పురాతన శిల్పాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శ్రీను మాట్లాడుతూ, కోట చరిత్ర, అలనాటి రాజుల పాలన విశిష్టతలను విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. అలాగే శ్రీశైలానికి దక్షిణ ముఖద్వారంగా పేరుగాంచిన సిద్ధవటం క్షేత్ర ప్రాముఖ్యతను తెలియజేశామని చెప్పారు. కోటకు వచ్చే పర్యాటకుల కోసం మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

**-ఆర్డీవో చిన్నయ్య**

ప్రజాభూమి,పులివెందుల



ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆర్డీవో చిన్నయ్య బిఎల్ఓ లకు సూచించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆర్డీవో చిన్నయ్య, మున్సిపల్ కమిషనర్ ముని కుమార్ నియోజకవర్గ తహశీల్దార్లతో కలిసి పులివెందుల నియోజకవర్గ అన్ని మండలాల బిఎల్ఓ లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ నియోజక వర్గంలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుందని ఒకరు, ఇద్దరు మినహా బిఎల్ఓలు మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతంగా చేయడం లేదన్నారు. బిఎల్వోలు అందరూ ప్రతి ఇంటి ఇంటికి వెళ్లి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ పూర్తి చేయాల న్నారు. కొత్తగా 18 ఏళ్లు నిండిన యువత ఓటరు జాబితాలో చేర్చాలన్నారు. ఈనెల 15 నుంచి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రారంభం అవుతున్న నేపథ్యం లో బిఎల్వో లు ప్రతి ఇంటికి వెళ్లి ఫోటో సంతకం చేయించుకుని వాటిని అప్లోడ్ చేయాలన్నారు. అలాగే ఓటర్లు కూడా బిఎల్ఓ లకు సహకరించి ఎస్ఐఆర్ లో భాగంగా మ్యాకింగ్ మ్యాపింగ్ చేయించుకోవాలని ఆర్డీవో చిన్నయ్య ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ వెంకటరెడ్డి, వీఆర్వోలు, బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు.

## దేవస్థానాల హుండీల లెక్కింపు

ప్రజాభూమి,పులివెందుల



పట్టణంలోని పలు దేవస్థానాల హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని గురువారం నిర్వహించినట్లు దేవాదాయ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి, ఈవో రమణ లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి,ఈవో రమణ, అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ నాగేంద్ర ప్రసాద్ ల సమక్షంలో భక్తులు, అర్చకులు లెక్కించారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో అంకాలమ్మ తల్లి దేవస్థా నం హుండీలో రూ 1,45,840 రూపాయలు, మిట్ట మల్లేశ్వర స్వామి ఆలయంలో రూ 86,447, మార్కెట్ ఆంజనేయ స్వామి ఆలయంలో 77, 135 రూపాయలు భక్తులు కానుకల రూపంలో సమర్పిం చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అధికారులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాని సందర్శించిన గల్లా జయదేవ్ నాయుడు..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అమర రాజా గ్రూప్ ఆఫ్ చైర్మన్ మాజీ ఎంపీ గల్లా జయదేవ్ నాయుడు గురువారం సందర్శించారు. కార్యాలయానికి విచ్చేసిన గల్లా జయదేవ్ నాయుడు'కి పాకాల సబ్ రిజిస్ట్రార్ రహంతుల్లా ఘన స్వాగతం పలికారు.రిజిస్ట్రేషన్ కోసం సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం రాజన్న ట్రస్టు ద్వారా విశ్రాంతి గదిని నిర్మించారు.గల్లా జయదేవ నాయుడు ఈ సందర్భంగా విశ్రాంతి గదిని పరిశీలించారు.కార్యాలయానికి వచ్చే సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా గల్లా రామచంద్ర నాయుడు అందించిన సహకారం ఎంతో అభినందనీయమని పాకాల సబ్ రిజిస్టర్ రహంతుల్లా పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## రోజుకు 10 కిలోమీటర్లు సైకిల్ తొక్కితే శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది: డాక్టర్ రెడ్డప్ప

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి



ప్రపంచ సైకిల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తిరుపతి కోశాధికారి డాక్టర్ రెడ్డప్ప ప్రజలకు సైక్లింగ్ ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోజుకు కనీసం 10 కిలోమీటర్లు సైకిల్ తొక్కే అలవాటు చేసుకుంటే శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. సైక్లింగ్ వల్ల గుండె ఆరోగ్యం బలపడటంతో పాటు రక్తప్రసరణ సక్రమంగా జరుగుతుందని, కాళ్లు, చేతులు సహా శరీరంలోని కండరాలు దృఢంగా మారి ఫిట్‌నెస్ పెరుగుతుందని వివరించారు. సైకిల్ అనేది ఇంధనం అవసరం లేని, కాలుష్యాన్ని సృష్టించని పర్యావరణ హిత వాహనమని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన జపాన్‌తో పాటు అనేక పాశ్చాత్య దేశాల్లో ప్రజలు సైకిల్‌ను ప్రధాన రవాణా సాధనంగా వినియోగిస్తున్నారని, అయితే మన దేశంలో ఆరోగ్యకరమైన జీవనశైలిపై అవగాహన ఇంకా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. సైక్లింగ్ ద్వారా పాజిటివ్ థింకింగ్ పెరగడంతో పాటు మానసిక, శారీరక, సామాజిక ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, కాలుష్య రహిత వాతావరణాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. పచ్చదనాన్ని పెంపొందించి ప్రకృతిని కాపాడుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. పద్మశ్రీ వనజీవి రామయ్య చేసిన పర్యావరణ సేవలను ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం, సైక్లింగ్ వంటి ఆరోగ్యకరమైన మరియు పర్యావరణ హిత కార్యక్రమాలను జీవితంలో భాగం చేసుకోవాలని డాక్టర్ రెడ్డప్ప పిలుపునిచ్చారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం.. ఓటర్ వెరిఫికేషన్, పార్టీ బలోపేతంపై టీడీపీ యూనిట్ స్థాయి సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి చిత్తూరు





రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని తెలుగుదేశం పార్టీ చిత్తూరు నియోజకవర్గ యూనిట్ స్థాయి సమావేశం లక్ష్మీనగర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగు దేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు, చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గురిజాల జగన్మోహన్ నాయుడు సూచనలతో, నియోజకవర్గ పరిశీలకురాలు డా. పూరిమిట్ల కుమారి ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. ప్రతి నెల మొదటి బుధవారం నిర్వహించే యూనిట్ స్థాయి సమావేశంలో రాబోయే స్థానిక ఎన్నికలకు సంబంధించిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఓటర్ల స్థాయి ధృవీకరణ (వెరిఫికేషన్), ఓటరు జాబితాలో జరుగుతున్న మార్పులు, చేర్పులు, తొలగింపులపై అప్రమత్తంగా ఉండాలని నాయకులకు సూచించారు. అలాగే పార్టీ బలోపేతం, గ్రామస్థాయిలో పార్టీ కార్యక్రమాల విస్తరణ, ఓటర్ మ్యాపింగ్, బూత్‌ల వారీగా పార్టీ నిర్మాణ బలోపేతం, ప్రజా సమస్యల గుర్తింపు, వాటి పరిష్కారానికి చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 11, 12 క్లస్టర్లకు చెందిన యూనిట్ కమిటీలు, బూత్ కమిటీలు, గ్రామ కమిటీలు, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పాఠశాలల పునఃప్రారంభం నేపథ్యంలో భద్రతా చర్యలపై పోలీసుల అవగాహన కార్యక్రమం


ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట




పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పాఠశాలల పరిసరాల్లో భద్రతా చర్యలపై అవగాహన కల్పించేందుకు రేణిగుంటలోని ఓ ప్రైవేట్ హాల్‌లో గురువారం రేణిగుంట పోలీసులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట, ఏర్పేడు, కోడూరు మండలాలకు చెందిన పోలీస్ అధికారులు,పాఠశాలల యాజమాన్య ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ బస్సుల డ్రైవర్లు, సిబ్బంది పాల్గొన్నారు. రేణిగుంట సీఐ జయచంద్ర మాట్లాడుతూ విద్యార్థుల రవాణా సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పాఠశాల ఆవరణలో భద్రతా ప్రమాణాలు, ట్రాఫిక్ నిబంధనల అమలు, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. మరికొందరు పోలీస్ అధికారులు మాట్లాడుతూ అలాగే విద్యార్థులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడం, వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం, స్కూల్ బస్సుల్లో సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని డ్రైవర్లకు సూచించారు. పాఠశాలల వద్ద ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భద్రతా నిబంధనలను పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పోలీసులు కోరారు. కొత్త విద్యా సంవత్సరం సజావుగా ప్రారంభమయ్యేలా అందరూ సహకరించాలని రేణిగుంట అర్బన్ పోలీసులు, పిలుపునిచ్చారు.

## "వెన్నుపోటుకు రెండేళ్లు".. రేణిగుంటలో వై,ఎస్సార్,సీ,పీ నిరసన హోరు

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.





రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తైన సందర్భంగా "వెన్నుపోటుకు రెండేళు_" అనే నినాదంతో రేణిగుంటలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు గురువారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద భారీగా చేరుకున్న పార్టీ శ్రేణులు ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగులు, పేదల సంక్షేమానికి సంబంధించిన అనేక హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. ప్రజల విశ్వాసాన్ని పొందేందుకు ప్రకటించిన మేనిఫెస్టోను ప్రభుత్వం తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసనలో భాగంగా మేనిఫెస్టో కాగితాలు దహనం చేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు మండల, వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తి పారవశ్యంలో శ్రీ కల్యాణ వేంకటేశ్వరుని రథోత్సవం

### గోవిందా... గోవిందా...' నామస్మరణల మధ్య భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తజనం

ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం





నారాయణవనంలో ఆధ్యాత్మిక వైభవం... దివ్య రథంపై కల్యాణ శ్రీనివాసుడు జూన్ 5న చక్రస్నానం, ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి నారాయణవనంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు గురువారం ఉదయం నిర్వహించిన రథోత్సవం భక్తి పారవశ్యంతో అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలు, మంగళ వాయిద్యాలు, భజనలు, వేదఘోషల మధ్య స్వామివారి రథయాత్ర సాగింది. ఉదయం 7.45 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు మహారథాన్ని అధిష్ఠించి నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. డప్పు వాయిద్యాలు, కోలాటాలు, భజన బృందాల కీర్తనలు, నృత్యాలతో ఆలయ పరిసరాలు మార్మోగిపోయాయి. "గోవిందా... గోవిందా..." అనే భక్తినినాదాల మధ్య భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో రథాన్ని లాగి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారి కటాక్షాన్ని పొందారు. రథం యథాస్థానానికి చేరుకున్న అనంతరం వేదపారాయణం, దివ్యప్రబంధ పఠనం, శాత్తుమొర నిర్వహించి మహాహారతి సమర్పించారు.

**రథోత్సవం తెలిపే ఆధ్యాత్మిక సందేశం**

రథోత్సవం ఆత్మానాత్మ వివేకానికి ప్రతీకగా నిలుస్తుంది. శరీరమే రథం, బుద్ధి సారథి, మనస్సు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, ఆత్మ రథికుడనే ఉన్నత తాత్త్విక భావనను ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.

**నేడు అశ్వవాహన సేవ**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి 7 గంటలకు అశ్వవాహన సేవ నిర్వహించనున్నారు.

**రేపటి కార్యక్రమాలు**

తొమ్మిదవ రోజు శుక్రవారం ఉదయం 7 గంటల నుండి పల్లకీ ఉత్సవం, ఉదయం 9.15 గంటల నుండి చక్రస్నానం, రాత్రి 7 గంటల నుండి 8 గంటల వరకు ధ్వజావరోహణం నిర్వహించి బ్రహ్మోత్సవాలకు పూర్ణాహుతి ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ చెంగల్ రాయులు, నాగరాజు, అర్చకులు, పోలీసులు, విజిలెన్స్ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు, శ్రీవారి సేవకులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలి

### స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన 7 దశల ప్రకారం అమలు చేయాలి

### -:భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్

### ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు బి ఎల్ ఓ లు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరుని జాబితాలో చేర్చాలి -: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్.

ప్రజా భూమి ప్రతినిధి,తిరుపతి,






ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, కచ్చితత్వంతో నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమం అమలుపై ఉప కార్యదర్శి సంజయ్ కుమార్, జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ లతో కలిసి నిర్వహించాలని భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం 2026 మే 14న 20 రాష్ట్రాల్లో ప్రత్యేక విస్తృత ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమం మొత్తం ఏడు దశల్లో నిర్వహించబడుతుంది. మొదటి దశలో శిక్షణ కార్యక్రమాలు, ఫారాల ముద్రణ వంటి సన్నాహక చర్యలు చేపట్టి జూన్ 14 నాటికి పూర్తి చేయనున్నారని, రెండో దశలో బూత్ స్థాయి అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటి సర్వే నిర్వహించి ఓటర్ల వివరాలను సేకరిస్తారని, ఈ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు, సిబ్బందిని బదిలీ చేయరాదని ఎన్నికల సంఘం స్పష్టం చేసిందన్నారు. మూడో దశలో పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ చేపడతారని, ఒక పోలింగ్ కేంద్రంలో గరిష్టంగా 1200 మంది ఓటర్లు మాత్రమే ఉండేలా కొత్త కేంద్రాలను ఏర్పాటు చేస్తారన్నారు. నల్గావదశలో జూలై 21న ముసాయిదా ఓటర్ల జాబితాను విడుదల చేసి, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు ముద్రిత, సాఫ్ట్ కాపీలను అందజేస్తారు. ఐదవ దశలో జూలై 21 నుంచి ఆగస్టు 20 వరకు అభ్యంతరాలు, దరఖాస్తులను స్వీకరిస్తారు. ఆరవదశలో వచ్చిన అభ్యర్థనలు, అభ్యంతరాలను విచారించి నిర్ణయాలు తీసుకోవడం. ఏడవ దశలో అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చర్యలు చేపడుతోందన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఉప కార్యదర్శి సంజయ్ కుమార్ మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ -2026 కార్యక్రమాన్ని ఎన్నికల సంఘం నిర్దేశించిన 7 దశల అంశాలపై కార్యక్రమానికి హాజరైన వారికి పిపిటి ద్వారా వివరించారు. ఎన్యుమరేషన్ ఫారాల సేకరణ, పరిశీలన, ధృవీకరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన ఓటర్ల వివరాలు మాత్రమే జాబితాలో నమోదు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. డూప్లికేట్ నమోదులు, అనర్హమైన మార్పులు లేదా వివరాల లోపాలు లేకుండా ప్రతి దరఖాస్తును పూర్తిస్థాయిలో ధృవీకరించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు లేదా ఇతర వర్గాలు సమర్పించే సమాచారం విషయంలో స్వతంత్రంగా పరిశీలన చేపట్టి, అవసరమైతే సంబంధిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవాలను నిర్ధారించాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో విశ్వాసం నిలబెట్టేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పారదర్శకమైన, తప్పులేని ఓటరు జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు బూత్ స్థాయి అధికారులు ఇంటింటి సర్వే నిర్వహిస్తూ అర్హులైన ప్రతి ఓటరిని జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నిరంతరం కార్యక్రమ పురోగతిని పర్యవేక్షిస్తోందని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ పారదర్శకంగా ప్రక్రియను నిర్వహిస్తున్నామని చెప్పారు. 2002 ఎన్నికల జాబితాలతో మ్యాపింగ్, పేర్ల స్పెల్లింగ్‌ల సరిపోలిక వంటి సవాళ్ల ఉన్నప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా గణనీయమైన పురోగతి సాధించామన్నారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన తిరుపతి, అన్నమయ్య, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో కార్యక్రమాన్ని వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడానికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టామని తెలిపారు. జూలై 14 నాటికి ఇంటింటి సర్వే పూర్తి చేసి సమగ్ర ముసాయిదా ఓటరు జాబితాను సిద్ధం చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఢిల్లీ నుంచి విచ్చేసి కార్యక్రమ పురోగతిని సమీక్షించి సూచనలు సలహాలు తెలిపిన భారత ఎన్నికల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ అవినాష్ కుమార్, ఉప కార్యదర్శి శ్రీ సంజయ్ కుమార్ వారికి జిల్లా యంత్రాంగం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఓటర్ల గణన, ధృవీకరణ ప్రక్రియలో అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. బూత్ లెవల్ అధికారులు నేరుగా సేకరించే ఫారాలు, ఆన్‌లైన్ ద్వారా అందే దరఖాస్తులు మరియు ఇతర అధికారిక మార్గాల్లో సమర్పించబడే వివరాలను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల జాయింట్ కలెక్టర్లు ఆర్. గోవిందరావు, ఆదర్శ్ రాజేంద్రన్, శివ్ నారాయణ్ శర్మ, తిరుపతి, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు జిల్లాల రెవెన్యు అధికారులు, జి.నరసింహులు, విజయ్ కుమార్, ఎన్నికల నమోదు అధికారులు, సహాయ ఎన్నికల నమోదు అధికారులు, డిప్యూటీ జిల్లా ఎన్నికల అధికారులు, రెవెన్యూ అధికారులు మరియు ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరు నెలల వయస్సు నుంచే టైఫాయిడ్ ముప్పు.. టీకాలతోనే సమర్థవంతమైన నివారణ: డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి తిరుపతి







ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో టైఫాయిడ్ జ్వరం కేసులు పెరుగుతున్నాయని, గతంలో రెండు సంవత్సరాల వయస్సు తర్వాత కనిపించే ఈ వ్యాధి ఇప్పుడు ఆరు నెలల వయస్సు నుంచే వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తిరుపతి అధ్యక్షుడు, ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో నిర్వహిం చిన వైద్య అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, పిల్లల్లో తరచూ వచ్చే జ్వరాలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన పరీక్షలు చేయించి, వైద్యుల సూచనల మేరకు చికిత్స అందించాలని సూచించారు. ముఖ్యంగా టైఫాయిడ్ టీకాలు ప్రతి చిన్నారికి వేయించడం ద్వారా ఈ వ్యాధిని సమర్థవంతంగా నివారించవచ్చన్నారు. ఆహార విషయంలో పరిశుభ్రత పాటించడం, సురక్షితమైన మంచినీటిని మాత్రమే వినియోగించడం, బయట ఆహార పదార్థాలను వీలైనంత వరకు నివారించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. టైఫాయిడ్ సోకిన పిల్లల్లో తీవ్ర నీరసం, అధిక చెమటలు, ఆకలి మందగించడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. శ్వేతా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి అధినేతగా సేవలందిస్తున్న డాక్టర్ ఏ.ఆర్. రెడ్డి మాట్లాడుతూ, ఆరు నెలల వయస్సు నుంచి పెద్దల వరకు అవసరమైన వారికి టైఫాయిడ్ టీకాలు వేయించుకోవడం ద్వారా వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడవచ్చన్నారు. సమాజంలో నివారించదగిన వ్యాధులను అరికట్టడంలో ప్రతి వైద్యుడు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైద్యులు అడిగిన సందేహాలకు సమాధానాలు ఇస్తూ, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం, నివారించదగిన వ్యాధులను తగ్గించడం కోసం ఐఎంఏ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఎంఏ తిరుపతి కోశాధికారి డాక్టర్ రెడ్డప్పతో పాటు పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ అమలుపై సమీక్ష నిర్వహించిన అవినాష్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధులు రేణిగుంట.



గురువారం రోజు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్, ఐ, ఆర్) అమలు పై తిరుపతి, చిత్తూరు,అన్నమయ్య,నెల్లూరు జిల్లాల (ఈ ఆర్, ఓ , ఎస్ - ఏ ,ఈ, ఆర్ ఓ , ఎస్)తో తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ ఆడిటోరియం లో సమీక్ష నిర్వహించిన భారత ఎన్నికల ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్ మరియు జిల్లా ఎన్నికల అధికారి (జిల్లా కలెక్టర్ ) డా.ఎస్.వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్లు (తిరుపతి,చిత్తూరు,అన్నమయ్య జిల్లాల) ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు - దొంగ హామీల పాలనకు నిరసన

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి





మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పిలుపు మేరకు, తిరుపతి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిర్వహించబడింది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, దొంగ హామీలు మరియు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వ పాలనకు రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, తిరుపతి సౌత్ క్లస్టర్ అధ్యక్షులు కుమార్ మరియు సంబంధిత 13 డివిజన్ల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతోకలిసి ఎం.ఆర్.పల్లి సర్కిల్‌లోని దండి మార్చ్ విగ్రహం వద్ద చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పే రోజు దగ్గర్లోనే ఉందని హెచ్చరించారు.

## సచివాలయాలపై ఆకస్మిక తనిఖీ - సిబ్బందికి ఎంపీడీవో సాయిప్రసాద్ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు





తిరుపతి జిల్లా వాకాడు మండల పరిధిలోని బాలిరెడ్డిపాలెం,నెల్లిపూడి గ్రామ సచివాలయాలను గురువారం ఎంపీడీవో సాయిప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో జరుగుతున్న పనితీరు, రికార్డులు, సిబ్బంది హాజరు వివరాలను పరిశీలించారు. సెన్సెస్, అక్షరాంధ్ర, తల్లికి వందనం తదితర ప్రభుత్వ సర్వేల పురోగతిపై సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. సర్వేలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అలాగే సిబ్బంది నిర్ణీత సమయానికి తప్పనిసరిగా విధులకు హాజరు కావాలని, విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో హెచ్చరించారు. ప్రభుత్వ పథకాల అమలులో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు.. బి.ఎన్. కండ్రిగలో వైఎస్సార్‌సీపీ భారీ నిరసన ర్యాలీ



ప్రజాభూమి ప్రతినిధి బి.ఎన్. కండ్రిగ

బి.ఎన్. కండ్రిగ మండలంలో వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్‌సీపీ మండల నాయకుల ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరుతో భారీ నిరసన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు. సత్యవేడు నియోజకవర్గ ఇన్‌చార్జి నూకతోటి రాజేష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు కె. మణి నాయుడు నేతృత్వంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. నిరసన సభలో కె. మణి నాయుడు మాట్లాడుతూ, ప్రజల విశ్వాసాన్ని దుర్వినియోగం చేసిన కూటమి ప్రభుత్వంపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలు, సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఉగ్గుముడి గురునాథం, జిల్లా క్రియాశీలక కార్యదర్శి జొన్నల గోపాల్ రెడ్డి, ఆర్టీఐ విభాగం రవి రెడ్డి, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షుడు వేలూరి రాకేష్, వైస్ ఎంపీపీ బాబు రెడ్డి, అజయ్ రెడ్డి, జయచంద్ర నాయుడు, మాజీ సర్పంచ్ గురవయ్య, చంద్ర రెడ్డి, అశోక్, అమర్లింగయ్య, మునికృష్ణయ్య, కిరణ్ యాదవ్, కారణి వెంకటేష్, సిద్దేశ్వర్, చంద్ర, పెనుబాక వెంకటేష్, చిరంజీవి, కత్తి సురేష్, కొత్తపాళ్యం మనోహర్, హరి, ధర్మయ్య, పరంధామయ్య, శ్రీధర్, రమేష్ తదితర నాయకులు, కార్యకర్తలు, యువకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రెవెన్యూ విధులు..

## శిథిలావస్థలో పెళ్ళకూరు తాసిల్దార్ కార్యాలయం!

ప్రజా భూమి ప్రతినిధి పెళ్ళకూరు.

30 ఏళ్ల నాటి భవనం.. కూలడానికి సిద్ధంగా ఉన్నా పట్టించుకోని పాలకులు. పక్కనే ఉన్న అగ్రికల్చర్ ఆఫీసులో తహసిల్దార్ బస.. నేలపైనే కూర్చుంటున్న సిబ్బంది. పాములు, తేళ్లతో సావాసం.. నూతన భవనాన్ని నిర్మించాలని మండల ప్రజల డిమాండ్. తిరుపతి జిల్లా పెళ్ళకూరు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం అత్యంత శిథిలావస్థకు చేరుకుంది సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన ఈ ప్రభుత్వ భవనం నేడు ఎప్పుడు కూలుతుందో తెలియని స్థితిలో మృత్యుకుహారాన్ని తలపిస్తోంది. మండల ప్రజలు, రెవెన్యూ అధికారులు భవన దుస్థితిపై పలుమార్లు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులకు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది.

### నేలపైనే కూర్చుని విధులు..

భవన అంతర్భాగం, పైకప్పు పూర్తిగా దెబ్బతిని





పెచ్చులు ఊడిపడుతుండటంతో లోపల కూర్చోవడానికి సిబ్బంది జంకుతున్నారు. ప్రస్తుతం పెళ్ళకూరు తహసిల్దార్ పక్కనే ఉన్న వ్యవసాయ శాఖ అగ్రికల్చర్ కార్యాలయంలో ఉంటూ తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే, స్థలం చాలకపోవడంతో మిగిలిన రెవెన్యూ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కార్యాలయంలోని రికార్డుల గది సైతం పూర్తిగా పాడైపోవడంతో కీలకమైన దస్త్రాలు ధ్వంసమయ్యే ప్రమాదం పొంచి ఉంది. దిక్కుతోచని స్థితిలో కొందరు సిబ్బంది నేలపైనే కూర్చొని విధులు నిర్వహించాల్సిన దుస్థితి దాపురించింది.

### పాములు, తేళ్లతో సావాసం

భవనం చుట్టూ పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోవడం, గోడలు నిలువునా చీలికలు ఇవ్వడంతో కార్యాలయం లోపలికి పాములు, తేళ్లు స్వేచ్ఛగా వచ్చేస్తున్నాయి. ప్రతిరోజూ విషసర్పాలు, తేళ్లతో సావాసం చేస్తూ, ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ఉద్యోగాలు చేయాల్సి వస్తోందని రెవెన్యూ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వందలాది మంది ప్రజలు వివిధ ధృవీకరణ పత్రాల కోసం వచ్చే ఈ కార్యాలయంపై పాలకులు ఇంత నిర్లక్ష్యం వహించడం సరికాదని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి, పెళ్ళకూరు మండలానికి సరికొత్త తాసిల్దార్ కార్యాలయ భవనాన్ని మంజూరు చేయాలని మండల ప్రజలు, అధికారులు గట్టిగా కోరుకుంటున్నారు.

# విద్యార్థుల భద్రతే లక్ష్యం.. స్కూల్ బస్సులు, మత్తు పదార్థాల నియంత్రణపై పోలీసుల ప్రత్యేక దృష్టి



ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి

ఈ నెల 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రత, ట్రాఫిక్ నియమాల అమలు, పాఠశాల రవాణా వ్యవస్థ నిర్వహణపై అవగాహన కల్పించేందుకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై కన్వెన్షన్ హాల్‌లో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, ప్రధానోపాధ్యాయులు, వాహన నిర్వాహకులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేణిగుంట సీఐ జయచంద్ర మాట్లాడుతూ విద్యార్థులను రవాణా చేసే ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, బీమా పత్రాలు, అవసరమైన అన్ని అనుమతులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. బస్సులను సురక్షితమైన స్థితిలో నిర్వహించడంతో పాటు డ్రైవర్లు, అటెండెంట్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. మద్యపానం, ధూమపానం వంటి దురలవాట్లు ఉన్న వ్యక్తులను డ్రైవర్లుగా నియమించరాదని హెచ్చరించారు. పిల్లలపై జరుగుతున్న నేరాలను దృష్టిలో ఉంచుకుని పాఠశాలల్లో విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించేలా యాజమాన్యాలు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులకు 'గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించి, ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినట్లయితే వెంటనే తల్లిదండ్రులు లేదా పోలీసులకు తెలియజేసేలా ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ప్రతి 15 రోజులకు ఒకసారి తల్లిదండ్రుల సమావేశాలు నిర్వహించి విద్యార్థుల ప్రవర్తన, విద్యా పురోగతి, భద్రత అంశాలపై చర్చించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పోలీస్ శాఖ మధ్య సమన్వయం ఉంటే విద్యార్థులకు సురక్షితమైన, క్రమశిక్షణతో కూడిన వాతావరణం కల్పించడం సాధ్యమవుతుందని వివరించారు. పాఠశాలల పరిసర ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలు, ఇతర వ్యాపార సంస్థల ద్వారా విద్యార్థులకు మత్తు పదార్థాలు లేదా హానికర వస్తువులు అందుబాటులో లేకుండా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ, ఉత్తమ భవిష్యత్తు కోసం అన్ని పాఠశాల యాజమాన్యాలు పోలీస్ శాఖతో సమన్వయంగా పనిచేయాలని సీఐ జయచంద్ర పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రేణిగుంట సబ్ డివిజన్ పరిధిలోని కోడూరు నియోజకవర్గంలోని అన్ని మండలాలు, రేణిగుంట, గాజులమండ్యం, ఏర్పేడు పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల ప్రతినిధులు, ప్రధానోపాధ్యాయులు, వాహన నిర్వాహకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తుడా చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన తిరుమల కర్ణాటక గెస్ట్ హౌస్ ఉద్యోగులు



ప్రజా భూమి ప్రతినిధి తిరుమల.

కర్ణాటక గెస్ట్ హౌస్ సముదాయాలకు గౌరవాధ్యక్షులుగా ఉండాలని విజ్ఞప్తి. తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కర్ణాటక కళ్యాణ మండపాల సముదాయాలకు చెందిన ఉద్యోగస్తులు తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో



మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ నాయకులు కిరణ్ రాయల్ తో కలిసి వెళ్లిన ఉద్యోగులు, తుడా చైర్మన్ కి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుమలలోని కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కళ్యాణ మండపాలకు సంబంధించిన ఉద్యోగస్తుల నివాస సముదాయాలకు, ఉద్యోగ సంఘానికి గౌరవాధ్యక్షులుగా వ్యవహరించాలని డాలర్స్ దివాకర్ రెడ్డి ని వారు కోరారు. తమకు అండగా ఉంటూ, ఉద్యోగుల సంక్షేమానికి మరియు తమ సముదాయం అభివృద్ధికి తగిన సహకారం అందించాలని ఈ సందర్భంగా వారు తుడా చైర్మన్ కి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కిరణ్ రాయల్ తో పాటు, కర్ణాటక గెస్ట్ హౌస్ మరియు కళ్యాణ మండపాల ఉద్యోగస్తులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా రెడ్డివారి గురువారెడ్డి జన్మదిన వేడుకలు



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

గురువారం ఏర్పేడు మండల కేంద్రంలో ఏర్పేడులో ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మరియు నెల్లూరు అర్బన్ నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెడ్డివారి గురువారెడ్డి జన్మదిన సందర్భంగా ఏర్పేడు కూడలి వద్ద మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి భారీ కేక్ ఏర్పాటు చేసి గురువారెడ్డి నాయకులు కలిసి కట్ చేసి పెద్ద ఎత్తున శాలువాలతో పూలమాలలతో సత్కరించారు అనంతరం భారీ ఎత్తున పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా



గ్రంధాలయ సంస్థ చైర్మన్ తో పాటు మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పున్నారావు పార్లమెంటు పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి కృష్ణవేణి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మునియ్య క్లస్టర్ ఇంచార్జ్ కట్టప్ప మొదలి పార్టీ సీనియర్ నాయకులు నాగేశ్వరరావు యూనిట్ ఇన్చార్జులునిరంజన్ బాబు నాయుడు రాచేటి సుబ్రహ్మణ్యం సీతాపతి ఆచారి పార్టీ నాయకులు సుధాకర్ రెడ్డి కేకే రమణ గుణ యాదవ్ గణేష్ నాయుడు దొరస్వామి యాదవ బోడుగు ముని రాజా సుబ్బరామిరెడ్డి చంద్రారెడ్డి శివారెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డిజగదీష్ నాయుడు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని రెడ్డివారి జన్మదిన గురువారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

# వెన్నుపోటుకు రెండేళ్లు పోస్టర్ ఆవిష్కరణ... మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం



ప్రజాభూమి ప్రతినిధి: తొట్టంబేడు

కూటమి ప్రభుత్వం గడచిన రెండేళ్లలో ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా,ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనంపై శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి ఉన్నం వాసుదేవ నాయుడు ఆదేశాల మేరకు తొట్టంబేడు మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం, వైసిపి నాయకుల ఆధ్వర్యంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పోస్టర్ను మండల కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోగిల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ,ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రజలు తీవ్ర నిరాశలో ఉన్నారని అయన విమర్శించారు. గత ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ఇచ్చిన నమ్మశక్యం కాని హామీలు, మాయమాటలు నమ్మి ఓటు వేసినందుకు ప్రజలు ఇప్పుడు మోసపోయామని బాధపడుతున్నారని వారు పేర్కొన్నారు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలును, అందించిన సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తుచేసుకుంటున్నారని తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలా మంది తల్లిదండ్రులు పిల్లల స్కూల్ ఫీజులు కట్టలేక చదువులు ఆపేసి పనులకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు ప్రజలకు చేసిన ఈ 'వెన్నుపోటు' పాలనను నిరసిస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జూన్ 4 నుండి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు చింత రాజేంద్ర, మనీ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, గంగాధరం, ముని రాజారెడ్డి,అల్లెయ్య, గంగయ్య, నాగూర్, తిరుపాల్, వీరయ్య, గిరి, వీరభద్రయ్య, జి సుబ్రహ్మణ్యం ప్రకాష్, ఆనంద్, వినోద్,ఏ. నాగరాజు, సుబ్బరాయులు, రమేష్, ప్రసాద్, హరీష్,కూటమి ప్రభుత్వం వర్గ పోరు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సినిమా టికెట్లు రేట్లు పెంచడం అన్యాయం సిపిఐ నేత నారాయణ




ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

పెద్ది సినిమా ప్రీమియర్ షో మరియు వారం రోజులపాటు అధిక ధరలు టికెట్ల ధరలు పెంచడం బాధాకరమని సిపిఐ జాతీయ నాయకులు నారాయణ వెల్లడించారు. గూడూరు పట్టణంలోని పెద్ది సినిమా విడుదల థియేటర్ వద్ద సిపిఐ జాతీయ నాయకులు నారాయణ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ది సినిమా విడుదల సందర్భంగా ప్రీమియర్ షో మరియు వారం రోజులపాటు అధికారులు అమ్ముకోవచ్చని అనుమతులు ఇవ్వడం బాధాకరమని అన్నారు గతంలో సినిమాలు చూసేందుకు ప్రజలు ఎక్కువగా వచ్చే వారిని అధిక ధరల కారణంగా నేడు పేద మధ్యతరగతి ఎవరూ రావడం లేదని ధరలు ఇలాగే పెంచుకుంటూ పోతే సినీ పరిశ్రమ చాలా ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని తెలిపారు

# ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్‌కు రూ.10 లక్షల విరాళం



ప్రజాభూమి ప్రతినిధి తిరుమల

టీటీడీ ఆధ్వర్యంలో నిరుపేదలకు ప్రాణరక్షక వైద్యసేవలు అందిస్తున్న శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్ట్‌కు తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ శ్రీ కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులు రూ.10 లక్షల విరాళాన్ని అందజేశారు. తమ మనవరాలు చి. కుప్పాల దర్శన పేరుతో అందించిన ఈ విరాళానికి సంబంధించిన డీడీని తిరుమలలోని అడిషనల్ ఈవో కార్యాలయంలో టీటీడీ అడిషనల్ ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి గురువారం సమర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఈవో చి. దర్శనను ఆశీర్వదించి, సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకుని టీటీడీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ఉదారంగా విరాళం అందించిన కుప్పాల గిరిధర్ కుమార్ కుటుంబ సభ్యులను అభినందించారు. టీటీడీ చేపడుతున్న వైద్య, మానవతా సేవలకు భక్తులు, దాతలు అందిస్తున్న సహకారం మరెందరికో ప్రాణదానంగా నిలుస్తోందని ఆయన పేర్కొన్నారు.

# బంగారమ్మ కాలనీలో మౌళిక వసతులు కల్పించండి



ప్రజా భూమి ప్రతినిధి : తొట్టంబేడు

మండలానకి అత్యధిక రెవెన్యూ అందిస్తున్న బంగారమ్మ కాలనీలో మౌళిక వసతులు మెరుగు పరచాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక బంగారమ్మ ఆలయ ఆవరణలో గురువారం బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం సమావేశం జరిగింది. అంగేరి పుల్లయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుల్లయ్య మాట్లాడుతూ కాలనీలో సుమారు వెయ్యి ఇళ్లు, 17 వీధులున్నా ఒక్కటంటే ఒక్క మురుగు కాలువ లేదని వాపోయారు. కాలనీ నుంచి అత్యధిక శాతం పన్నులు వసూళ్లవుతున్నా సీసీ రోడ్లకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాగునీటి సరఫరా అంతంతమాత్రమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. వరవకాలువలు ఆక్రమణకు గురవడంతో వర్షాకాలం ఇళ్ల ముందే మురుగు నీరు నిల్వ ఉంటోందని వాపోయారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి బంగారమ్మ కాలనీలో మౌళిక వసతులు మెరుగుపరచకుంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, సీఐటీయూ నాయకులు గంధం మణి, వెంకటేష్, గురునాథం, బంగారమ్మ కాలనీ అభివృద్ధి సేవా సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూళ్లు వద్దు అంగన్వాడీ కేంద్రాలు ముద్దు సిడిపిఓ మెహబూబి



ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

జూన్ ఒకటో తేదీ నుండి 20వ తేదీ వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఈరోజు గూడూరు ప్రాజెక్టు పరిధిలోని అశోక్ నగర్ సెక్టార్ నందలి నర్సయ్యగుంట అంగన్వాడీ కేంద్రం నందు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ యస్.కె. మహబూబి మాట్లాడుతూ ప్రైవేట్ స్కూల్స్ బదులు అంగన్వాడీ కేంద్రంలో



పిల్లల బంగారు భవిష్యత్తుకు బలమైన పునాది అనే నినాదాన్ని ఇచ్చారు. మూడు సంవత్సరాల నిండిన ప్రతి బిడ్డను అంగన్వాడీ కేంద్రంలో చేర్చాలని పిలుపునిచ్చారు అంగన్వాడి సెంటర్ పిల్లలకు పునాది అని, పునాది బాగుంటే పిల్లలు భవిష్యత్తులో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతారని,అదేవిధంగా పూర్వ ప్రాథమిక విద్యతో పాటు అనుబంధ పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ నిర్వహిస్తారని తల్లులకు అవగాహన కలిగించారు. సూపర్వైజర్ సుజన మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో సురక్షితమైన ప్రేమపూర్వకమైన వాతావరణం ప్రాథమిక విద్యకు బలమైన పునాది సర్వ సమగ్రాభివృద్ధిక జరుగుతుందని ఈ సేవలు ఉచితంగా అందించబడతాయని, కావున మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అంగన్వాడీలో చేర్పించాలని అవగాహన కలిగించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్త బి.సునంద సహాయకురాలు ఓ.శిరీష తల్లులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం జనార్ధనరెడ్డి కాలనీ 1,2 సాధుపేట, నారాయణ కాలేజి, బనిగిసాహెబ్ పేట 1, సత్రపువీథి1,ధూర్జటినగర్ కేంద్రాల్లో నిర్వహించడమైనది.

# అమ్మవారి జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి ఆర్కే రోజా



ప్రజా భూమి ప్రతినిధి నిండ్ర.

నిండ్ర హెడ్‌క్వార్టర్స్‌లో గంగమ్మ జాతర మహోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి ఆర్కే రోజా. నిండ్ర హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా నిర్వహించిన గంగమ్మ జాతర మహోత్సవంలో మాజీ మంత్రి ఆర్కే రోజా పాల్గొన్నారు. రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి మేరీ జయరాం పిలుపు మేరకు జాతరలో పాల్గొన్న రోజా , అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ దీపమ్మ, మాజీ సర్పంచ్ బాబురెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు శ్యామ్లాల్, జిల్లా పార్టీ కార్యదర్శి అనిల్ కుమార్, నాయకులు ఓ.శివ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంగన్వాడి సేవలపై విస్తృత అవగాహన.. చిన్నారుల నమోదుకు పిలుపు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

చిన్నారుల సంపూర్ణ అభివృద్ధి కోసం అంగన్వాడి కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో



మెహబూబి మాట్లాడుతూ, పోషకాహారం మరియు ప్రీ-స్కూల్ విద్య ప్రతి చిన్నారి హక్కు అని పేర్కొన్నారు. ఏసీడీపీవో శారద, సూపర్వైజర్ చెంచు లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయుడు కాలువకట్ట అంగన్వాడి కార్యకర్తలు కనకదుర్గ , భవాని పాల్గొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

# నాయుడుపేట బస్టాండ్‌లో ప్రయాణికులకు సురక్షిత తాగునీరు..

## రూ. 2.5 లక్షలతో 'ఆరో ప్లాంట్' ఏర్పాటుకు రోటరీ క్లబ్ శ్రీకారం!

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ ఆర్థిక సహకారంతో రూ. 2.5 లక్షల చెక్కు అందజేత. సూళ్లూరుపేట ఆర్టీసీ డీఎం కళావతికి చెక్కు అందజేసిన రోటరీ ప్రెసిడెంట్ నాగూరయ్య. తాగునీటి సమస్యపై డీఎం కోరడమే తడవుగా స్పందించిన రోటరీ క్లబ్.. భవిష్యత్తులో మరిన్ని సేవలు. నాయుడుపేట ఆర్టీసీ బస్టాండ్‌కు వచ్చే వేలాది మంది ప్రయాణికుల తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు రోటరీ క్లబ్ నాయుడుపేట ప్రశంసనీయమైన ముందడుగు వేసింది. 'బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ ' వారి ఆర్థిక సహకారంతో.. రోటరీ క్లబ్ ద్వారా బస్టాండ్ ఆవరణలో సరికొత్త ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి గాను రూ. 2.5 లక్షల నిధులను మంజూరు చేశారు. దీనికి సంబంధించిన నగదు చెక్కును సూళ్లూరుపేట



ఆర్టీసీ డిపో మేనేజర్ కళావతి కి, రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య గురువారం అధికారికంగా అందజేశారు. ఈ సందర్భంగా రోటరీ ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ.. గతంలోనూ రోటరీ క్లబ్ తరఫున ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. బస్టాండ్‌లో వేసవి నేపథ్యంలో ప్రయాణికులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను డిపో మేనేజర్ తమ దృష్టికి తీసుకువచ్చిన వెంటనే స్పందించామని తెలిపారు. బెస్ట్ రన్నర్స్ యూఎస్ఏ వారి ఆర్థిక సహాయాన్ని మురకబోసి, ఈరోజు ఆరో ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన చెక్కును పంపిణీ చేయడం జరిగిందన్నారు. నాయుడుపేట, దాని చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం ఉపయోగపడేలా ఎన్నో శాశ్వత సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తోందని, భవిష్యత్తులో ప్రయాణికుల సౌకర్యార్థం మరిన్ని విస్తృత సేవలు అందిస్తామని ఆయన స్పష్టం చేశారు.

రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం:

డిపో మేనేజర్ కళావతి సూళ్లూరుపేట ఆర్టీసీ డీఎం కళావతి మాట్లాడుతూ.. బస్టాండ్‌కు వచ్చే ప్రయాణికులకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందించాలనే తమ అభ్యర్థనపై రోటరీ క్లబ్ తక్షణమే స్పందించి రూ. 2.5 లక్షల భారీ ఆర్థిక సహాయం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలోనూ ఆర్టీసీ ప్రయాణికుల కోసం రోటరీ క్లబ్ ఎన్నో విలువైన సేవలు అందించిందని కొనియాడారు. ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండే రోటరీ క్లబ్ ప్రతినిధులకు ఆర్టీసీ సంస్థ తరఫున ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ సెక్రెటరీ సుబ్రహ్మణ్యం, ప్రెసిడెంట్ ఎలక్ట్ రామమోహన్, మునగాల కృష్ణారావు, హరిబాబు, స్వరాజ్ కుమార్, శంకర్ లాల్, చంద్రశేఖర్, యచ్చా లక్ష్మీనారాయణ, యచ్చా శ్రీనివాసులు, ఆర్టీసీ యూనియన్ నాయకులు జయరాజ్ మరియు డిపో సిబ్బంది పాల్గొన్నారు.

# జలధార...జలహారతితోనే భూగర్భ జలాల పెంపు- ఎంపీడీవో పులి రాంసింగ్

### ఊపందుకున్న జల ధార.... జల హారతి పనులు

### ఫీడర్ ఛానల్ పనులను పరిశీలన.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



జలదార...జలహారతితోనే సాగునీటి కాలువలు, చెరువులు, అభివృద్ధి చెందుతాయని తద్వారా భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుంది, వ్యవసాయానికి సాగునీటిని అందించవచ్చని ఎంపీడీవో పులిరాం సింగ్ అన్నారు. గురువారం మండలంలోని సి రామాపురం సమీపంలో ఫీడర్ ఛానల్ పూడిక తీత పనులను ఎంపీడీవో పులిరాం సింగ్, ఏపీవో సుజాతలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జలధార... జల హారతి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని కోరారు. మండలంలో జలధార...జలహారతి పథకం ద్వారా గుర్తించిన 54 పనులకు ప్రభుత్వం రూ. 1.37 కోట్ల రూపాయలు మంజూరు చేసిందన్నారు. వంద రోజులలో జలధార జల హారతి పనులను పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఏపీవో సుజాత మాట్లాడుతూ జలదార ...జల హారతి పనుల ద్వారా భూగర్భ జలాల నీటిమట్టం పెరుగుతుందన్నారు. జలధార జల హారతి పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. అనంతరం ఫీడర్ ఛానల్ పూడికతీత పనులకు హాజరైన కార్మికుల మస్టర్ను పరిశీలించారు. జలధార....జలహారతి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచండి

ప్రజా భూమి ప్రతినిధి, నగరి



నగరి మండలంలోని మధ్యాహ్నం భోజనం కార్మికుల విస్తృతస్థాయి సమావేశం పథకం మండల నాయకులు వేణి, సూర్యప్రభ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య. పాల్గొని



మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా మధ్యాహ్నం భోజనం పథకం లో స్కూలు పిల్లలకు వంట చేసస్తా పిల్లలు ఆకలి తీరుస్తున్నాము. బిల్లులు వచ్చినా రాకపోయినా నిరంతరం వంట చేసి పెడుతున్నాము. ప్రభుత్వాలు మారుతున్నాయి ప్రతిసారి ఎన్నికల్లో మహిళా కార్మికుల ఆదుకుంటాము మహిళల కోసమే పని చేస్తామని చెప్పానే ఎప్పటికీ స్కూల్లో వంట చేసే కార్మికులకు కనీస వేతనం ఇవ్వడం లేదు. ఇప్పటికీ మూడు వేల రూపాయలకే పని చేస్తున్నాము. ఈరోజు నిత్యవసర సరుకులు రోజురోజుకూ ధరలు పెరుగుతున్నప్పటికీ స్కూల్ పిల్లలకి ఇచ్చేటువంటి మెనూ ఛార్జి పెంచడం లేదు. ఈరోజు మెనూ ప్రకారం స్కూల్ పిల్లలకు వంట చేసి పెట్టాలంటే కనీసం ఎలిమెంటరీ స్కూల్ పిల్లలకు 15 రూపాయలు హైస్కూల్ పిల్లలకి ?20 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈరోజు గ్యాస్ స్కూల్లలో ధరలు పెరుగుతున్నందున గ్యాస్ కొనలేని పరిస్థితిలో ఉన్నాము. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే కార్మికులకు జీతాలు పెంచి గ్రాజువిటీ కూడా అమలు చేయాలని ఏఐటీయుసీగా డిమాండ్ చేస్తున్నాం గ్రాజుయూటీ అన్ని రంగాలకు వర్తింప చేసేటప్పుడు మధ్యాహ్న భోజన కార్మికులకు మాత్రం ఎందుకు వర్తించదు ఎప్పటికైనా ప్రభుత్వం వారి యొక్క కష్టాన్ని గుర్తించి వేతనాలు పెంచి గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అనేక సమస్యల పైన భవిష్యత్తులో పోరాటాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నగిరి డివిజన్ నాయకులు లక్ష్మీ నారాయణ మధ్యాహ్నం భోజనం పథకం మండల అధ్యక్ష కార్యదర్శులు వేణి సూర్యప్రభ గీతా కుప్పమ్మ సరస్వతి సెల్వి జయంతి సరస్వతి మధ్యాహ్నం భోజనం పథకం కార్మికులు పాల్గొన్నారు.

## రాజా అనే వ్యక్తి అదృశ్యం ఆచూకీ తెలిసినచో సమాచారం ఇవ్వగలరు- రైల్వే జి, ఆర్, పి, పోలీసులు విజ్ఞప్తి.

ప్రజా భూమి ప్రతినిధి రేణిగుంట.



ఈరోడ్ రైల్వే స్టేషన్‌లో తిరుపతికి చెందిన రాజా అనే వ్యక్తి అదృశ్యమైనట్లు జి.ఆర్.పి (రైల్వే) పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... రాజా మే నెల 13వ తేదీ తెల్లవారుజామున ఒంటిగంట ప్రాంతం నుండి కనిపించకుండా పోయాడు. ఇతనికి డిమెన్షియా (మరుపు) వ్యాధి ఉందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తి చివరిసారిగా ఈరోడ్ రైల్వే స్టేషన్‌లో ఒక రైలు వెనుక భాగంలో ఉన్న జనరల్ బోగీలోకి ఎక్కుతూ కనిపించాడని రైల్వే పోలీసులు నిర్ధారించారు. ఆయన డార్క్ గ్రే కలర్ ట్రాక్ ప్యాంట్, నేవీ బ్లూ కలర్ టీ షర్ట్ ధరించి ఉన్నాడు. తమిళం, ఇంగ్లీష్, హిందీ, మరాఠీ, మలయాళం భాషలు మాట్లాడగలడు. ఈ అదృశ్యం ఘటనపై జి.ఆర్.పి పోలీసులు 76/2026 నెంబరుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ వ్యక్తి వివరాలు లేదా ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే ఈరోడ్ పోలీస్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్: 9943839758 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని పోలీసులు మరియు ఫ్యామిలీ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎండలో నిలబడి మాడు పగిలిపోతుంది తాత్కాలిక బస్సు షెల్టర్ నిర్మించండి సారు

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.





తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం ఏర్పేడు హెడ్ క్వార్టర్ పరిధిలో తిరుపతి నుంచి వెంకటగిరి కి వెళ్లే మార్గంలో రైల్వే ఫ్లై ఓవర్ పై ఔటర్ రింగ్ రోడ్ నిర్మించడం జరిగింది. ఫ్లై ఓవర్ పనులు ఒక పక్క పూర్తి చేశారు. రెండో వైపు పనులు జరుగుతుండగానే ఏర్పేడు రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి పనులు మొదలుపెట్టారు. ఈ రెండు పనులు ఒకేసారి మొదలు పెట్టడం వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైల్వే గేట్ మూసివేయడం వలన ఫ్లై ఓవర్ బ్రిడ్జి వైపు వాహనాలు నడుపుతున్నారు. కొత్తగా వేసిన ఫ్లై ఓవర్ బ్రిడ్జి దగ్గర ప్రయాణికులు వేచి ఉండాల్సి వస్తుంది. ఇక్కడ కనీసం తాత్కాలికంగా బస్సు షెల్టర్ గాని నిర్మించలేదు. ఇక్కడ వేచి ఉన్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొంతమంది అయితే ఎండ తీవ్రత భరించలేక ఎండలో నిలబడి వడదెబ్బ లాంటివి తగిలి హాస్పిటల్ పాలవుతున్నారు. ఇక్కడ వేచి ఉన్న ప్రయాణికులు చిన్న బిడ్డల సైతం అనారోగ్యానికి గురవుతున్నారు. దయచేసి సంబంధిత అధికారులు ప్రత్యామ్నాయంగా బస్సు షెల్టర్ ను నిర్మించాలని కోరుకుంటున్నారు.

# ప్రజలను వంచించిన బాబు ప్రభుత్వం :- మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.



గడచిన రెండేళ్లలో తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా, ప్రజలను వెన్నుపోటు పొడిచిన వైనంపై మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు... మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి సూచన మేరకు... నాయుడుపేట పట్టణంలోని డా. బీ. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో కలిసి " వెన్నుపోటుకు రెండేళ్లు " నిరసన కార్యక్రమం చేపట్టిన మాజీ సూళ్లూరుపేట శాసనసభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య. మాట్లాడుతూ :- సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చి చంద్రబాబు, అధికారంలోకి వచ్చాక వాటిని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని... వీటిపై కనీస బాధ సైతం లేకుండా... ప్రజలకు మొహం ఎలా చూపాలనే ఆలోచన సైతం చేయకుండా బహిరంగ సభలను నిర్వహిస్తూ... సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ మహానాడులో ప్రకటించుకోవడం ఆయనకే చెల్లిందని విమర్శించారు. ఇప్పటికే మూడు బడ్జెట్లు దాటిపోయారని, మిగిలిన రెండు విడతల్లోనూ వీటిని ఇచ్చే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని విమర్శించారు... మొదట్లో ఒక సిలిండర్ ఇచ్చి, ఆ తరువాత మూడింటికి సంబంధించిన డబ్బులు ఒకేసారి వేస్తామని రకరకాలుగా మాట మార్చారని ఎద్దేవా చేశారు.వైయస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి. 6 నెలలకు ఒకసారి పింఛన్లు మంజూరు చేస్తూ పేదలను ఆదుకునే వారని... అయితే ప్రస్తుతం కొత్త పెన్షన్ ఒక్కటి సైతం మంజూరు చేయకపోగా, ఉన్నవాటిని పీకేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చాక ఏ ముఖ్యమంత్రి అయినా కనీసం 20% హామీలైన నెరవేర్చేందుకు ప్రయత్నం చేస్తారని, అయితే చంద్రబాబు మాత్రం 1% సైతం అమలు చేయకపోవడం సిగ్గుచేటని.... ఎన్నో హామీలను గుప్పించి కొలువుదీరిన టీడీపీ... ఆపై వాటిని విస్మరించింది. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు తమ సమస్యలతో ఆవేదన వ్యక్తం చేస్తున్నా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టించుకోకపోవడం దారుణమని అన్నారు. యూరియా అందుబాటులో లేకపోవడంతో బ్లాక్ మార్కెట్లో కొని పంటలు పండించుకునే దుస్థితి రైతులకు ఏర్పడిందని... మెగా డీఎస్సీ



పేరుతో రకరకాల జీ.ఓ.లను విడుదల చేస్తుండడంతో నిరుద్యోగులు అయోమయానికి గురవుతున్నారని, ముందు ఒక జీవోను విడుదల చేసి తప్పులు చేయడం, వాటిని కప్పిపుచ్చుకునేందుకు మరొకటి జారీ చేస్తూ ప్రభుత్వం నవ్వులపాలవుతోందని ఎద్దేవా చేశారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి. ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సచివాలయ వ్యవస్థ ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేశారని గుర్తు చేశారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించడంతో పంటలను రైతులు సంతోషంగా పండించుకున్నారని... అయితే ప్రస్తుతం ఈ పరిస్థితి ఎక్కడైనా ఉందా అని ప్రశ్నించారు... ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన అబద్ధపు హామీల బాండ్ పేపర్లు, కాగితాలు చలి మంటలు వేసుకోవడానికి తప్ప, దేనికి పనికిరావు అనే విషయం ప్రజలకు అర్థమైందని.... అందుకే " వెన్నుపోటుకు రెండేళ్లు " నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడుపేట మండలాధ్యక్షులు ఒట్టూరు కిశోర్ యాదవ్, మున్సిపాలిటీ మాజీ చైర్ పర్సన్ కటకం దీపిక,ఎంపీపీ ధనలక్ష్మి,ఓజిలి మండల కన్వీనర్ పాదార్తి హరినాథ్ రెడ్డి,కట్ట భవాని శంకర్ రెడ్డి, స్టేట్ కల్చరల్ రింగ్ సెక్రెటరీ కటకం జయరామయ్య,మహిళ నాయకులు ఈద రత్నశ్రీ,నాగిరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు పాలేటి నాగార్జున,షేక్ షబీర్ భాష,కావేరి పాకం అశోక్,భవన్, పేర్నాటి రాహుల్,మెస్ భాస్కర్ రెడ్డి,పేట చంద్రారెడ్డి,మల్లికార్జున్ రెడ్డి,వాకాటి సోమశేఖర్,హరి రెడ్డి,కాటం రెడ్డి విష్ణు రెడ్డి,కొత్రమంగళం తేజ రెడ్డి, సోషల్ మీడియా నారాయణరెడ్డి,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధి సంస్థలకు రూ.150 కోట్లు విడుదల - శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్

### విత్తనాభివృద్ధి సంస్థ ప్రొడక్షన్ పెంచుతాం వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చం నాయుడు

ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్



( టి.యు.సి.సి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జెవి.నరసింహామూర్తి ఆంధ్రప్రదేశ్ లో నేషనల్ సీడ్స్ కార్పొరేషన్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ను 1972 లో వ్యవసాయ రంగాన్ని ప్రైవేటు సాంప్రదాయ విత్తనాలకు బదులుగా సేంద్రీయ వ్యవసాయ పద్ధతి ప్రవేశపెట్టే విధానంలో భాగంగా ఆనాటి రాష్ట్ర ప్రభుత్వం విత్తనాభివృద్ధి నిమిత్తం ముఖ్య కేంద్రాల్లో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వేల టన్నులు విత్తనాలు ఉత్పత్తి చేసే ప్రాసెసింగ్ యూనిట్లు, అధునాతన యంత్ర పరికరాలు వేలాది మంది కార్మికులు, అధికారులు ప్రభుత్వ యంత్రాంగం 2000 సంవత్సరం వరకు విశేష అభివృద్ధి జరిగినట్లు తెలిపారు. ప్రైవేటు విత్తన కంపెనీలు, హైబ్రిడ్ వంగడాలు వ్యవసాయ రంగంలోకి రావడంతో, ప్రభుత్వాలు తగిన శ్రద్ధ తీసుకోపోవటంతో ఏపీ సీడ్స్ కార్పొరేషన్ లో పనిచేసే హమాలీలు, విత్తన శుద్ధి చేసే మహిళా కార్మికులు కనీసం నెలకు 1500 రూపాయల లభించేది లేదని ఆవేద వ్యక్తం చేసేవారు. ఈ సమస్యపై ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందన కరువైంది, టి,యు,సి,సి రాష్ట్ర బృందం టియుసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె,,వి, నరసింహమూర్తి, టి.యు.సి.సి రాష్ట్ర ఉపాధ్యక్షులు యు, నాగేశ్వరరావు టి.యు సి.సి రాష్ట్ర కార్యదర్శి దొడ్ల గౌరీ, శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ టి యు సి సి అధ్యక్షులు ఎన్ ఈశ్వర్ రెడ్డి పి మునయ్య వరలక్ష్మి కార్పొరేషన్ శ్రీకాళహస్తి హమాలీ యూనియన్ నాయకులు తో కూడిన బృందం వ్యవసాయ శాఖ మాత్యులు కింజరపు అచ్చం నాయుడుని, కార్పొరేషన్ అధికారులను, కార్మిక శాఖ అధికారులను, ప్రజా ప్రతినిధులను, రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిలను పలు దఫాలు కలిసి ఏపీ సీడ్స్ కార్పొరేషన్ సంస్థను నడిపించే విధంగా కార్పొరేషన్ సమస్యలను కార్మికుల సమస్యలను వివరించటంతో రాష్ట్ర ప్రభుత్వం స్పందించి150 కోట్ల రూపాయలు ఏపీ సీడ్స్ కార్పొరేషన్ అభివృద్ధికి, సంస్థలకు సంస్థలకు నిధులు మంజూరు చేశారు శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ కు ప్రొడక్షన్ పెంచుతామని మంత్రి అచ్చం నాయుడు ప్రకటించడం పై హర్ష వ్యక్తం చేశారు. అలాగే కార్మికులు జీవనోపాధి మెరుగుపరిచే విధంగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. టి.యు.సి.సి రాష్ట్ర కమిటీ తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. నిధులు కేటాయించడం పట్ల స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి టి.యు.సి.సి సెంట్రల్ కమిటీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాలేటి రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు

# మధ్యాహ్న భోజన పథకంలో రుచికరమైన పౌష్టికాహారాన్ని అందిద్దాం- ఎంపీడీవో పులిరామ్ సింగ్

### మధ్యాహ్న భోజన పథకం వంటకాల తయారీ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం



ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలని ఎంపీడీవో పులిరాం సింగ్ కోరారు. గురువారం మండలంలోని మిట్టూరు చేకూరు నాగమ నాయుడు ఎర్రమల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక కార్మికులకు రుచికరమైన వంటల తయారీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుచికరమైన వంటల తయారీకి ప్రత్యేక అనుభవంతో కూడిన అవగాహన ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కుక్ కమ్ హెల్పర్స్‌కు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత, బలవర్ధకమైన ఆహార పదార్థాల వినియోగం మరియు వాటి ద్వారా లభించే ఆరోగ్య ప్రయోజనాలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా వంటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మధ్యాహ్నం భోజన కార్మికులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని మధ్యాహ్న భోజన పథకం మెనూ ప్రకారం వివిధ రకాల పోషకాహార వంటకాలను తయారుచేసి ప్రదర్శించారు. వీటిలో వెజిటబుల్ బిర్యానీ, పులిహోర, బెల్లం పొంగలి, కోడిగుడ్డు పులుసు మరియు వివిధ రకాల చట్నీలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అదేవిధంగా ఫోర్టిఫైడ్ బియ్యం, ఫోర్టిఫైడ్ ధాన్యాలు, ఫోర్టిఫైడ్ నూనె, ఫోర్టిఫైడ్ పాలు వంటి బలవర్ధకమైన ఆహార పదార్థాల గురించి వివరించడమైనది. అదేవిధంగా ప్యాకెట్లపై ఉండే "ఒరఫ్" లోగో ద్వారా ఫోర్టిఫైడ్ ఆహారాలను ఎలా గుర్తించాలో, వాటిని సరైన పద్ధతిలో వండడం ద్వారా పోషక విలువలు కోల్పోకుండా ఎలా వినియోగించాలో వివరించారు. శిక్షణలో భాగంగా ఫోర్టిఫికేషన్ ద్వారా అందే సూక్ష్మ పోషకాల ప్రాధాన్యతను కూడా వివరించారు. విటమిన్-ఎ కంటి ఆరోగ్యానికి, ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ రక్తహీనత నివారణకు, అయోడిన్ థైరాయిడ్ సంబంధిత సమస్యల నివారణకు, విటమిన్-డి ఎముకల బలానికి మరియు



శరీర ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని తెలియజేశారు. వంటల పోటీలో తయారుచేసిన వివిధ రకాల పోషకాహార వంటకాలను అందరూ కలిసి భోజనం చేసారు. ఈ సందర్భంగా పోషకాహారంతో కూడిన వంటకాల రుచి,నాణ్యత మరియు పోషక విలువలపై చర్చించడమైనది..ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వి మార్కండేయ నాయుడు, జయ వేలు, టాటా ట్రస్ట్ ప్రోగ్రామింగ్ అసోసియేట్స్ లక్ష్మీదేవి, రామకృష్ణ, ఎండిఎం కోఆర్డినేటర్లు ఏ దామోదర్ రెడ్డి, ప్రియాంక, సీఆర్పీలు,పాఠశాల సిబ్బంది, మధ్యాహ్న భోజనం పథకం కార్మికులు పాల్గొన్నారు.

## తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ గ్రీనరీ - బ్యూటిఫికేషన్ చైర్ పర్సన్ సుగుణమ్మ

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి.



తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా।। డాలర్స్ దివాకర్ రెడ్డి ని, ఆంధ్రప్రదేశ్ గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ చైర్ పర్సన్ మన్నూరు సుగుణమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుపతితో పాటు తుడా పరిధిలోని ప్రాంతాలను మరింత ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దే అంశాలపై ఈ సందర్భంగా వారు ప్రధానంగా చర్చించారు. నగరంలో పచ్చదనం పెంపొందించడం, పార్కులు, ప్రధాన కూడళ్ల సుందరీకరణ పనులను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే దానిపై ఇరువురు తమ అభిప్రాయాలను పంచుకున్నారు. భవిష్యత్తులో తుడా మరియు ఏపీ గ్రీనరీ బ్యూటిఫికేషన్ విభాగాలు సమన్వయంతో పనిచేసి, తిరుపతిని పర్యావరణహితమైన, సుందరమైన నగరంగా అభివృద్ధి చేయాలని వారు ఆకాంక్షించారు.

# సాంఘిక సంక్షేమ వసతి గృహ అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజా భూమి ప్రతినిధి చిత్తూరు.

సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చే విధంగా వసతి సంక్షేమ అధికారులు కృషి చేయాలి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. చిత్తూరు,సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో చదివే పదవ తరగతి విద్యార్థులు మంచి ఫలితాలు వచ్చే విధంగా వసతి సంక్షేమ అధికారులు కృషి చేయాలి అనిజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో ఎస్ఎస్సి ఫలితాలు మరియు వసతి గృహాల నిర్వహణపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ఎస్.కె రబ్బానీ తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ భవిష్యత్తులో సాంఘిక సంక్షేమ వసతి గృహాలపై ప్రత్యేక అధికారుల ద్వారా మరింత విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. వసతి గృహాల నిర్వహణ మరియు విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు పరిశుభ్రత, మౌలిక వసతులు, వార్డెన్/హాస్టల్ సంక్షేమ అధికారుల పనితీరు, స్టడీ అవర్స్ నిర్వహణ, యోగా, క్రమశిక్షణ, విద్యా సంబంధిత అంశాలు, అలాగే మద్యం మరియు మత్తు పదార్థాల వినియోగ నియంత్రణ వంటి ప్రమాణాల ఆధారంగా వసతి గృహాలను ఏ , బి సి మరియు డి కేటగిరీలుగా వర్గీకరించనున్నట్లు సూచించారు. ఈ వర్గీకరణ విధానాన్ని ప్రస్తుత విద్యా సంవత్సరమైన 2026–27కు సంబంధించి జూన్, 2026 నెల నుండి అమలులోకి తీసుకువచ్చి, ఆయా వసతి గృహాల పనితీరును నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన పరిపాలనా చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు. అలాగే మూడు నెలల అనంతరం మరోసారి సమీక్ష సమావేశం నిర్వహించి, అప్పటికీ పనితీరులో ఆశించిన మేరకు మెరుగుదల కనిపించని లేదా తనిఖీలలో తిరిగి లోపాలు గుర్తించబడిన వసతి గృహాల సంక్షేమ అధికారులపై కఠినమైన క్రమశిక్షణా చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ వసతి గృహాల సంక్షేమ అధికారులు విద్యార్థుల విద్యా ఫలితాల మెరుగుదల, క్రమశిక్షణ, పరిశుభ్రత, భద్రత మరియు సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించి వసతి గృహాలను ఆదర్శవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. చిత్తూరు జిల్లాలోని సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న 49 సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తూ విద్యనభ్యసించిన విద్యార్థుల రాజ పబ్లిక్ పరీక్షలు--2026 మంచి ఫలితాలు వచ్చాయి.జిల్లా సగటు ఉత్తీర్ణత శాతం కంటే తక్కువ ఫలితాలు సాధించిన 15 వసతి గృహాల హాస్టల్ సంక్షేమ అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

# కోట మండల ఎంపీపీ అధ్యక్ష పీఠం టిడిపి కైవసం -చక్రం తిప్పిన గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

వైయస్ఆర్‌సీపీ నేతల వ్యూహాలను గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పటాపంచలు చేశారు. గురువారం కోట మండల పరిషత్ అధ్యక్ష బల నిరూపణ ఎన్నికల్లో తెలుగుదేశం ఎం పి టి సి అభ్యర్థులు సత్తా చాటారు. ఏకగ్రీవంగా కోట మండల పరిషత్‌లను సొంతం చేసుకున్నారు. 5 నెలలు క్రితం కోట మండల పరిషత్ అధ్యక్షురాలు దాసరి అంజమ్మ అకాలమరణంతో ఏర్పడిన కోట మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక ఇటీవల వైసీపీకీ ఎంపిటిసి సంఖ్య బలం ఉండటంతో తాత్కాలిక ఎంపి పిగా వేమారెడ్డి సౌజన్య రెడ్డి ని ఎన్నుకోవడం జరిగింది. అయితే ఉన్నత అధికారులు ఎం పి పి పదవికీ బలనిరూపణ చేసుకోవాలని అందుకు ఎన్నిక చేపట్టాలని నోటిఫికేషన్ ను ఎన్నికల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం కోట మండలంలో ఎంపిటిసి సంఖ్య 16 ఉండటంతో ఊనుగుంట పాళెం, కేశవరం ఎంపిటిసి సభ్యులు మృతి చెందారు. దింతో మొత్తం ఎంపిటిసిల సంఖ్య 14 కు చేరుకొంది. ఇందులో టీడీపీ కీ కోట బిట్ 1,2,3 , కొత్తపాళెం, సిద్దవరం, వంజీవాక, తిన్నెలపూడి మొత్తం సంఖ్య 7 కు చేరుకొంది.అదేవిధంగా వైసీపీ కీ కొక్కుపాడు, కొత్తపట్నం, చెందోడు, గూడలి బిట్ 1,2 చిట్టేడు, వెంకన్న పాళెం మొత్తంసంఖ్య 7ఎంపిటిసిలకు చేరుకొంది. దింతో వైసీపీ, టీడీపీ మధ్య కీ మండల పరిషత్ అధ్యక్ష ఎన్నిక తీవ్ర ఉద్రిక్తతలకు దారితీస్తుందని అందరూ భావించారు. దింతో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత చర్యలుచేపట్టారు.



## కోటలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెప

నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం కోట మండలం ఎంపీపీ బల నిరూపణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. ఎంపీపీ స్థానాన్ని కైవసం చేసుకుంది. మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎంబేటీ శశి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఇలాకలో నాటకీయ పరిణామాల మధ్య ఎంపీపీ స్థానాన్ని టీడీపీ దక్కించుకుంది. వైసీపీ నేతల వ్యూహాలు , ప్రలోభాలకు టీడీపీ ముందు పనిచేయలేదు. టీడీపీ చెందిన 7 మంది ఎంపీటీసీ సభ్యులతో పూర్తి మెజార్టీతో ఏకగ్రీవంగా ఎంబేటీ శశి ఎన్నికయ్యారు.

## కోటలో చక్రం తిప్పిన ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్

కోట ఎంపీపీ బల నిరూపణఎన్నికలో టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ చక్రం తిప్పారు. వంజీవాక ఎంపీటీసీ ఎంబేటీ శశి ఎంపీపీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికను దగ్గరుండి గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ పర్యవేక్షించారు. వైయస్ఆర్‌సీపీ వ్యూహం ను సమర్థంగా టీడీపీ తిప్పికొట్టింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇక నీ ఆటలు సాగవు జగన్ రెడ్డి అంటూ ఈ ఎన్నిక ద్వారా హెచ్చరించారు.



## ఎంపిపి బలనిరూపణలో నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వ్యూహం అద్భుతం – ఎమ్మెల్యే ప్రశంసలు

కోట మండల పరిషత్ అధ్యక్షపదవి టీడీపీ వశం కావడంలో మాజీ కోటమండల పరిషత్ అధ్యక్షులు నల్లపరెడ్డి వినోద్ కుమార్ రెడ్డి వ్యూహాత్మకంగా వ్యవహరించారు. నిజానికిగత స్థానిక సంస్థ ఎన్నికల్లో కోట మండలంలో 16 ఎంపిటిసి లకు టీడీపీ కేవలం 3 ఎంపిటిసీ లు గెలుపొందింది. 13 ఎంపిటిసీలు వైసీపి గెలుపొందింది. దింతో ఎంపిపి రిజర్వేషన్ ఎస్సి మహిళకావడంతో ఊనుగుంటపాళెంఎంపిటిసి సభ్యురాలు దాసరి అంజమ్మ ను ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## కోటలో వైసీపీ కి షాక్

కోట ఎంపీపీ ఎన్నికలో వైసీపీ కి ఎదురుదెబ్బ తగిలింది. కోట ఎంపీపీ స్థానం ఎస్సి మహిళకు రిజర్వ్ కావడంతో వైసీపీకి మహిళా ఎంపీటీసీల మద్దతు దొరకలేదు. కోటలో మొత్తం 14ఎంపీటీసీ స్థానాలు ఉండగా.. వైయస్ఆర్‌సీపీకి–5, టీడీపీకి–7 స్థానాలు ఉన్నాయి. రెండు స్థానాలు ఖాళీ అయ్యాయి . ఈ నేపథ్యంలో ప్రలోభాలతో నలుగురు ఎంపీటీసీలను టీడీపీ పార్టీలో చేర్చుకుంది. మరోవైపు.. టీడీపీలో చేరడం ఇష్టంలేక కొక్కుపాడు ఎంపీటీసీ ఎంబేటీ హిమ బిందు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. గురువారం జరిగిన కోట ఎంపీపీబల నిరూపణ ఎన్నిక జరగ్గా.. కేవలం 5 మందివైసీపీ ఎంపీటీసీలు హాజరయ్యారు. మహిళా ఎంపీటీసీల నుంచి నామినేషన్ రాకపోవడంతో కోట ఎంపీపి గా ఎంబేటీ శశి ఎన్నిక అయ్యారు.కోట ఎంపీపీ ఎన్నికలను వైయస్ఆర్‌సీపీ బహిష్కరించింది.

## రంగంలోకీ టీడీపీ, వైసీపీ అధి నాయుకులు

కోట ఎంపిపి బలనిరూపణ కోసం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం కుమార్ రంగంలోకీ దిగారు. అయన పిలుపుతో గూడూరు నియోజకవర్గం లోని 5 మండలాలకు చెందిన టీడీపీ క్యాడర్ 5 కు చేరుకొని అక్కడ నుండి భారీ కన్వాయి తో కోట కు చేరుకున్నారు. వైసీపీ నుండి నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డి, తిరుపతి ఎంపీ గురుమూర్తి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, గూడూరు నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి, ఎమ్మెల్సీ మేరీగామురళీధర్ కోట కు విచ్చేసి విలేకరుల సమావేశం నిర్వహించి ఎంపీపి ఎన్నిక రాజ్యాంగ విరుద్ధం అంటూ అగ్రహం వ్యక్తం చేశారు.

## ఇది ప్రజా విజయం : ఎమ్మెల్యే పాశిం

రాజ్యాంగం ప్రకారం ఎం పి టి సీ లు ఎవ్వరికి మద్దతుగా నిలిస్తే వారే ఎంపిపి అవుతారు. వైసీపీ తరుపున ఎంపిపి అభ్యర్థి లేకుండ బల నిరూపణకు రావడం 5 మంది ఎంపిటిసి లను తీసుకోని వచ్చి ఎంపిపి పదవి కోరడం వైసీపీ అవివేకం అన్నారు. ఇది ప్రజా విజయం రాబోయే స్థానిక ఎన్నికల్లో టీడీపీ అన్నీ ఎన్నికలస్థానాలు కైవసం చేసుకోవడం తథ్యం అన్నారు. నూతన ఎంపిపి ఎంబేటీ శశికు అభినందనలు తెలిపారు. అదేవిధంగా ఈ ఎన్నికలు కోసం కష్టపడినా టీడీపీ నాయుకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బాణా సంచాకాల్చి టీడీపీనాయుకులు సంబరాలు జరిపారు.

# చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు

## - శ్రీకాళహస్తి మండల వైస్సార్సీపీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి - వాంపల్లి లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నిరసన

ప్రజాభూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్



నారా చంద్రబాబు నాయుడు వెన్నుపోటుకు రెండేళ్లు పూర్తి అయిందని శ్రీకాళహస్తి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనల మేరకు గురువారం శ్రీకాళహస్తి మండలంలోని వాంపల్లి గ్రామంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'వెన్నుపోటు దినం' పేరుతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి మండలం వాంపల్లి గ్రామంలో నిరసన తెలుపుతున్నామని తెలిపారు. "దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం పోవాలి, నిజమైన ప్రజాస్వామ్య ప్రభుత్వం రావాలి" అని నేతలు ఆకాంక్షించారు. నిరుద్యోగ భృతి, 20 లక్షల మందికి ఉద్యోగాలు లేదా నెలకు 3,000 ఇస్తామని హామీ ఇచ్చారని రెండేళ్లుగా ఇవ్వలేదని ఒక్కొక్క నిరుద్యోగికి రూ.72,000 బకాయి ఉందని వివరించారు. మహిళలకు ఆర్థిక సాయం 18–45 ఏళ్ల అర్హులైన మహిళలకు నెలకు రూ.1,500 చొప్పున రెండేళ్లకు రూ.36,000 బకాయి ఉందని, వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉచిత గ్యాస్ 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తామని చెప్పి ఒకటే ఇచ్చారని విమర్శించారు. రైతు భరోసా రైతుకు రూ. 20,000 ఇస్తామని చెప్పారని, రెండేళ్లకు 40,000 బకాయి ఉందని పేర్కొన్నారు. వరి, మామిడి, వేరుశెనగ మొక్కజొన్న, పత్తి, ఉల్లి తదితర పంటలకు గిట్టుబాటు ధర లేదని వాపోయారు. ఉచిత బస్సు 16 సర్వీసులకు గాను కేవలం 5 సర్వీసులకే మహిళలకు ఉచితం అమలు చేస్తున్నారని తెలిపారు. పెన్షన్ రూ. 4,000 పెన్షన్ ఇస్తూనే 6.20 లక్షల మంది లబ్ధిదారులకు కోత విధించారని ఆరోపించారు. చె లక్షలాది క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి వేల కోట్లు సమపార్జన చేస్తున్నారని విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ లేక విద్యార్థుల చదువులు ఆగిపోయాయని, రైతులు, మహిళలు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు.

# పెను ప్రమాదంగా మారిన శ్రీకాళహస్తి -పాపా నాయుడుపేట రోడ్డు

## ముసులిపేడు వద్ద ప్రమాదకర మలుపు: చెట్ల గుంపులతో ప్రమాదాలకు ఆస్కారం.



ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

శ్రీకాళహస్తి నుంచి పాపా నాయుడుపేట వెళ్లే ప్రధాన రహదారిలో మునలిపేడు గ్రామ సమీపంలో ఉన్న వంకర మలుపు వాహనదారులకు ప్రాణాంతకంగా మారుతోంది.

ప్రధాన సమస్యలు: దృశ్య అవరోధం: మలుపుకు ఇరువైపులా దట్టంగా పెరిగిన చెట్లు ఉండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించడం లేదు. హెచ్చరిక బోర్డులు లేవు: ప్రమాదకర మలుపు అని సూచించే రిఫ్లెక్టర్లు, స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు కొరవడ్డాయి. రాత్రి ప్రయాణం రిస్క్: లైటింగ్ సౌకర్యం లేకపోవడంతో రాత్రి వేళల్లో ఈ మలుపు మరింత ప్రమాదకరంగా మారుతోందని స్థానికులు వాపోతున్నారు. స్థానికుల సమాచారం మేరకు, ఈ మార్గంలో నిత్యం పాఠశాల బస్సులు, ఆర్టీసీ బస్సులు, లారీలు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు, ప్రధానంగా మంగళవారం అయితే ఈ మార్గంలో కొలువైన మూలకంఠగానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తుంటారు ఇందులో ప్రత్యేక వాహనదారులు మద్యం సేవించి ఈ గుడికి రావాలనే ఆనవాళ్లు ఉన్నాయి అలాంటి సమయంలో మందు బాబులకు ఈ మలుపు యమభాసంల ఎదురవుతుంది. ఇప్పటికే చిన్న చిన్న ప్రమాదాలు జరిగాయని, పెద్ద ప్రమాదం జరగకముందే అధికారులు స్పందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

చేపట్టాల్సిన చర్యలు: మలుపు వద్ద దృశ్యాన్ని అడ్డుకుంటున్న చెట్ల కొమ్మలను తొలగించాలి. ఇరువైపులా రిఫ్లెక్టర్లు, 'ప్రమాదకర మలుపు' బోర్డులు ఏర్పాటు చేయాలి. స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ వేయాలి. రాత్రి వేళల్లో వెలుతురు కోసం సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలి. ఆర్ అండ్ బి అధికారులు, పోలీస్ శాఖ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు, స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి -ఎస్.బీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ

ప్రజాభూమి ప్రతినిధి: చిత్తూరు



చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి, ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఎం.ఈ.పీ.ఎం.ఏ పీడీ నాగేశ్వరరావు , ఆర్.పీ సభ్యుల సమన్వయంతో మాదక ద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సుమారు 200 మంది సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ సూర్యనారాయణ పాల్గొని మాదక ద్రవ్యాల వల్ల వ్యక్తులు, కుటుంబాలు మరియు సమాజంపై కలిగే దుష్పరిణామాల గురించి విపులంగా వివరించారు. ప్రస్తుతం యువతను లక్ష్యంగా చేసుకుని వివిధ రకాల మత్తు పదార్థాలను ప్రలోభాలకు గురిచేసి వినియోగించేలా చేస్తున్నారని, అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల వినియోగం వ్యక్తి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీయడమే కాకుండా విద్య, ఉపాధి మరియు కుటుంబ జీవితంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఒకసారి మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తి జీవితంలో అనేక సమస్యలను ఎదుర్కొంటారని, నేరాల వైపు మళ్లే అవకాశాలు కూడా పెరుగుతాయని పేర్కొన్నారు. యువత తమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని మాదక ద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలో ఏవైనా మార్పులు గమనిస్తే వెంటనే స్పందించాలని సూచించారు. విద్యార్థులు, యువకులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి క్రీడలు, విద్య మరియు సృజనాత్మక కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. సమాజంలో ఎవరైనా మాదక ద్రవ్యాలను విక్రయిస్తున్నా, నిల్వ ఉంచుతున్నా లేదా వినియోగిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియజేయాలని కోరారు. ప్రజల సహకారంతోనే మాదక ద్రవ్యాల నిర్మూలన సాధ్యమవుతుందని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం చిత్తూరు జిల్లా పోలీసులు నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రతి పౌరుడు ఈ ఉద్యమంలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఈపీఎంఏ ప్రతినిధులు, ఆర్‌పీ సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులతో కలిసి జన్మదిన వేడుకలు జరుపుకున్న రెడ్డి వారి గురువారెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి.

గురువారం శ్రీకాళహస్తిలోని గ్రేడ్ వన్ గ్రంథాలయం నందు ఉమ్మడి చిత్తూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డి జన్మదిన సందర్భంగా విద్యార్థి విద్యార్థుల తో కలిసి గ్రంథాలయ ఉద్యోగులు రీడర్స్ రిటైర్డ్ ఉపాధ్యాయుల సమక్షంలో కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థినీ విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేసిన చైర్మన్ రెడ్డి వారి గురువా రెడ్డి జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి గ్రంథాలయ ఉద్యోగులు ఉపాధ్యాయులు రెడ్డివారి గురవారెడ్డి ని శాలవాలతోతో సత్కరించి పుష్పగుచ్చం మెమొంటో అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు లావణ్య హరికృష్ణ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు తీగల వెంకటయ్య రిటైర్డ్ ఉద్యోగులు షణ్ముగం మునిసుబ్బారెడ్డి యుగంధర్ మంజునాథ్ రేవతి తదితరులతో పాటు పెద్ద ఎత్తున విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అంతకుముందు గ్రంథాలయానికి విచ్చేసిన చైర్మన్ రెడ్డి వారి గురువారెడ్డికి విద్యార్థినీ విద్యార్థులు పూలు చల్లుతూ పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనంతో చోరీలకు పాల్పడిన సాఫ్ట్‌వేర్ అరెస్ట్..



ప్రజా భూమి ప్రతినిధిరేణిగుంట.

రూ.4.40 లక్షల విలువైన బంగారం స్వాధీనం. ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనానికి గురై రైళ్లలో, రైల్వే స్టేషన్‌లలో చోరీలకు పాల్పడుతున్న ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని రేణిగుంట రైల్వే పోలీసులు గురువారం అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి రూ.4.40 లక్షల విలువైన 36 గ్రాముల బంగారం, ల్యాప్‌టాప్, డిజిటల్ కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. తిరుపతి జిల్లా జిఆర్పి డీఎస్పీ ప్రమోద్ ఆదేశాల మేరకు, జిఆర్పి సిఐ యతీంద్ర ఆధ్వర్యంలో ఎస్సై మధుసూదన్ రావు ప్రత్యేక బృందాలు గాలింపు చేపట్టగా గురువారం రేణిగుంట రైల్వే స్టేషన్‌లో నిందితుడిని పట్టుకున్నారు. అరెస్టైన రమేష్ రెడ్డి (33) అనంతపురం జిల్లా తాడిపత్రికి చెందినవాడు. ఇంజినీరింగ్ పూర్తి చేసి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేస్తు ఆన్‌లైన్ బెట్టింగ్‌లలో నష్టపోయి అప్పుల పాలవడంతో చోరీల బాట పట్టినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిపై గుంతకల్ రైల్వే పోలీసు స్టేషన్‌లో ఎనిమిది, గుత్తి రైల్వే పోలీసు స్టేషన్‌లో ఒక కేసు నమోదై ఉన్నట్లు పోలీసులు తెలిపారు. రేణిగుంటలో నమోదైన,ఐదు చోరీ కేసులకు సంబంధించిన బంగారాన్ని అతని వద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు. కేసును ఛేదించిన యతీంద్ర,మధుసూదన్ రావు, పోలీసు సిబ్బంది గురుమూర్తి, ఏలుమలై, అంజిబాబు, రేవంత్‌తో పాటు సహకరించిన చెన్నై, రేణిగుంట రక్షణ దళ సిబ్బందిని జిల్లా రైల్వే పోలీసు అధికారి ప్రమోద్ అభినందించారు.రైళ్లలో ప్రయాణించే సమయంలో విలువైన వస్తువులను జాగ్రత్తగా కాపాడుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే రైల్వే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# పూడి మునికృష్ణారెడ్డి. అంత్యక్రియల్లో పాల్గొన్న తుడా చైర్మన్ డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి రూరల్.



తిరుపతి రూరల్ గొల్లపల్లికి చెందిన మురళి రెడ్డి. తండ్రి పూడి మునికృష్ణారెడ్డి. గురువారం ఆకస్మికంగా స్వర్గస్తులవడం పట్ల తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గొల్లపల్లి స్మశాన వాటికలో జరిగిన మునికృష్ణారెడ్డి. దహనక్రియల కార్యక్రమంలో డా॥ డాలర్స్ దివాకర్ రెడ్డి. పాల్గొని,మునికృష్ణారెడ్డి. భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుమారుడు మురళి ని, ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. మునికృష్ణారెడ్డి పవిత్ర ఆత్మకు ప్రశాంతత చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

# శివయ్య సేవలో ఎలక్షన్ కమిషనర్ సంజయ్ కుమార్




ప్రజాభూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్

దక్షిణ కాశీగా పేరుగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వాయు లింగేశ్వర స్వామి వారి దేవస్థానముకు సంజయ్ కుమార్, జాయింట్ సెక్రెటరీ, ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా, న్యూ ఢిల్లీ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేసి యున్నారు. ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పగడాల మురళి, అధికారులు క వారిని సాదరంగా ఆహ్వానించి వారికి అంతరాలయ దర్శనము, వేద ఆశీర్వచనం ఏర్పాటు చేయడమైనది. సదరు కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పగడాల మురళి, ఆలయ ఏ ఈ ఓ విద్యాసాగర్ రెడ్డి, శ్రీకాళహస్తి తాసిల్దార్ సుబ్రమణ్యం, లైసన్ ఆఫీసర్ రంజిత్, ప్రోటోకాల్ ఏ ఈ ఓ మోహన్, ఏపీపీఆర్ఓ రవి, శ్రీనివాసులు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం-బొజ్జల బృందమ్మ

ప్రజాభూమి ప్రతినిధి:శ్రీకాళహస్తి టౌన్



శ్రీకాళహస్తి పట్టణంలోని బాధితుల ఇండ్ల వద్దకే వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధిని బొజ్జల బృందమ్మ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా బృందమ్మ మాట్లాడుతూ పట్టణంలో కొంతమంది అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సహాయం చేయవలసి నదిగా స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరడం జరిగినది. ముఖ్యమంత్రి వారి విన్నపాన్ని గుర్తించి ముఖ్యమంత్రి సహాయ నిధిని విడుదల చేయడం ఆ సహాయ నిధిని వారి ఇండ్ల వద్దకే వెళ్లి అందించి వారి యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగినదని తెలియజేశారు. రాష్ట్రంలో ఎన్నో ఇబ్బందులు ఉన్న ముఖ్యమంత్రి పేదవారికి ఈ రూపంలో సహాయం చేయడం చాలా సంతోషకరమని ఈరోజు పట్టణంలోని 1,5,20,17 వార్డులలో దాదాపు 3 లక్షల 30 వేల రూపాయల బాధితులకు ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. అలాగే మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ సంవత్సర కాలంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు 332 మంది బాధితులకు 3,49,30,126/- అందించామని అలాగే మహిళలకు ఎన్నో మంచి కార్యక్రమాలు ముఖ్యమంత్రి చేస్తున్నాడని ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ క్లస్టర్ ఇన్చార్జులు కంటా రమేష్, గాదిపాకల గోపీనాథ్, రేణుకమ్మ కాసరం రమేష్,గుర్రపు శెట్టి, ఢిల్లీ బాబు, సుబ్రహ్మణ్యం, రాకేష్, కోబాకు లక్ష్మణ్, రామకృష్ణ, వెంకయ్య సుమతమ్మ ,మీర్జా ,బాబు రెడ్డి , సాజిద్, భాస్కర్ గౌడ్ ఆనంద్, గోపి, మిల్లు బాబు అనితమ్మ, అనూష, చంద్ర ,మనోజ్, బాబు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాదంలో మచిలీపట్నం మహిళా బార్ అసోసియేషన్ రూమ్

**కూలిన స్లాబ్.. తప్పిన పెద్ద ప్రాణాపాయం**

**ఆర్ అండ్ బి అధికారులు మీరు ఎక్కడ??? నిద్ర నటిస్తున్నారా?**

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం జిల్లా కోర్టు ప్రాంగణంలో గురువారం ఉదయం ఘోర ప్రమాదం తప్పింది. మహిళా న్యాయవాదులకు కేటాయించిన బార్ అసోసియేషన్ గది స్లాబ్ ఒక్కసారిగా కుప్పకూలింది. వేసవి సెలవులు కావడం, ప్రమాద సమయంలో అక్కడ మహిళా న్యాయవాదులు ఎవరూ లేకపోవడంతో ఒక పెద్ద ప్రాణనష్టం తప్పింది. అయితే, గదిలోని ఫర్నిచర్ మొత్తం పూర్తిగా ధ్వంసమైంది.నిర్లక్ష్యపు నిద్రలో ఆర్ అండ్ బి (R&B) శాఖఈ ప్రమాదంపై మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 35 సంవత్సరాల క్రితం, అప్పటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు బూరగడ్డ నిరంజన్ రావు హయాంలో ఈ బిల్డింగ్ నిర్మించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు కనీస మరమ్మత్తులు కూడా చేయకుండా అధికారులు కాలయాపన చేశారని మండిపడ్డారు.ప్రతి సంవత్సరం బిల్డింగ్ ఫిట్‌నెస్‌ను పర్యవేక్షించి, రిపేర్లు చేయాల్సిన ఆర్ అండ్ బి అధికారులు పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ రోజు స్లాబ్ కూలింది. ఒకవేళ కోర్టు పనిదినాల్లో ఈ ప్రమాదం జరిగి, లాయర్లు అక్కడ ఉండి ఉంటే.. పోయిన ప్రాణాలకు ఎవరు బాధ్యత వహించేవారు? లంకిశెట్టి బాలాజీ, మాజీ అధ్యక్షులు, బార్ అసోసియేషన్హామీలకే పరిమితమా?పురాతనమైన మచిలీపట్నం బార్ అసోసియేషన్ బిల్డింగ్ అభివృద్ధి కోసం మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు (MP) వల్లభనేని బాలశౌరి ప్రత్యేక నిధులు కేటాయించి, నూతన నిర్మాణం చేపడతామని గతంలో హామీ ఇచ్చారు. ఆ హామీలు కార్యరూపం దాల్చకముందే ఈరోజు ఇంత పెద్ద ప్రమాదం జరగడం గమనార్హం.న్యాయవాదుల డిమాండ్ ఇదే:ప్రమాద స్థలాన్ని పరిశీలించిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, ప్రధాన కార్యదర్శి సర్వాళ్ళ అంతి కుమారి ఉన్నతాధికారులను తక్షణమే స్పందించాలని కోరారు. చుట్టూ ఉన్న లాయర్ల రక్షణను దృష్టిలో ఉంచుకుని కింది డిమాండ్లను లేవనెత్తారుతక్షణ నిధుల విడుదల కాలం చెల్లిన పాత బిల్డింగ్ స్థానంలో తక్షణమే నూతన బిల్డింగ్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి.

అధికారులపై చర్యలు: విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఆర్ అండ్ బి అధికారులపై చర్యలు తీసుకోవాలి.

కోర్టు ప్రాంగణాల తనిఖీ: కోర్టు ప్రాంగణంలోని మిగిలిన పాత కట్టడాల భద్రతను కూడా వెంటనే తనిఖీ చేయాలి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో న్యాయవాదుల ప్రాణాలకు రక్షణ ఉండదని బార్ అసోసియేషన్ హెచ్చరించింది.

## పూర్వ వైభవానికి బాటలు ఐటీ హబ్‌గా మారుతున్న యలమంచిలి జనార్ధనరావు

**డి.ఎమ్.ఎస్. ఇంజనీరింగ్ కళాశాల**

**మొదటి ఏడాదిలోనే 318 మంది విద్యార్థుల చేరిక**

**శిక్షణ, భద్రత, వసతులలో కార్పొరేట్ ప్రమాణాలు**




మచిలీపట్నం/రూరల్ ప్రజాభూమి ప్రతినిధి

1980 లో దైతా మధుసూదన శాస్త్రి ప్రారంభించిన DMSSVH కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ గత 40 సంవత్సరాలకు పైగా వేలాది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించింది. దేశ, విదేశాలలోని ప్రముఖ కంపెనీలలో ఉన్నత స్థానాలలో ఈ కళాశాల విద్యార్థులు విధులు నిర్వహించటం ఎంతో గర్వకారణం. అయితే, ఎంతో వైభవంగా వెలుగొందిన ఈ విద్యాసంస్థ కాలక్రమేణా మసకబారి, విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గింది.ఆ క్లిష్ట సమయంలో కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరి తన తండ్రి యలమంచిలి జనార్ధనరావు పేరుమీద ఈ కళాశాలకు పూర్వ వైభవం తేవాలని సంకల్పించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రూపాంతరం చెందిన "యలమంచిలి జనార్ధనరావు డి.ఎమ్.ఎస్.కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్" లో మొదటి సంవత్సరమే B.Tech లో ఏకంగా 318 మంది విద్యార్థులు చేరడం విశేషం. సమాజానికి యాజమాన్యం పట్ల ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కళాశాల అభివృద్ధికి పలు విప్లవాత్మక చర్యలు చేపట్టారు.ఆధునిక బోధన – అంతర్జాతీయ ప్రమాణాలువిజయవాడ సిద్ధార్థ అకాడెమి ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అధ్యాపకులకు ఆధునిక శిక్షణ ఇస్తూ, పాఠ్యాంశాల బోధనలకు మెరుగులు దిద్దుతున్నారు. అంతర్జాతీయ అనుభవజ్ఞులైన అధ్యాపకవర్గం ఉండటం ఈ కళాశాల ప్రత్యేకత. ఉత్తమ అధ్యాపక శైలి, అంతర్జాతీయ స్థాయి చదువులను విద్యార్థులు ఎంతవరకు అర్థం చేసుకుంటున్నారనేది మదింపు చేయడానికి నిరంతరం విద్యార్థుల నుంచి అభిప్రాయ సేకరణ (ఫీడ్‌బ్యాక్) నిర్వహిస్తున్నారు. తదనుగుణంగా బోధనా పద్ధతుల్లో మార్పులు, చేర్పులు చేస్తున్నారు. విజయవాడ రాం సెక్యూరిటీ సర్వీసెస్ ద్వారా క్యాంపస్ లో విద్యార్థుల భద్రతకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు.మెరుగైన వసతులు – పెరిగిన బస్సులువిద్యార్థుల ఉపాధికి తోడ్పడే విధంగా అత్యాధునిక కంప్యూటర్ ల్యాబ్‌లను అందుబాటులోకి తెచ్చారు. వైఫై, కేఫ్ టేరియా (క్యాంటీన్) సౌకర్యాలు కల్పించడంతో పాటు, అధునాతన హాస్టల్ సౌకర్యం కూడా రూపుదిద్దుకుంటోంది. గతంలో కేవలం 92 మంది విద్యార్థులు, 3 బస్సులు మాత్రమే ఉండగా, యాజమాన్యం తీసుకున్న ప్రత్యేక శ్రద్ధతో ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య 348 కి చేరింది. వారి రవాణా సౌకర్యార్థం బస్సుల సంఖ్యను 8 కి పెంచారు. ఇండస్ట్రీ అవసరాలకు తగ్గట్టుగా 'SEEDS' శిక్షణప్రస్తుత సాంకేతిక రంగం ఆశించే స్థాయిలో విద్యార్థులను తీర్చిదిద్దడానికి ప్రసిద్ధ 'SEEDS' సంస్థతో ఒప్పందం చేసుకున్నారు. యువ అన్‌స్టాపబుల్ సంస్థ అధినేత, విశ్రాంత IAS అధికారి C.M. Reddy నేతృత్వంలో ప్రత్యేక నైపుణ్య శిక్షణ (Skill Development) కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.100% ప్లేస్‌మెంట్స్ లక్ష్యంకళాశాల విద్యార్థులకు వందశాతం (100%) ప్లేస్‌మెంట్ కల్పించడమే ధ్యేయంగా ఈ విద్యాసంస్థ ముందడుగు వేస్తోంది. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి కళాశాల చేస్తున్న కృషి దీనికి ప్రత్యక్ష నిదర్శనం. కళాశాల యాజమాన్య ప్రతినిధి వీరమాచినేని కిరణ్ విద్యార్థుల పురోభివృద్ధికి ఉపయోగపడే ప్రతి అంశాన్ని ఎంపిక చేయుటలో నిరంతరం శ్రమిస్తూ, కళాశాలను ప్రగతి పథంలో నడిపిస్తున్నారు.

## హరిత ఆలోచనలతో భావి తరాలను తీర్చిదిద్దాలి

**- చిన్నప్పటి నుంచే పర్యావరణంపై అవగాహన ఉండాలి**

**- ప్రకృతిపై మమకారంతోనే సమాజంపై బాధ్యత పెరుగుతుంది**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

పర్యావరణ పరిరక్షణపై చిన్నప్పటి నుంచే అవగా హన కల్పిస్తే విద్యార్థులు బాధ్యతాయుత పౌరు లుగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణాన్ని సంరక్షించడం వంటి విలువలు బాల్యంలోనే అలవడితే సమాజం పట్ల బాధ్యతాభావం పెరుగుతుందని పేర్కొన్నారు.ఈ నెల 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా నగరంలోని సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. డ్రీమ్ వర్క్స్ ఆర్ట్ గ్యాలరీ, ఆంధ్రప్రదేశ్ క్రియేటివిటీ కల్చర్ కమిషన్, ఎన్.టి.ఆర్.జిల్లా అధికార యంత్రాంగం, కొమ్మారెడ్డి వెంకట సదాశివరావు సిద్ధార్థ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, విజయవాడ. ఎ.పి.సర్వోదయ మండలి, రూట్ హెల్త్ ఫౌండేషన్, సర్వోదయ ట్రస్ట్, జి.ఆర్.కె.పోలవరపు కోటేశ్వరరావు సాంస్కృతిక సమితి, మార్పు వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి 200 మంది ప్రఖ్యాత చిత్రకారులతో ఆర్ట్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. అదేవిధంగా పాఠశాల, కాలేజీ విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజ రైన కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వాతావరణ మార్పులు, కాలుష్యం, నీటి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించడం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణను కేవలం ఒక కార్య క్రమంగా కాకుండా జీవన విధానంగా మార్చుకోవాలని సూచిం చారు. విద్యార్థులు మొక్కలు నాట డం, వాటిని సంరక్షించడం, ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం, నీటిని పొదుపుగా వినియోగించడం వంటి మంచి అలవాట్లను అలవరచుకోవాలని సూచించారు. ప్రకృతిపై మమకారం పెరిగినప్పుడే పర్యావరణ పరిరక్షణ పట్ల నిబద్ధత ఏర్పడుతుందని, అలాంటి చైతన్యవంతులైన యువతతోనే సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ప్రతి విద్యార్థి హరిత కార్యక్రమాల్లో భాగస్వామి కావాలని, పరిశుభ్రమైన, పచ్చని పరిసరాల నిర్మాణానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణకు కృషిచేస్తున్న ప్రతి సంస్థకు, వ్యక్తికీ అభినందనలు తెలియజే స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మె ల్సీ టీడీ జనార్ధన్ పాల్గొని పర్యావరణ పరిరక్ష ణ పట్ల మార్గనిర్దేశం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం పెరిగినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని అన్నారు. ప్రకృతిని కాపాడటం అంటే మన



భవిష్యత్తును కాపాడటమేనని పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణను ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, డ్రీమ్ ఆర్ట్ అకాడమీ సెక్రెటరీ రమేష్, జీఆర్కే పోలవరపు సమితి అధ్యక్షులు గోళ్ళ నారాయణరావు, మార్పు సంస్థ నుంచి తులసి పద్మశ్రీ, సర్వోదయ నుంచి రాంబాబు నాయుడు, మోతుకూరి వెంకటేశ్వరరావు, రూట్ హెల్త్ ఫౌండేషన్ విజయభాస్కర్, న్యాయవాది నరేంద్రకుమార్, కళాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే నిజమైన దేశభక్తి న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు

**మచిలీపట్నం 45వ డివిజన్‌లో ముమ్మరంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'రోడ్లు ఊడ్చి, డ్రైనేజీ పూడికతీత పనుల్లో పాల్గొన్న ప్రముఖులు**

**మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం పి.వి. ఫణి కుమార్**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

స్వచ్ఛమైన పరిసరాలు... సంతోషమైన కుటుంబాలు అనే నినాదంతో మచిలీపట్నం నగర కార్పొరేషన్ 45వ డివిజన్ నందు గురువారం 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం అత్యంత ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, 45వ డివిజన్ టిడిపి ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్, మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డివిజన్ పరిధిలోని బుక్కా వారి వీధిలో స్వయంగా రోడ్లు ఊడ్చి, డ్రైనేజీ పూడికతీత పనుల్లో పాల్గొని ప్రజలకు పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.రోడ్డుపై చెత్త వేయొద్దు... చెత్తబుట్టలోనే వేయాలి: తుంగల హరిబాబుఈ సందర్భంగా మచిలీపట్నం న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు తుంగల హరిబాబు మాట్లాడుతూ, పరిశుభ్రతే నిజమైన దేశభక్తి అని పిలుపునిచ్చారు. ప్రజలు ఎవరూ రోడ్డుపై చెత్త వేయకుండా, చెత్తబుట్టల్లోనే వేసి శానిటేషన్ సిబ్బందికి అందజేయాలని కోరారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ఎంతో చక్కటి కార్యక్రమమని కొనియాడారు. మన ఇంటిని ఏ విధంగా శుభ్రంగా ఉంచుకుంటామో, మన పరిసర ప్రాంతాలను కూడా అదే విధంగా ఉంచుకోవాలన్నారు. పరిశుభ్రత ద్వారానే అంటువ్యాధులను అరికట్టి, మన ఆరోగ్యాన్ని కాపాడుకోగలమని, పచ్చదనం-పరిశుభ్రత అనేది ప్రజలందరి సామాజిక బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు పెద్ద ఎత్తున నిధులు: పి.వి. ఫణి కుమార్బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు డివిజన్ ఇంచార్జ్ పి. వి. ఫణి కుమార్ మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరిల ప్రత్యేక సహకారంతో



మచిలీపట్నం డ్రైనేజీ వ్యవస్థ ఆధునికీకరణకు పెద్ద ఎత్తున నిధులు మంజూరయ్యాయని తెలిపారు. డివిజన్లో ఎంతో కాలంగా పేరుకుపోయిన డ్రైనేజీ పూడికలను ఈ కార్యక్రమం ద్వారా తొలగిస్తున్నట్లు చెప్పారు. మంత్రి కొల్లు రవీంద్ర సహకారంతో డివిజన్ లో 'సబ్ జైల్ డ్రైనేజీ' నిర్మించడం వల్ల ప్రజలకు మురుగు నీటి ముప్పు తప్పిందని హర్షం వ్యక్తం చేశారు.డివిజన్ ప్రజలకు ఏ సమస్య ఉన్నా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఆ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' లో ప్రజలందరూ భాగస్వాములై 45వ డివిజన్‌ను జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఘనంగా పాల్గొన్న స్వచ్ఛ సైనికులు, అధికారులు:ఈ స్వచ్ఛతా కార్యక్రమంలో డివిజన్ స్వచ్ఛ సైనికులతో పాటు గంజాల రవికుమార్, పెండ్యాల హరికిషన్, కొనకళ్ళ భాను ప్రసాద్, బాలు, డివిజన్ సచివాలయ శానిటేషన్ సెక్రెటరీ మాచవరపు మానస, సచివాలయ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జిల్లా ప్రతినిధి ముదిగొండ శాస్త్రి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కూటమి వంచనపై వైఎస్సార్ సీపీ సమరభేరి

**మచిలీపట్నంలో వెన్నుపోటుకు రెండేళ్లు నిరసన కార్యక్రమం**

**కూటమి ప్రభుత్వ హామీల పత్రాలను తగలబెట్టిన పార్టీ శ్రేణులు**

**వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు ధ్వజం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

బూటకపు వాగ్దానాలు, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను ఘోరంగా వంచించిందని వైఎస్సా ర్‌సీపీ మచిలీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పేర్ని కిట్టు (కృష్ణమూర్తి) తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా.. ప్రజలకు జరిగిన మోసానికి నిరసనగా మచిలీపట్నంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో వెన్నుపో టుకు రెండేళ్లు పేరిట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల నాడు ఇచ్చిన హామీల పత్రాలను (మేనిఫెస్టో) పార్టీ శ్రేణులతో కలిసి పేర్ని కిట్టు నిప్పుపెట్టి తగలబెట్టారు.అబద్ధాలు, మోసాలే కూటమికి రెండు






పిల్లర్లునిరసన సభలో పేర్ని కిట్టు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఆయన మాట్లాడిన ముఖ్యమైన అంశాలురాష్ట్రం అప్పుల కుప్ప సంక్షేమ ప్రభుత్వాన్ని నడిపిస్తామని చెప్పిన కూటమి నేతలు, అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారు. గత ప్రభుత్వంలో ప్రజలకు అందిన సంక్షేమ పథకాలను పూర్తిగా పక్కన పెట్టేశారు.సూపర్ సిక్స్.. సూపర్ ఫ్లాప్ ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు పరచకపోగా.. ఇంకా సిగ్గులేకుండా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ ప్రభుత్వ నిధులతో ప్రజలను మోసం చేస్తూ తప్పుడు ప్రచారం చేసుకుంటున్నారు. అబద్ధాల పునాదులు ఈ కూటమి ప్రభుత్వం కేవలం 'అబద్ధాలు', మోసం' అనే రెండు పిల్లర్ల (స్తంభాల) పైనే రాష్ట్రంలో పాలన సాగిస్తోంది.

మెగా డీఎస్సీలో దొడ్డిదారి నియామకాలు: పేర్ని కిట్టు ఆరోపణనిరుద్యోగుల జీవితాలతో కూటమి ప్రభుత్వం చెలగాటమాడుతోంది. మెగా డీఎస్సీ విషయంలో రాత్రింబవళ్లు కష్టపడి చదివిన నిజమైన అభ్యర్థులకు మొండిచెయ్యి చూపించారు. కూటమికి చెందిన అనుచరులకు, వారికి కావాల్సిన వారికే దొడ్డి దారిన ఉద్యోగ నియామకాలు జరిపారు.స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారుకూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పేర్ని కిట్టు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రజలు తమ ఓటు అనే ఆయుధం ద్వారా ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని, ప్రజా వ్యతిరేకత ఏంటో పోలింగ్ బూత్‌లలో రుచి చూపిస్తారని ఆయన హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో బొర్రా విటల్, సిలార్ దాదా, గాజుల భగవాన్, లంకె వెంకటేశ్వరరావు, అచ్చెబా, మచిలీపట్నం నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్‌సీపీ ముఖ్య నాయకులు, అనుబంధ విభాగాల ప్రతినిధులు, కార్పొరేటర్లు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేశారు.

## వైసీపీ రక్త చరిత్రపై కూటమి నేతల సింహగర్జన

**జగన్ అరాచక పాలన వల్లే 151 నుండి 11 సీట్లకు పతనం**

**వీరంకి గురుమూర్తి, బండి రామకృష్ణ, కొత్త నాగబాబు ధ్వజం**

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి

నిరుద్యోగులను నిలువునా ముంచిన ఘనత జగన్‌దే.ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదు.సొంత బాబాయ్ ని చంపి, తల్లిని, చెల్లిని గెంటేసిన దుర్మార్గుడు వైఎస్ జగన్.పేదల బియ్యం బొక్కేసిన గజదొంగ పేర్ని నాని: జనసేన నేత రామకృష్ణ విమర్శలు.రాజకీయ సన్యాసం తీసుకున్న సన్నాసి నాని టీడీపీ సీనియర్ నేత కొత్త నాగబాబు ఎద్దేవా.నిరుద్యోగులను మోసం చేసిన మోసగాడు జగన్: వీరంకి గురుమూర్తిమచిలీపట్నంలోని ఆర్కే ప్యారడైజ్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఉమ్మడి పాత్రికేయుల సమావేశంలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి జగన్ & కో పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.డీఎస్సీపై మాట్లాడే అర్హత లేదు: "మెగా డీఎస్సీ - 2026 నియామకాలపై గత వారం



రోజులుగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలు సిగ్గుచేటు. 2019లో 2.30 లక్షల ఉద్యోగాలు, 23 వేల టీచర్ పోస్టులు ఇస్తామని చెప్పి ఐదేళ్లలో ఒక్క పోస్టునైనా భర్తీ చేశారా?" అని నిలదీశారు.చంద్రబాబు ఉద్యోగాల చరిత్ర: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు 11 డీఎస్సీలు నిర్వహించి 1.80 లక్షల మందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చారని, 2014-19 మధ్య మరో 18 వేల పోస్టులు భర్తీ చేశారని గుర్తుచేశారు.కూటమి నిబద్ధత: 2024 ఎన్నికల హామీ మేరకు కూటమి ప్రభుత్వం మెగా డీఎస్సీ ద్వారా 16 వేల మందిని ఉపాధ్యాయులుగా నియమించి నిరుద్యోగుల పట్ల తమ చిత్తశుద్ధిని చాటుకుందన్నారు.పేర్ని నాని నోరు అదుపులో పెట్టుకోవాలి: అత్యంత పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తుంటే, పవిత్ర దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంలో పోస్టులు అమ్ముకున్నారని ఆరోపించడం గర్హనీయమన్నారు. తల్లిని, చెల్లిని గెంటేసిన జగన్ చరిత్రను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని హెచ్చరించారు. పేర్ని నాని శుద్ధపూస కాదు, బియ్యం దొంగ: బండి రామ కృష్ణ మచిలీప ట్నం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణ మాట్లాడుతూ మాజీ మంత్రి పేర్ని నానిపై నిప్పులు చెరిగారు.పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత లేదు: "కానిస్టేబుల్ కొడుకుగా కష్టం తెలిసిన వ్యక్తి పవన్ కళ్యాణ్. పంచాయతీ రాజ్ శాఖను ఆయన సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

కార్యకర్తలు జారుకుంటున్నారు: వైసీపీలో విమర్శలు చేసే కాపు నేతలెందరున్నా కాపులంతా పవన్ కళ్యాణ్ వెంటే ఉన్నారని, కూటమిలో చిచ్చులు పెట్టేందుకు వైసీపీ చేస్తున్న ప్రయత్నాలు సాగవని స్పష్టం చేశారు.సొంత కొడుకు భవిష్యత్తును మింగేసిన పాము పేర్ని నాని: కొత్త నాగబాబుటీడీపీ సీనియర్ నాయకులు, జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మాజీ ఛైర్మన్ కొత్త నాగబాబు మాట్లాడుతూ పేర్ని నానిపై తీవ్ర వ్యంగ్యాస్త్రాలు సంధించారు.నేత పేరు విమర్శనాస్త్రాలుపేర్ని నాని రాజకీయ సన్యాసం తీసుకున్న సన్నాసి. పేదల బియ్యాన్ని బొక్కేసి ప్రభుత్వానికి రూ. కోటి కట్టిన మోసగాడు.కుటుంబ రాజకీయం కొడుకుని వారసుడిగా నిలబెడితే మచిలీపట్నం ప్రజలు 50 వేల ఓట్లతో ఓడించారు. పాము తన పిల్లలను తిన్నట్టు కొడుకు రాజకీయ భవిష్యత్తును తనే మింగేశాడు.కూటమి భవిష్యత్తు కూటమిలో లుకలుకలు లేవు, రానున్న 15 ఏళ్ల పాటు కూటమి పటిష్టంగా ఉంటుంది. నాని ముందు తన ఇంట్లోని లుకలుకలు సరిచూసుకోవాలి.దెయ్యాలు వేదాలు వల్లించినట్లు పేర్ని నాని మాటలు ఉన్నాయి. కాపులను రెచ్చగొట్టడమే జగన్ అజెండా. కానీ కాపు సామాజికవర్గ అభివృద్ధికి కృషి చేసింది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని కాపులందరికీ తెలుసు" అని నాగబాబు స్పష్టం చేశారు.హాజరైన ఈ ఉమ్మడి పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర బీసీ నాయకులు కొనకళ్ళ జగన్నాథరావు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు మోటమర్రి బాబాప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, జిల్లా అధికార ప్రతినిధి కోస్తా మురళీ, బీసీ నాయకులు నిమ్మనపూడి విజయ్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.


Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo. "APTEL/25/A2316,Phone No. Cell : 9502116677

# ప్రశ్నించడం మర్చిపోయిన పవన్ కళ్యాణ్

- కమ్యూనిజాన్ని విమర్శించడానికి నీకు అర్హత ఉందా.?
- నిలకడ లేని పవన్ కళ్యాణ్ విమర్శలు ఎలా చేస్తారు.
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్.

ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా

భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ)రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగ ప్రభాకర్ నిన్న హైదరాబాద్ లో జరిగిన సమావేశంలో పవన్ కళ్యాణ్ కమ్యూనిజం పై చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏలూరు ఏరియా సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న దేగ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రశ్నిస్తానని పార్టీ పెట్టిన పవన్ కళ్యాణ్ అధికారం కోసం అర్రులు చాచాడే తప్ప ప్రజల కోసం ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో రాష్ట్రంలో మహిళలు మాయం అయ్యారని తాను అధికారంలోకి వస్తే వారిని తిరిగి తీసుకువస్తానని అబద్ధాలు చెప్పాడని విమర్శించారు. సుగాలి ప్రీతి అంశంలో తాను అధికారం చేపట్టిన తర్వాత మొట్టమొదటి సంతకం ఆ కేసు విచారణ ఫైలుపై చేస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ ఆ ఆ విషయంలోనూ ప్రజల్ని మోసం చేశారని ఆరోపించారు. ప్రశ్నిస్తానని చెప్పిన పవన్ కళ్యాణ్ అధికారం లోకి రాగానే నోటికి తాళం వేసుకున్నాడని దుయ్యబట్టారు. దేశవ్యాప్తంగా లక్షలాదిమంది విద్యార్థులు అప్పులు చేసి శిక్షణ



తీసుకొని నీట్ పరీక్ష రాస్తే ఆ పేపర్ లీక్ అయినప్పుడు పవన్ కళ్యాణ్ ఏం చేస్తున్నాడని ప్రశ్నించారు. భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ఎందరో కమ్యూనిస్టులు ప్రాణత్యాగాలు చేసి దేశ స్వాతంత్రం కోసం మరణించారని స్వాతంత్రం అనంతరం ఈ దేశ అభివృద్ధి కోసం ప్రజల కష్టాలను తీర్చడం కోసం కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలను చేసిందని పూటకో మాట గంటకో వేషం మార్చే పవన్ కళ్యాణ్ కు కమ్యూనిజాన్ని విమర్శించే నైతిక అర్హత లేదని అన్నారు. ఇకనైనా పవన్ కళ్యాణ్ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల అభివృద్ధి కోసం తనకు ప్రజలు ఇచ్చిన అధికారాన్ని వినియోగించాలి తప్ప ప్రజల పక్షాన పోరాటాలు చేసే కమ్యూనిస్టు పార్టీల నాయకుల పైన కమ్యూనిజం పైన అవాకులు చవాకులు మాట్లాడితే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



# ఆకలితో అలమటించిన ఉపాధ్యాయులు

## ఉపాధ్యాయ శిక్షణా తరగతులలో అధికారుల నిర్లక్ష్యం.

ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

కొయ్యలగూడెం మండలం పరింపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరు రోజుల పాటు సుమారు 250 మంది ఉపాధ్యాయులకు ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా తరగతులను చేపట్టారు. ఈ శిక్షణ తరగతులకు వర్కింగ్ లంచ్ తో షెడ్యూల్ రూపొందించారు. ప్రస్తుతం జరుగుతున్న శిక్షణా తరగతులకు కొయ్యలగూడెం మండలం తో పాటు బుట్టాయగూడెం, పోలవరం మండలాల మారుమూల గ్రామాల నుండి కూడా సుమారు 200 మంది ఉపాధ్యాయులు హాజరవుతున్నారు. ఈ క్రమంలో గురువారం జరిగే శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన మధ్యాహ్నం భోజనం శిక్షణా తరగతులకు కహాజరైన వారిలో సగం మందికి మాత్రమే సరిపోయింది. ఇది అధికారుల ప్రణాళికా లోపానికి నిదర్శనమని ఉపాధ్యాయులు వాపోయారు. ఈ సందర్భంగా ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జలగం రాంబాబు మాట్లాడుతూ భోజనాలు అందిన ఉపాధ్యాయులు మినహా మిగిలిన సగం మంది ఉపాధ్యాయులు ఆకలితో ఇబ్బంది పడ్డారని తెలిపారు. కొంతమంది అందుబాటులో ఉన్న హోటల్స్ కు వెళ్లి అల్పాహారంతో సరిపెట్టుకుంటున్నారని చెప్పారు. ఈ వేసవిలో ఇటువంటి అర్థ ఆకలితో శిక్షణా తరగతులు నిర్వహించడం అధికారులకు ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఈ శిక్షణా తరగతులు ప్రతి మండల కేంద్రంలో ఆ మండలంలోని ఉపాధ్యాయులకు నిర్వహిస్తే ఇటువంటి సంఘటన చోటు చేసుకునే అవకాశం ఉండదని అన్నారు. అవసరమైతే ఉపాధ్యాయులు దగ్గరలోని తమ ఇళ్లకు వెళ్లి ఆకలి తీర్చుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. అలాకాకుండా రెండు మూడు మండలాలకు ఒక కేంద్రాన్ని నిర్ణయించి దూర ప్రాంతం నుండి వచ్చిన ఉపాధ్యాయులను వేసవికాలంలో ఆకలితో అలమటింప చేయటం ఎంత వరకు న్యాయమని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుక్రవారం నుండి జరిగే శిక్షణా తరగతులు ప్రతి మండలంలోని ఉపాధ్యాయులకు ఆయా మండల కేంద్రంలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అధికారులు ఉపాధ్యాయులకు ఇబ్బంది లేకుండా శిక్షణ కేంద్రాలలో తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు. శిక్షణ తరగతులు పూర్తి చేయడానికి అధికారులు ఆసక్తి చూపుతున్నారని, శిక్షణ తరగతులకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఇబ్బందులేకుండా తగిన వసతులు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను డిమాండ్ చేశారు.

### కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకొని

# మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి

కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండు సంవత్సరాల పరిపాలన పూర్తి చేసుకొని మూడవ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు అందించిన అపారమైన ఆదరణ, విశ్వాసం మరియు సహకారంతోనే ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయగలిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపై ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ, మౌలిక వసతుల కల్పన, విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం రంగాలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు.పోలవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక



దృష్టి సారించిందని, గిరిజన ప్రాంతాల్లో రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యా సంస్థల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, సంక్షేమ పథకాల అమలులో విశేష పురోగతి సాధించామని అన్నారు. ప్రజల అవసరాలు, సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.గత రెండు సంవత్సరాల కాలంలో ప్రజల సహకారంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశామని, రానున్న మూడవ సంవత్సరంలో మరింత వేగంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పోలవరం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నామ ని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

ప్రజల ఆశీస్సులు, సహకారం ఎల్లప్పుడూ తమకు ఉండాలని కోరుతూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పేర్కొన్నారు.

# స్వర్ణ గ్రామం, వార్డు ఉద్యోగులకు సామర్థ్య నిర్మాణం

- ప్రతి గురువారం ప్రత్యేక మాడ్యూల్‌తో సెషన్లు
- రాష్ట్రంలో తొలిసారిగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వినూత్న చొరవ!
- ఒత్తిడి రహిత వాతావరణంలో విధుల నిర్వహణకు బాటలు

ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ

గ్రామాలు, వార్డులను ఆదర్శవంతమైన పరిపాలన సేవల కేంద్రాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ఉద్యోగులకు ప్రతి గురువారం మధ్యాహ్నం గంటన్నరపాటు సామర్థ్య నిర్మాణ (కెపాసిటీ బిల్డింగ్) కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఎన్‌టీఆర్ జిల్లా మానవ వనరుల అభివృద్ధి (హెచ్ఆర్‌డీ) సెల్, ఆకర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో 40 మంది స్వర్ణగ్రామం-స్వర్ణ వార్డు సిబ్బందికి స్ట్రెస్ మేనేజ్‌మెంట్ పై తొలి వర్క్‌షాప్‌ను కలెక్టర్ లక్ష్మీశ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందజేత, సమస్యల పరిష్కారం, డిజిటల్ సేవల నిర్వహణ, కార్యాలయ వ్యవహారాలు తదితర అంశాల్లో సిబ్బంది నైపుణ్యాలను మరింత మెరుగుపరిచేందుకు, ఒత్తిడిని అధిగమించి మంచి ఫలితాలు రాబట్టే ఉద్దేశంతో వినూత్నంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.



శిక్షణల ద్వారా ఉద్యోగులు తమ విధులపై సమగ్ర అవగాహన పెంపొందించుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు లక్ష్యాల సాధనలో సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని, మారుతున్న సాంకేతికత, పరిపాలనా విధానాలకు అనుగుణంగా నిరంతరం నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు. ఇందుకోసం వివిధ విభాగాల నిపుణులు శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొని సంబంధిత అంశాలపై మార్గనిర్దేశం చేయనున్నట్లు వివరించారు. కార్యక్రమంలో సైకాలజిస్టులు జగదీష్, నవితశ్రీ పాల్గొని ఒత్తిడికి కారణాలు, భౌతిక లక్షణాలు, ఉద్వేగ లక్షణాలు, ప్రవర్తనలో వచ్చే మార్పు, పని ఒత్తిడికి కారణాలు, స్ట్రెస్ మేనేజ్‌మెంట్ టెక్నిక్స్‌ను వివరించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు జిల్లా అధికారి కేవీఎస్ఆర్ రవికుమార్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యం గెలిచిన రోజు...ప్రజల ఆశీస్సులే ప్రభుత్వానికి శ్రీరామరక్ష.

## రెండేళ్ల విజయోత్సవంలో మంత్రి సుభాష్ తండ్రి సత్యం

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రజా తీర్పుదినం సందర్భంగా కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని ప్రజాస్వామ్య విజయాన్ని స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సుభాష్ తండ్రి సత్యం మాట్లాడుతూ, సరిగ్గా రెండేళ్ల క్రితం ఇదే రోజున ఆంధ్రప్రదేశ్ ప్రజలు విధ్వంసకర, కక్షపూరిత పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టారని అన్నారు. ప్రజల ఆకాంక్షలు, అభివృద్ధి పట్ల ఉన్న ఆశయాలు ఘన విజయం సాధించిన చారిత్రాత్మక రోజు ఇదని పేర్కొన్నారు.గత ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, రాజధాని లేని పరిస్థితికి రాష్ట్రాన్ని నెట్టివేసి అభివృద్ధిని పూర్తిగా అడ్డుకున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమరావతిని ప్రపంచ స్థాయి రాజధానిగా తీర్చిదిద్దే పనులు వేగంగా సాగుతున్నాయని తెలిపారు. “మా రాజధాని అమరావతి” అని ప్రతి ఆంధ్రుడు గర్వంగా చెప్పుకునే రోజులు సీఎం చంద్రబాబు తీసుకొచ్చారని అన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసిందని, సంక్షేమం-అభివృద్ధి రెండింటికీ సమాన ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వాన్ని చూసి వైసీపీ నేతలు తట్టుకోలేక అసత్య ప్రచారాలు, విష ప్రచారాలకు



పాల్పడుతున్నారని విమర్శించారు.సీఎం చంద్రబాబు నాయుడు పరిపాలనా అనుభవం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలు, ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులు కలిసి రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి కల్పన, మౌలిక సదుపాయాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ,సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా జన రంజిక పాలన అందిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఇచ్చిన ఈ చారిత్రాత్మక తీర్పు కూటమి ప్రభుత్వ బాధ్యతను మరింత పెంచిందని, రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలపడానికి ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతామని సత్యం అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రజల సహకారం, ఆశీర్వాదాలు నిరంతరం ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం వైఫల్యాలకు నిరసనగా వైసిపి శ్రేణులు ఆందోళన

ప్రజాభూమి ప్రతినిధి-కాజులూరు.

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు కూటమి ప్రభుత్వం అవలంబించే వైఫల్యాలను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఆందోళనలు చేపట్టారు. ఈమేరకు గురువారం కాజులూరు మండలం గొల్లపాలెం లో కాజులూరు మండల కన్వీనర్ పిల్లి కృష్ణ మూర్తి ఆధ్వర్యంలో చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసగించినందుకు నిరసనగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామచంద్రపురం నియోజకవర్గ కోఆర్డినేటర్ పిల్లి సూర్య ప్రకాష్ హాజరై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, ప్రజలను నమ్మించి మోసగించిందని ఆయన విమర్శించారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నాయకులు, కార్యకర్తలు నిరసన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాజులూరు జడ్పీటీసీ వనుం వెంకట సుబ్బారావు, వైయస్సార్సీపి శ్రేణులు వాసు రెడ్డి, కొప్పుల



గొల్లపాలెంలో టిడిపి మేనిఫెస్టో ప్రతులను దగ్ధం చేసిన వైసీపీ శ్రేణులు.

సత్తిబాబు,పోతురాజు బాబురావు, మాదిరెడ్డి పృథ్వీ రాగ్, రేవు నాగేశ్వరరావు, పోతు శ్రీనివాసు, పోల్నాటి రాంబాబు, పిల్లి నాగరాజు, నిమ్మితి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి: దళిత సేన

ఏలూరు



దేశంలోని దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి కే.జీ. బాలకృష్ణన్ నేతృత్వంలోని కమిషన్‌కు ఐదు అంశాలతో కూడిన 20 పేజీల ప్రతిపాదనను పంపినట్లు తెలిపారు.ఏలూరులో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 1950 ఆగస్టు 10న జారీ చేసిన రాష్ట్రపతి ఉత్తర్వుల కారణంగా దళిత క్రైస్తవులు ఎస్సీ హోదాను కోల్పోయారని అన్నారు. ఆ ఉత్తర్వులను సవరించి లేదా రద్దు చేసి దళిత క్రైస్తవు లకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.కే.జీ. బాలకృష్ణన్ కమిషన్ నివేదిక ను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని, రాష్ట్ర కూటమి ప్రభుత్వం మరియు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలు ఈ అంశానికి మద్దతు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సమావేశంలో దళిత సేన నాయకులు బేతాళ జయసుధ, చీలి మోహనరావు, ముత్యాల ఝాన్సీరాణి, కిలాడి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు శిక్షన కార్యక్రమం ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లంకల కోడేరు నందు ది 04.06.2026 నుండి 09.06.2026 వరకు 6రోజుల పాటు జరుగనున్న ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణా కార్యక్రమాలను మం డల విద్యాశాఖాధికారులు గుమ్మళ్ళ వీరాస్వామి, ఆర్ ఎన్ వి జి శర్మ, ఎ శ్రీ వాణి, రామకృ ష్ణంరాజు, స్థానిక పాఠశాల హెచ్ ఎం కె రాజశేఖర్ లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి శ్రీ చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రస్తుత విద్యావిధానం, బోధనలో మారుతున్న విధానాలు ఈ శిక్షణా కార్యక్రమాల ద్వారా అవగాహన చేసుకొని, తరగతి గదిలో ఆట పాటలతో విద్యార్థులకు బోధన చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో 200 మంది ఉపాధ్యాయులు, నిల్ల సురేష్ బాబు రిసోర్స్ పర్సన్లు మండపాక రాంబాబు, పిండి శ్రీనివాస రావు, ఏ కె ఎన్ కె రామలింగం, ఎన్ ఆర్ కె పరమహంస, జి వి సుబ్బారావు , మండల విద్యాశాఖ సిబ్బంది, సి ఆర్ ఎం టి లు, పి టి ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి విషయంలో రాజీ లేదు: ఎమ్మెల్యే బడేటి చంటి



ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నామని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు.ఏలూరు 19వ డివిజన్ గ్రీన్ సిటీలో రూ.1.18 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రహదారి పనులను ఆర్టీసీ విజయవాడ జోన్-2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడుతో కలిసి ఆయన పరిశీలించారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని అధికారులు, కాంట్రాక్టర్‌కు సూచించారు.స్థానికుల సమస్యలను తెలుసుకున్న ఎమ్మెల్యే, ఖాళీ స్థలాల యజమానులు 15 రోజుల్లో తమ స్థలాలను శుభ్రం చేయాలని, లేనిపక్షంలో కార్పొరేషన్ చర్యలు తీసుకుని ఖర్చును యజమానుల నుంచే వసూలు చేస్తుందని హెచ్చరించారు. ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల రహదారులు దెబ్బతింటున్నాయని పేర్కొన్నారు.ప్రజల సహకారంతోనే అభివృద్ధి లక్ష్యాలు సాధ్యమవుతాయని, భవిష్యత్తులో మరిన్ని ప్రాంతాల్లో రహదారి అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే బడేటి చంటి తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభకు ఘన సత్కారం

### -ఎన్ ఫౌండేషన్ తరపున విద్యార్థులకు ప్రోత్సాహకాలు




ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు

పదో తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను అభినందిస్తూ ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జనసేన నాయకుడు నారా శేషు, శ్రీకృష్ణ సుజుకి, హోటల్ ఎన్ గ్రూప్ సహకారంతో ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఎంఎస్ఎంఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివ శంకరరావు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరుస్తుండటం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మొమెంటోలు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకి సాగునీరు త్రాగునీరు అందించే లక్ష్యంతో పనిచేస్తున్న కాగిత కృష్ణ ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి-పెడన



పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండలం చివరి ఆయకట్టు వరకు సాగునీరు, త్రాగునీరు అందించాలని లక్ష్యంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ గత పాలకుల నిర్లక్ష్యంతో ఎలాంటి మరమ్మతులకు నోచుకోని మరియు జాతీయ రహదారి నిర్మాణ సమయంలో ధ్వంసం అయ్యి, నీటి ప్రవాహనికి తీవ్ర ఆటంకాలు తో వున్న బంటుమిల్లి కాల్వ చివరి అయకట్టు వరకూ సాగు నీరు, ప్రతి గ్రామానికి త్రాగు నీరు సమృద్ధిగా ఇవ్వాలనే సంకల్పంతో,కూటమి ప్రభుత్వంలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ నిధులు తీసుకు వచ్చి,చిన పాండ్రాక నుండి లక్ష్మీపురం వరకూ పూర్తి స్థాయిలో గత వారం త్రవ్వకం పనులు ప్రారంభించారు.కృతివెన్ను మండలం యండపల్లి వరకూ జరిగిన పనులను, నాయకులు, రైతులతో పర్యవేక్షించి, నీటి విడుదల కు ఇబ్బంది రాకుండా పనులు వేగవంతం చేయాలని అధికారులకను అదేశించారు

## జాబ్ మేళాలో 46 మంది అభ్యర్థుల ఎంపిక



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో ఉపాధిభవన్లో నిర్వహించిన 44వ జాబ్ మేళాలో ఏ జి ఇండస్ట్రీస్ కు 20, డైకిన్ కంపెనీకి 13, బ్లింక్ ఇట్ కంపెనీ 6, టాటా ఎలక్ట్రానిక్స్ 3, ఫాక్స్ ఖాన్ 2, ఈ ప్యాక్ 1, ఎన్ఎస్ఎస్ 1 చొప్పున మొత్తం 46 మంది అభ్యర్థులు ఎంపిక జరిగింది. హెచ్ఆర్ ప్రతినిధులైన నవీన్ కుమార్, గంగరాజు ఆధ్వర్యంలో ఈ ఇంటర్వ్యూ నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులందరూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఉపాధి అధినేత రామ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## అగ్ని బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ పోలవరం ఇన్చార్జి బండి విజయ భాస్కర్



ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో రెండు గృహాలు దగ్ధం కాగా ఇరువురు మహిళలు సజీవ దహనం అవటం చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్చార్జి బండి విజయభాస్కర్ పేర్కొన్నారు. సంఘటన విషయాన్ని పార్టీ శ్రేణులు ద్వారా తెలుసుకొని గురువారం వేలేరుపాడు లోని సంఘటన జరిగిన ప్రాంతానికి వచ్చి మృతుల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారా సత్తిరాజు, వేలేరుపాడు మండల అధ్యక్షుడు కొల్లూరు సత్యనారాయణ, నాయకులు వలగాని సమ్మయ్య గౌడ్, ఎస్ కే షఫీ ఇబ్రహీం, కొప్పర్తి శంకరం,మాచర్ల భీమయ్య, వెంకటస్వామి ఉప్పల రాంబాబు తదితరులంతా ఉన్నారు.

## కుక్కునూరులో ఉపాధ్యాయులకు ఆరు రోజుల ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ కార్యక్రమం



ప్రజాభూమి – కుక్కునూరు

కుక్కునూరు మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కుకునూర్ వేలేర్ పాడు ,మండలాలకు చెందిన ఉపాధ్యాయులకు ఆరు రోజుల ఫౌండేషనల్ లిటరసి అండ్ న్యూమరసి శిక్షణ కార్యక్రమం ను మండల విద్యాశాఖ అధికారులు ధనలక్ష్మి ,గురు భగవాన్ దాస్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు శిక్షణలో పొందిన నైపుణ్యాలను తరగతి గదుల్లో సమర్థంగా అమలు చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలో విద్యార్థుల చదవడం, రాయడం ,గణిత నైపుణ్యాల అభివృద్ధికి ఎఫ్ ఎల్ ఎన్ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా దుర్గాప్రసాద్ నీలా ప్రసన్నకుమార్ ,రాజ్ కుమార్ వ్యవహరించారు .ఆరు రోజులు పాటు జరిగే ఈ శిక్షణలో పాల్గొనే ఉపాధ్యాయులకు ఉదయం టిఫిన్ ,టి ,మధ్యాహ్న భోజనం సాయంత్రం స్నాక్స్ టి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ పై కళాజాత




ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు పట్టణంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాత బృందం గురువారం విస్తృత ప్రచారం చేపట్టింది. ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఉత్తర్వుల ప్రకారం ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఏలూరు ప్రాంతీయ కార్యాలయం వారి ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను వివరించారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త లను వేరు చేసి ఇంటింటికి వచ్చే గ్రీన్ అంబాసిడర్లకు చెత్తను అందించాలన్నారు. మురుగునీరు డ్రైనేజీలలో ముందుకు ప్రవహించేలా చూసుకోవాలన్నారు. డ్రైనేజీలను డస్ట్ బిన్స్ గా మార్చి చెత్త ను వేయవద్దన్నారు. నివాస ప్రాంతాలలో ఉన్న రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటుకొని, సింగిల్ యూస్ ప్లాస్టిక్ వస్తువులను అరికట్టాలన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకం నిషేధించి వాటి స్థానంలో తప్పనిసరిగా గుడ్డ సంచులు వినియోగించేలా చూడాలన్నారు. ఇవే అంశాలపై నాటికలు, ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

# మహానాడులో నూజివీడు తెలుగు తమ్ముళ్లు సత్తా చాటారు

### రాష్ట్ర మంత్రి కొలుసు పార్థ సారథి



ప్రజాభూమి ప్రతినిధి – నూజివీడు

నూజివీడు పట్టణంలో నియోజకవర్గస్థాయి బూత్ లెవల్ ఇన్చార్జిలు మరియు క్లస్టర్ ఇన్చార్జిలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం నిర్వహించిన రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఓటర్ల జాబితాను సరి చేసే ప్రక్రియలో భాగంగా, ఈ సర్ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమీషన్ నిర్వహిస్తుందన్నారు. గతంలో 2002 సంవత్సరం జరిగిన ఓట్ల జాబితా సవరణ, మరియు తొలగింపు, తిరిగి ఇన్ని సంవత్సరాల తరువాత మరలా ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. ఈ ప్రక్రియ సుమారు నెల పాటు జరుగుతుందని అన్నారు. దీనికి బూత్ లెవెల్, క్లస్టర్ లెవెల్ ,ఇన్చార్జీలు సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమంలో కష్టపడి కార్యకర్తలను ఏకతాటి పైకి తీసుకొస్తే 2029లో విజయం సాధిస్తాం అన్నారు. మొన్న జరిగిన నూజివీడు నియోజకవర్గంలో మహానాడులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ సమన్వయంతో, కష్టపడి పని చేసి రాష్ట్రంలో ప్రథమ స్థానం సంపాదించడానికి కృషి చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకి పేరు పేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో సుమారు 1877 క్లస్టర్లలో జరిగిన మహానాడుకు సుమారు. 25 లక్షల మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ఇంతటి పెద్ద పార్టీ కార్యక్రమం చేసినది బహుశా తెలుగుదేశం పార్టీ ఒకటే అయ్యుంటుందన్నారు. గిన్నిస్ బుక్ లో కూడా రికార్డు సంపాదించుకునే సత్తా తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేస్తే స్థానిక ఎన్నికల్లో విజయం సాధ్యం అన్నారు. సర్ ఒక్క ఉద్దేశం దాని యొక్క ఆవశ్యకత మొన్ననేతేటతెల్లమైందన్నారు. మొన్న జరిగిన బీహార్ మరియు పశ్చిమ బెంగాల్లో జరిగిన ఎన్నికల ఫలితమే దీనికి నిదర్శనం అన్నారు. పాత ఓట్ల లెక్కింపు, పాత ఓట్ల లెక్క మరియు కొత్త ఓట్లు చేర్చుట, రెండు చోట్ల ఓటు ఉండడం, వేరే వేరే ప్రాంతాల్లో ఓటు ఉండడం, దొంగ ఓట్లు ఉండడం, వీటన్నింటిని గమనించి పరిశీలించి కొత్త వాటిలో చేర్చడం, దొంగ ఓట్ల తొలగించడం, ఒక్క మనిషి రెండు చోట్ల, వేరే వేరే ఓట్లు కలిగి ఉండడం, ఇదంతా సవరణచేసే ప్రక్రియ వచ్చే జూలై 15 వరకూ జరుగుతుందన్నారు.దీనికి గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు బూత్ మరియు కస్టర్ లెవెల్, ఇన్చార్జిలు,ఈ ప్రక్రియలో అందరూ కష్టపడి పని చేస్తే మరలా వచ్చే 2029లో తెలుగుదేశం పార్టీ ఘన విజయంసంపాదిస్తుందన్నారు. గ్రామ ప్రాంతాల వారిని, ఇతర ప్రాంతాల్లో నివసిస్తున్న వారిని విదేశాలలో నివసిస్తున్న వారిని అందరిని సమీకరించి, ఒక తాటిపైకి తెచ్చి ఓట్ల సవరణ మరియు ఓట్ల చేర్చుట, ఓటరు పేరులో తప్పులు ఉంటే సరి చేసుకోవడం వల్ల ఓట్ల సంఖ్య పెరగడం, దొంగ ఓట్లు తొలగించడంతగ్గుతుందన్నారు. దానికి ఈ ప్రక్రియ ఒక నెల పాటు జరుగుతుందని నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరారు. గొడ్డలి పార్టీ వెన్నుపూట దినోత్సవం అనే కార్యక్రమం చేపడుతుందని నా దృష్టికి వచ్చిందని, అసలు వెన్నుపోటు పార్టీ ఎవరిదని ప్రశ్నించారు. 40% ఓట్ల కొల్లగొట్టిన మీ పార్టీ నాయకుడు కనీసం అసెంబ్లీకి రాకుండా 40 శాతం ప్రజలను వెన్నుపోటు పొడుస్తున్నారని దీనికి సమాధానం చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సూపర్6 భాగంగా అనేక పథకాలు చేపట్టి,తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఆటో సేవ, ఉచిత గ్యాస్, ఉచిత బస్సు ప్రయాణం, అనేక అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి సూపర్ సిక్స్ 99% నెరవేర్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. కానీ గొడ్డలి పార్టీ ప్రజలకు మోసం చేస్తూ వెన్నుపోటు అని తప్పుడు ప్రసారం చేస్తున్నారని, దానిని తిప్పి కొట్టాలని కార్యకర్తలకు తెలిపారు. మాజీ శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు గతంలో అసెంబ్లీలో మామిడి, మొక్కజొన్న, దాన్యం, రైతుల సమస్యల గురించి అసెంబ్లీలో ఎప్పుడైనా మాట్లాడారా అని ప్రశ్నించారు. కానీ ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తూ రైతు లు గురించి మాట్లాడడం దెయ్యాలు వేదాలు వర్ణిస్తున్నట్లు ఉందన్నారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, జనసేన, తెలుగుదేశం, కార్యకర్తలు అందరూ కలిసి తెలుగుదేశం పార్టీ చేసే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వీధి వీధినా గ్రామ గ్రామాన అన్ని ప్రాంతాలలో ప్రచారం చేయవలసిన బాధ్యత మనపై ఉందన్నారు. తద్వారా ప్రతిపక్ష నాయకులు కార్యకర్తలు చేసే అసత్య ప్రచారాలను తిప్పి కొట్టొచ్చు అని మంత్రి పేర్కొన్నారు. మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని మంత్రివర్యులు తెలియజేశారు. మన ప్రియతమత నారా చంద్రబాబు నాయుడు అందరి అభిప్రాయాలు మేధావుల యొక్క అభిప్రాయాలు తెలుసుకొని సమీక్షించి ప్రభుత్వపరమైన నిర్ణయాలు తీసుకుంటారన్నారు. ముందుచూపుతో రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధిలో భాగంగా పరిశ్రమలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు నెలకొల్పుతున్నారు. గొడ్డలి పార్టీ లాగా సంక్షేమ ఒకటే ఇచ్చి అభివృద్ధిని వదిలిపెట్టలేదని అన్నారు. నూజివీడు నియోజకవర్గంలో ఇప్పటి వరకూ సుమారు. రూ.325 కోట్లతో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. మరియు కేవలం ముఖ్యమంత్రి సహాయ నిధిని నుండి రూ. 14 కోట్ల రూపాయల అందించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. ప్రభుత్వం దూర దృష్టితో మెరుగైన విధానాలు అనుసరిస్తుందన్నారు. ఉదాహరణకు పరిశ్ర మల స్థాపన, ఈజ్ ఆఫ్ డూయింగ్, మెరుగైన విద్యా విధానంలో అనేక మార్పులు తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తుందన్నారు. ప్రతిరోజు 94 వాహనాల ద్వారా రోజుకి 14,000 మందికి ఆరోగ్య పరీక్షలు చేస్తుందన్నారు. దీని ద్వారా ప్రతి ఒక్క పౌరుడి ఆరోగ్య భద్రత ఆరోగ్య సమాచారం ప్రభుత్వం దగ్గర రికార్డుగా ఉండి, ఎప్పటికప్పుడు ఆరోగ్య స్థితిగతులను తెలుచుకోవడానికి, ముందు జాగ్రత్తగా ఆరోగ్యం చేయించుకోవడానికి, ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని మంత్రి పేర్కొన్నారు. వైసిపి నాయకులు డ్రైవర్ను పొట్టను పెట్టుకుని ముసలి కన్నీరు కారుస్తుందని అన్నారు. వాళ్ళ యొక్క రౌడీయిజం దౌర్జన్యం వాళ్ళు చేసిన అరాచకాలు ప్రతి ఒక్కటి వైసిపి నాయకులు కార్యకర్తలు చేసే తప్పుడు ప్రచారం తిప్పుకొ ట్టేలా వెలుగెత్తి చాటాలని ప్రతి ఒక్క కార్యక ర్తలు ఒక తాటిపై కొచ్చి గోడ్డల పార్టీని తరిమి కొట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాలుగు మండలాల అధ్యక్షులు శ్రీ రఘు, వేణు, వాసు, వెంకటేశ్వరరావు, బూత్ క్లస్టర్ ఇన్చార్జులు మహిళలు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తర్లంపూడి గ్రామసభలో సమస్యలు వెల్లువ

- మంచినీటి సమస్య పరిష్కారం కోసం గ్రామ ప్రజలు డిమాండ్
- త్వరలో గ్రామ సమస్యలు పరిష్కారం తాసిల్దార్ ఠాగూర్




ప్రజాభూమి ప్రతినిధి – కాజులూరు

కాజులూరు మండలం తర్లంపూడి గ్రామంలో గల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఏపీ కౌలు రైతుల సంఘం, ఆ గ్రామ ప్రజల సంయుక్త ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహించిన గ్రామసభలో పలు సమస్యలు కాజులూరు మండల తాసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ , ఎంపీడీవో జె రాంబాబు ల దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా ఏపీ కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు వళ్ళు రాజా బాబు, ఎం రాజశేఖర్ మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామంలో మంచినీటి సమస్య పరిష్కారం చేయాలని అలాగే మురుగు డ్రైన్లు ఏర్పాటు చేయాలని స్మశాన వాటికలో షెడ్డు నిర్మించాలనిలో వోల్టేజ్ సమస్త పరిష్కరించాలని ఉపాధ కూలీలసమస్యలను పరిష్కరించాలని కౌలు రైతులకు బూయజమానితో సంబంధం లేకుండా కౌలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఎరువులు పురుగు మందుల ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ప్రజల సమక్షంలో తాసిల్దార్ కు వినతిపత్రం అందజేశారు ఈ సమస్యలపై తాసిల్దార్ రవీంద్ర ఠాగూర్ మాట్లాడుతూ సాధ్య మైనింగ్ త్వరగా ఈ సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో వీరబోయిన త్రిమూర్తులు చొల్లంగి చిన్న అప్పారావు పెంకె వీర వెంకటరమణ వీర వెంకటరమణ గుత్తుల పెంటయ్య పిల్లి సూర్యనారాయణ వీరబోయిన మాస రమ్మ వీరబోయిన నూకాలమ్మ గుత్తులు వెంకటలక్ష్మి పెంకే లక్ష్మి పాల్గొన్నారు.



## పుస్తక పఠనం, క్యారమ్‌తో విద్యార్థుల సందడి



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

శాఖా గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో ఆగిరిపల్లి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. పుస్తక పఠన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చదివిన కథలు, శాస్త్రం, చరిత్ర పుస్తకాలలోని ముఖ్యాంశాలను వివరించారు. అనంతరం నిర్వహించిన క్యారమ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్.ఎన్. సాంబశివరావు మాట్లాడుతూ పఠనం, ఆటలు విద్యార్థులలో ఏకాగ్రత, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. జూన్ 6న శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి కుమార్ తెలిపారు.

## ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలి

- కాలువలకు నీరు వదలక ముందే ఇరిగేషన్ పనులు పూర్తి కావాలి
- మంజూరైన అన్ని పనులను గ్రౌండింగ్ తక్షణమే పూర్తి చేయాలి
- వివిధ ఇంజనీరింగ్ శాఖల ప్రగతిపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ సుదీర్ఘ సమీక్ష



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

జిల్లాలోని వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. వివిధ ఇంజనీరింగ్ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అధికారులతో సమీక్ష నిర్వహించారు. రోడ్డు భవనాలు, ఇరిగేషన్, డ్రైన్స్, పబ్లిక్ హెల్త్, పంచాయతీరాజ్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ వంటి ముఖ్య ఇంజనీరింగ్ శాఖల పరిధిలో జరుగుతున్న పనుల ప్రస్తుత స్థితిగతులను, పురోగతిని జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనల ప్రకారం మంజూరైన అన్ని పనులను తక్షణమే గ్రౌండింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇరిగేషన్ శాఖకు సంబంధించి కాలువలకు నీరు వదలడానికి ముందే డీజిల్టేషన్ (పూడికతీత), షట్టర్లు, స్లూయూజ్ ల బాగుతో పాటు ఇతర సివిల్ వర్క్స్ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. స్థానిక నీటి సంఘాల నాయకులను సమన్వయం చేసుకొని పనులలో పురోగతి కనబరచాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ (ఆంధ్రప్రదేశ్ విద్యా మరియు సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) నుంచి గురుకుల పాఠశాల మరమ్మతులు, సామాజిక భవనాలు, పీఎంశ్రీ పాఠశాలలో లైబ్రరీలు, ల్యాబ్ లు, కంప్యూటర్ ల్యాబ్ ల నిర్మణాలు; ఏపీఎంఎస్ఐడీసీ (ఆంధ్రప్రదేశ్ వైద్య సేవలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) నుంచి వివిధ ప్రాంతాల్లో చేపట్టిన సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ఆర్ఎంసీ పీజీ బాలికల వసతి గృహం, పిఠాపురం ఏరియా ఆసుపత్రి నిర్మాణ పనులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలన్నారు. కాంట్రాక్టర్లను సమన్వయం చేసుకుంటూ పనులు వేగవంతం చేసి, అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. పబ్లిక్ హెల్త్ ద్వారా చేపట్టిన తాగునీరు ప్రాజెక్టు పనులలో పురోగతి కనబరిచి, గడువులోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేపట్టిన హెల్త్ క్లినిక్ భవనాల నిర్మాణం, అంగన్‌వాడీ కేంద్రాల మరమ్మతులు, నాబార్డ్ నిధుల పనులు, అలాగే ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎం.జీ.ఎస్.వై) రహదారుల పనులను వేగవంతం చేయాలన్నారు. వివిధ శాఖల పరిధిలో వివిధ దశలలో ఉన్న పనులన్నింటినీ సమన్వయంతో పనిచేస్తూ, నిర్దేశిత కాలపరిమితిలోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను స్పష్టం చేశారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ ఎవీఎస్ శ్రీనివాసరావు, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, ఆర్ అండ్ బీ ఎస్ఈ జీ కాంతు, పబ్లిక్ హెల్త్, ఏపీఎంఎస్ఐడీసీ, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఇంజనీరింగ్ విభాగాల ఎస్ఈలు, ఈఈలు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.